

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 168, పేజీలు : 12 వెల : 6.50


**తమిళ మంత్రి, ఎంపి కుమారుని ఇళ్లలో ఇడి తనిఖీలు**

**మణిపూర్‌లో మళ్లీ కాల్పులు: ఇద్దరు మృతి**

9లో



సోమవారం బెంగళూరులో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో పాల్గొన్న నేతలు

# ఎన్డీయేను ఓడిస్తాం

## అది మా ఏకైక లక్ష్యం

విపక్షనేతల రెండో విడత భేటీకి 50 మంది నేతలు హాజరు

విందు భేటీలో అభిప్రాయ భేదాలకు పరిష్కారం

**బెంగళూరు, జులై 17:** విపక్షాల ఉమ్మడి కార్యాచరణ ప్రధాన అజెండాగా బెంగళూరులో రెండో విడత విపక్ష ఐక్యకూటమి సమావేశం ప్రారంభం అయింది. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి సుమారు 26 పార్టీలనుంచి 50 మందివరకూ నాయకులు హాజరయ్యారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సైతం బెంగళూరు సమావేశానికి రావడం పార్టీపరంగా అత్యంత ప్రాధాన్య ≫2

# నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు

2లో

# గణనీయంగా పెరిగిన ఆదాయం

## గత యేడాదితో పోల్చితే 23.74 శాతం వృద్ధి

మైనస్ 5.28 శాతం లిక్కర్ అమ్మకాలు

రాష్ట్రానికి ఆదాయాన్నిచ్చే శాఖలపై సమీక్షించిన సిఎం జగన్



**విజయవాడ,జులై17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఆయా విభాగాల పరిధిలో ఆదాయాలు గణనీయంగా పెరిగాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. గతంలో ఆదాయాల పరంగా ఉన్న లీకేజీలను అరికట్టడం వలనే ఇది సాధ్యమైందన్నారు. పారదర్శక విధానాలు, మన ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు కూడా ఆదాయాన్ని పెంచాయన్నారు. రవాణారంగంలో సంస్కరణలు అవసరమన్నారు. ఈ రంగంలో ఆదాయ వృద్ధి పెరగాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం జరగాలన్నారు. వాహనాలపై పన్నుల విషయంలో కొత్త విధానాలను అన్వేషించాలన్నారు. ఇవి కొనుగోలుదారులను ప్రోత్సహించే దిశలో ఉండాలన్నారు. ఆదాయ అర్జనలపై ఈ ఆర్థికసంవత్సరంలో గత మూడు నెలల ప్రగతిపై సీఎం సోమవారం తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో గత నెలవరకు 91శాతం లక్ష్యం చేరిన జీఎస్టీ పన్నుల వసూళ్ళు చేసిన అధికారుల పనితీరు ప్రశంసనీయమన్నారు. జూన్ వరకు రూ.7,653.15కోట్లు జీఎస్టీ పన్నులు వసూళ్ళు అయ్యాయని అధికారులు సీఎంకు సమావేశంలో వివరించారు. గత యేడాదితో పోలిస్తే ఇదేకాలంలో 23.74శాతం జీఎస్టీ వసూళ్ళు పెరిగాయని అధికారులు సీఎం కు వివరించారు. ఈ వృద్ధిపెంచాలని కోరారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని బాగా తగ్గించాలన్నారు. నాటు సారా అనే మాట రాకూడదన్నారు. నాటు సారా తయారీ చేస్తున్న కుటుంబాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూపాలన్నారు. ఆయా కార్యక్రమం కింద రూ.16.17 కోట్లు ఇప్పటికే వారి సంక్షేమం కోసం పంపిణీచేసామని అధికారులు సిఎంకు వివ రించారు. వారందరు ఇతర జీవనోపాధి రంగాల్లో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిరంతం కొనసాగించాలన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్న వారిలో చైతన్యం కలిగించాలన్నారు. రీ సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభఅయ్యాయని అధికారులు సిఎంకు వివ ≫2



సభా హక్కుల కమిటీ

# చైర్మన్‌గా భూమన

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా తిరుపతి శాసనసభ్యులు,టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఉత్తర్వులు సోమవారం జారీ అయ్యాయి. కరుణాకర్ రెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అత్యంతసన్నిహితులు. స్వతహా అభ్యుదయభావాలున్నవ్యక్తి కరుణాకరరెడ్డికి సీఎం జగన్ మలిదశ మంత్రివర్గ విస్తరణలో ≫2

# రాష్ట్ర హక్కులు కాపాడలేని వైఎస్సార్సీ

ఎపిలో విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లో గళమెత్తండి

పోలవరంపై ప్రభుత్వ తప్పిదాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి

టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు



సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ ఎంపీలతో సమావేశమైన టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. 10ఏళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్నా, వైకాపా ప్రభుత్వం రాష్ట్రహక్కులు కాపాడలేకపోయిందన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి పార్లమెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలతోచంద్రబాబునాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశమయ్యారు. 31మంది ఎంపిలు ఉండి, కేంద్రం నుంచి రాష్ట్రానికి వీళ్లుఏంసాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రత్యేక హోదాతెస్తానని ఊరూరాతిగిరి ఓట్లువేయుంచుకున్న జగన్‌రెడ్డి ≫2



# జనసేనతో బిజెపి పొత్తు

## పార్టీ జాతీయ ఒబిసి అధ్యక్షుడు లక్ష్మణ్

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందని బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బీజేపీ ఎన్నికల కమిటీ సభ్యులు డా. కె.లక్ష్మణ్ అన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో కాషాయదళం ఘనంగా స్వాగతం పలికింది. పలువురు బీజేపీ నేతలు ఆయనకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. విమనాశ్రయ పోర్టు కోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్నారు. బీజేపీ పార్టీని దక్షిణాది రాష్ట్రాల్లో బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. అందులో భాగంగా సంస్థాగత మార్పులో ≫2







సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము, తదితరులు

# ఎన్డీయేను ఓడిస్తాం

≫ తను సంతరించుకుంది. నిరుద్యోగం, ఉమ్మడి శిక్షాస్మృతి, మణిపూర్ హింస, వంటి అంశాలపై చర్చించడంతోపాటు 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ప్రధాన లక్ష్యంగా ఈ భేటీ జరుగుతోంది. గడచిన రెండునెలల్లో రెండోసారి విపక్ష కూటమి సమావేశం అవుతోంది. ఎన్డీయే ఓటమి కర్తవ్యంగానే ప్రారంభం అవుతున్నదని ఈసందర్భంగా కర్ణాటక సీఎం, డిప్యూటీ సిఎంలు పేర్కొన్నారు సమావేశానికి వచ్చిన నేతల్లో జోష్ నింపింది. బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆర్జేడీ నేత లాలూప్రసాదయాదవ్, హిమాచల్‌సిఎం, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బెంగాల్‌సిఎం మమతా బెనర్జీ ఇతర ముఖ్య నేతలందరూ పాల్గొన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌నుంచి ముగ్గురు మాజీ సీఎంలుసైతం సదస్సులో పాలు పంచుకున్నారు. ఎఐసిసి ప్రస్తుత అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతోపాటు బీహార్‌డిప్యూటీసిఎం తేజస్వీయాదవ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్,జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్; మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌ఠాక్రే, యుపి మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు పాల్గొన్నారు. తొలిసమావేశానికి హాజరయిన విపక్ష కూటమికి పలుసూచనలు చేసిన ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తొలిరోజు సమావేశానికి రాలేదు. అయితే రెండోరోజు సమావేశంలో పాల్గొంటారని ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ చెప్పారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగుతాయని సీట్ల పంపకం, కేటాయింపు, సమిష్టి ఉమ్మడి కార్యాచరణ, బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారంచేయడం వంటి వాటిపై ఏకాభిప్రాయానికి వచ్చే కృషిజరుగుతుందన్నారు. బెంగళూరుకువచ్చిన నాయకులందరికీ ముందు ప్రత్యేక విందును ఏర్పాటుచేసారు కర్ణాటక నేతలు. ఈసందర్భంగానే సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ కర్ణాటకనుంచే బిజెపి పతనం ప్రారంభం అయిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచే సమస్థైర్యేదంటూ ధంకా బజాయించి చెప్పారు. ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా మాట్లాడుతూ భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలన్నీ ఏకం కావడంతో ఇక ముందుముందు బిజెపికి నిద్రలేని రాత్రులే మిగులుతాయని వ్యాఖ్యానించారు. మంగళవారం రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకే ప్రారంభం అవుతుంది. లోక్‌సభ మెజార్టీ స్థానాల్లో కామన్ విపక్ష అభ్యర్థులను పోటీకి దింపాలన్న ప్రతిపాదనతోపాటు కనీస ఉమ్మడి ప్రణాళిక ముసాయిదాకు ఒక కమిటీని ఏర్పాటుచేయడం, 2024 సార్వత్రిక ఎన్నికలకు విపక్ష కూటమి ప్రధాన అజెండా రూపకల్పన,రాష్ట్రాలవారీగా సీట్ల పంపకాలు, ఇవిఎంలు, ఎన్నికల సంస్కరణలు, అలయన్స్ అధ్యక్షుడు లేదా ఛీఫ్ పదవికి విపక్షనేతల ఒక అభ్యర్థిని సూచించడం వంటివి ప్రధాన అజెండాగా నిలిచాయి. సదస్సు ప్రారంభం రోజు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే మాట్లాడుతూ 40 మందిపార్టీల మద్దతు ఉందని ప్రకటించుకుంటున్న ఎన్డీఏ అభ్యర్థి ప్రధానిమోడీకి భయంపట్టుకుందని, 40 పార్టీల వివరాలు చెప్పాలని పేర్కొన్నారు. గతంలో విపక్షకూటమిపై విమర్శలు చేసిన బిజెపికి ప్రధానికి ఇపుడు ఓటమి భయం పట్టుకుందని, అందుకే హడావిడిగా సమావేశం ఏర్పాటుచేసుకున్నారని చెప్పారు. రెండోవిడత విపక్ష కూటమి సమావేశానికి హాజరైన నాయకులంతా కూడా బిజెపి, ఎన్డీయే వైఖరిని దుయ్యబడుతూ మాట్లాడారు. రెండోరోజు జరిగే సమావేశంలోనే కచ్చితమైన అజెండాను రూపొందించడంతోపాటు పార్టీ భవిష్యత్‌కార్యాచరణను కూడా నిర్ణయిస్తారని పలువురు నాయకులు వెల్లడించారు.

# గణనీయంగా పెరిగిన ఆదాయం

≫ రించారు. వీటి ద్వారా రూ.8.03 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. గనులు - ఖనిజాల శాఖ నుంచి గడిచిన మూడేళ్లలో 32శాతం సీఏజీఆర్ సాధ్యమైందని అధికారులు వెల్లడించారు.2018-19లో ఈ శాఖ నుంచి ఆదాయం రూ.1950 కోట్లు వస్తే, 2022-23 నాటికి రూ.4,756 కోట్లు వచ్చిందన్నారు.2724 మైనింగ్ లీజుల్లో 1555 చోట్ల తిరిగి కార్యకలాపాలు ప్రారంభించినట్లు అధికారులు సీఎం జగన్‌కు నివేదించారు.ఈ ఆదాయం మరింత వృద్ధి చేయాలని కోరారు.ఏపీఎండీసీ ఆర్థిక పనితీరు మెరుగుపడిందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.ఏపీఎండీసీ ఆదాయం 22-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1806 కోట్లుకు పెరిగిందని తెలిపారు.2023-24 నాటికి రూ.4వేల కోట్లుకు ఏపీ ఎండీసీ ఆదాయం చేరుతుందని అంచనా అని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఏపీఎండీసీకి మంగంపేట బైరటీస్,సులియారీ బొగ్గుగనుల నుంచి భారీగా ఆదాయం లభిస్తుందని తెలిపారు. సులియారీ నుంచి ఏడాదికి 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గతంలో గనుల,ఖనిజాల శాఖ, ఏపీఎండీసీ నుంచి వచ్చే ఆదాయాలకన్నా మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదాయం గణనీయంగా పెరగడం ప్రశంసనీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. హోం శాఖ మంత్రి తానేటి వనిత, పురపాలక, పట్టణాభివృద్దిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఆటవీ పర్యావరణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుమార్ ప్రసాద్, పురపాలక పట్టణాభివృద్ది శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా,రోడ్లు రవాణా,భవనాల శాఖ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఎం.గిరిజా శంకర్, ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ కమిషనర్ కోటేశ్వరరావు,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్ రామకృష్ణ, ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ డీ.వాసుదేవరావు, మైన్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర హక్కులు కాపాడలేని వైఎస్సార్సీ

≫ ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్రానికి కనీసం ఒక్క ప్రాజెక్టు గానీ, ఒక సంస్థను గానీ తెచ్చారా? అని ప్రశ్నించారు. తెదేపా చొరవతో రాష్ట్రంలో ఏర్పాటు అయిన కేంద్ర సంస్థలకు ఈ నాలుగేళ్లలో కనీసం నిధులు కూడ తేలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రాజెక్టులపై ఒక్క ఎంపీ కూడ ఒక్కసారి కూడ కేంద్రానికి విన్నపం చేసిన దాఖలాలు లేవని అన్నారు.. విశాఖ రైల్వేజోన్, మెట్రో, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు సహా ఏ ఒక్క ప్రాజెక్టు విషయంల కూడ ఒక్కసారి కూడ వైకాపా ప్రభుత్వం కేంద్రం నుంచి ఏమీ తేలేకపోయిందని విమర్శించారు. జగన్ తన కేసుల విషయంలో లాబీయింగ్ కోసమే తన పార్టీ ఎంపీలను వాడుతున్నారు తప్ప,, రాష్ట్ర ప్రయోజనాలపై వారికి కనీస బాధ్యత లేదని అన్నారు.. వైకాపా ప్రభుత్వానికి అప్పులు తెచ్చుకోవటంలోఉన్న శ్రద్ధ హక్కులు సాధించటంలో లేదని అన్నారు. తాము ఎంపిలమన్న విషయం ఎంపిలు ఎప్పుడో మరిచిపోయారని అన్నారు, వాళ్లు ఎంపిలు అని ఇటు రాష్ట్ర ప్రజలూ గుర్తించటం లేదని వారి పనితీరు అంత దారుణంగా ఉందని చంద్రబాబు అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన సమస్యలపై టిడిపిపిలో చర్చించారు.. రాష్ట్రంలో పూర్తిగా గాడి తప్పిన లా అండ్ ఆర్డర్, విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లోమాట్లాడాలని చంద్రబాబు ఎంపి లకు సూచించారు. స్వయంగా కేంద్ర మంత్రులే రాష్ట్రంలో పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో.. రాష్ట్ర పరిస్థితులన పార్లమెంట్ వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అక్రమ కేసులు, దళిత, గిరిజనులు, బిసి, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం తన అసమర్ధత కారణంగా తప్పులమీద తప్పులు చేసి జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరంను ఎలా నాశనం చేసిందో కూడ పార్లమెంట్‌లో లేవనెత్తాలని చంద్రబాబు సూచించారు.. పిపిఎ హెచ్చరికలు, కేంద్రప్రభుత్వ సూచనలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రివర్స్ నిర్ణయాల వల్ల పోలవరానికి జరిగిన నష్టాన్ని పార్లమెంట్‌లో చర్చించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలనానరు.. అనుసంధానం వల్ల జరిగే లబ్దిని ప్రత్యేకంగా పార్లమెంట్‌లో చర్చించాలని, తెదేపా హయాంలో నదుల అనుసంధానంపై మన ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే ఫలితాలను కూడ చర్చకు తీసుకురావాలని కోరారు.. కేంద్రం కూడ దేశంలో నదుల అనుసంధానంపై దృష్టిపెట్టాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లోరానున్న బిల్లులపై ఆయా సందర్భాలకు అనుగుణగా పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పార్టీ ఎంపీలకు చంద్రబాబు తెలిపారు. ఈసమావేశంలో పార్టీ ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, కనకమే డల రవీంద్రయాదవ్, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు ఉన్నారు.



సోమవారం బ్యాంకాక్‌లో బంగ్లా విదేశాంగమంత్రి అబ్దుల్ మోమెన్ బృందంతో భేటీ అయిన భారత విదేశాంగమంత్రి జైశంకర్

# సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా భూమన

≫ మంత్రి పదవి లభిస్తోందని భావించారు.స్పీకరు తమి మ్మనేని సీతారామ్‌కు మంత్రి పదవి ఇస్తే కరుణాకర్‌రెడ్డికి స్పీకరు పదవి ఇస్తారని భావించారు.అది జరుగలేదు.అనంతర పరిణామాల్లో ఆయనకు టీటీడీ చైర్మన్ లేని పక్షంలో కేబినెట్ హోదా కూడిన పదవిని ఇస్తారని భావించారు.ఈ నేపథ్యంలో ఆయనను సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది.ఇక ప్రివిలేజీ కమిటీ సభ్యులుగా మాజీ డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి,భాగ్యలక్ష్మి,సుధాకర్‌బాబు,అబ య్యచౌదరి.చిన్న అప్పలనాయుడు,అనగాని సత్యప్రసాద్‌లు నియమితులయ్యారు.వీరిలో అనగాని సత్య ప్రసాద్ రేపల్లె నుంచి ఎన్నికైన తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యుడు.గత నాలుగేళ్ళుగా అసెంబ్లీలో టీడీపీ శాసనసభ్యులతో కలిసి స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేయడం ద్వారా అనగాని సత్యప్రసాద్ గుర్తింపు పొందారు.వీటితో పాటు అసెంబ్లీ జాయింట్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించింది.

# జనసేనతో బిజెపి పొత్తు

≫ భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులను మార్చిందన్నారు. అటు తెలంగాణలో ఒంటరిగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేనతో కలిసి పొగా వేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మహా సన సంపర్క్ అభియాన్ పథకంలో భాగంగా గత 9 సంవత్సరాల బీజేపీ పాలనలోని అభివృద్ధిని గ్రామ గ్రామాల్లో తెలియజేస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించకపోయినా మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం టీం ఇండియాలో భాగంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కుల, కుటుంబ, ప్రాంతీయ రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. తెలుగుదేశంపార్టీతో పొత్తు ఉండదా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా సమాధానాన్ని సున్నితంగాదాటవేశారు. అన్ని పార్టీలు అంగీకరిస్తే జెమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దీని వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు కోలా ఆనందకుమార్, సామంచి శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బీడీ బాలాజీ, బీజేపీ నేతలు జయరాం, వరప్రసాద్, గురవయ్య యాదవ్, నవీన్, మణి, వాసు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు

## బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా



**న్యూఢిల్లీ,జులై 17:** ఎన్డీయే ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న 18వ తేదీ సమావేశానికి మొత్తం 38 పార్టీలు హాజ రవుతున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా చెప్పారు. ఏడాదిలోపే లోక్‌సభ ఎన్నిక లకు వెళుతు న్నందున ప్రధాని మోడీ మరోసారి ఈ ఎన్నికల్లో గెలిచేవి ధంగా వ్యూహాలను అమలుచేస్తున్నారు.ఎన్డీయే కీలక సమా వేశంలో నడ్డాతోపాటే ప్రధాని మోడీ కూడా పాల్గొంటారు. ఇందుకోసం అన్ని వర్గాల సమతుల్యతకోసం మొత్తం అన్నిపార్టీలను కూడా సమావేశానికి ఆహ్వానించారు.మోడీతోనే నేరుగా ఈ పార్టీల నాయకులు భేటీ అవుతారు. బిజెపి చీఫ్ నడ్డా సోమవారం పాత్రికే యులతో మాట్లాడుతూ ఎన్డీయే గడచిన తొమ్మిదేళ్లలో ఎంతో వృద్ధిని సాధించిందని చెప్పారు. ప్రధానిమోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను అన్నివర్గాలు ఆదరిస్తున్నాయని చెప్పారు. ఈ వారాం తంలోనే ఎస్‌బిఎస్‌పి అధినేత సుహేల్‌దేవ్ భారతీయసమాజ్‌పార్టీ అధినేత రాజ్‌భర్‌తాను ఎన్డీయేలో చేరుతు న్నట్లుప్రకటించారు.ఎస్సీ ఎస్టీబిసి వర్గాలను కలుపుకునిపోయే క్రమంలోనే రాజ్‌భర్‌కు ఆహ్వానంపలికినట్లు తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 267148
2nd Prize Rs.7000/- 28786
3rd Prize Rs.3500/-
09999 11063 13374 18442 28212
47241 54105 66646 73312 76485
4th Prize Rs.200/-
2086 2345 3691 3777 3876 5068 5763
5956 9573 9647
5th Prize Rs.100/-
1893 3349 4517 4755 6015 6905 7631
9072 9121 9991
6th Prize Rs.50/-
0054 1440 3248 4783 6138 7678 8956
0124 1513 3296 4784 6140 7693 9089
0275 1514 3339 4809 6141 7758 9096
0320 1596 3371 4817 6188 7878 9160
0339 1631 3445 4850 6538 8246 9271
0343 1643 3637 4888 6626 8298 9381
0366 1763 3782 4958 6881 8418 9643
0512 1915 3904 4964 7059 8482 9727
0671 2044 4048 5098 7132 8598 9879
0855 2182 4079 5115 7206 8635 9946
0990 2462 4222 5334 7221 8713
1030 2504 4393 5428 7318 8716
1240 2727 4460 5601 7396 8724
1272 2914 4705 5958 7435 8878
1412 3049 4738 6136 7619 8904

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 521971
2nd Prize Rs.7000/- 42615
3rd Prize Rs.3500/-
03858 15553 23615 25829 48203
57023 63614 71111 71780 85963
4th Prize Rs.200/-
2992 4172 4382 4628 5650 6915 7334
8139 8630 8718
5th Prize Rs.100/-
0423 0580 0713 1828 2334 4342 4629
5360 5637 8528
6th Prize Rs.50/-
0297 1335 2840 4483 5785 7129 8178
0308 1591 3278 4514 5854 7133 8346
0388 1595 3390 4647 5899 7183 8370
0456 1607 3396 4722 5901 7208 8809
0474 1626 3442 4798 6021 7272 9093
0673 1819 3601 4808 6124 7345 9140
0730 1887 3721 4970 6167 7368 9202
0734 1984 3736 5234 6381 7486 9368
0749 2004 3832 5286 6547 7553 9565
0765 2011 3965 5340 6600 7654 9660
0781 2078 4037 5424 6670 7785
0891 2111 4101 5590 6728 7794
1042 2304 4152 5595 6763 7949
1052 2562 4279 5613 6854 8054
1079 2812 4350 5741 7111 8108

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 912357
2nd Prize Rs.7000/- 27367
3rd Prize Rs.3500/-
15019 24764 25854 26315 29483
32840 38505 39999 55573 96220
4th Prize Rs.200/-
0999 1519 3043 4090 4671 4814 6170
7958 9563 9627
5th Prize Rs.100/-
0479 0759 2169 2527 2554 2740 3506
3558 4568 6732
6th Prize Rs.50/-
0043 1066 3166 4327 5775 7242 8562
0151 1108 3196 4332 5957 7321 8729
0160 1127 3267 4360 6042 7325 8964
0229 1163 3478 4783 6086 7662 8968
0309 1173 3499 4908 6393 7923 9263
0314 1321 3514 4955 6513 8018 9347
0408 1474 3555 5009 6520 8027 9415
0500 1494 3803 5011 6533 8069 9475
0698 1509 3806 5179 6706 8122 9583
0786 1667 3830 5180 6823 8178 9674
0870 1672 3887 5189 6948 8213
0879 2120 3989 5367 7082 8381
0885 2797 4248 5539 7126 8425
0920 2882 4287 5653 7135 8520
1002 3039 4318 5708 7207 8558

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 532423
2nd Prize Rs.7000/- 40082
3rd Prize Rs.3500/-
10630 24170 24588 31538 34385
36833 48640 51854 58386 98044
4th Prize Rs.200/-
0180 0615 1937 2441 2606 3815 5463
6376 7525 7939
5th Prize Rs.100/-
0022 0963 3118 5025 5573 6085 6506
8630 9315 9687
6th Prize Rs.50/-
0116 2075 3589 5069 6530 7644 9167
0400 2184 3642 5118 6620 7840 9185
0448 2209 3974 5152 6777 7913 9514
0626 2216 3980 5230 6909 8169 9552
0832 2218 3990 5332 7037 8368 9633
1032 2336 4040 5448 7104 8409 9646
1678 2359 4047 5567 7168 8551 9896
1819 2670 4405 5873 7211 8580 9932
1838 2832 4413 5876 7247 8686 9963
1869 2865 4455 5880 7402 8848 9988
1886 2896 4512 5962 7471 8858
1935 3117 4515 6028 7516 8946
1936 3140 4896 6123 7524 8948
2031 3346 4952 6187 7526 8991
2045 3458 4993 6294 7633 9064

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 485139
2nd Prize Rs.7000/- 49743
3rd Prize Rs.3500/-
31051 31665 55878 61475 66258
73537 76924 84224 96822 99414
4th Prize Rs.200/-
0017 1201 1510 2824 3300 7558 7850
8674 9435 9646
5th Prize Rs.100/-
2101 2547 2965 3296 3836 4122 4715
5073 8150 9901
6th Prize Rs.50/-
0016 1778 3047 4804 6262 7578 8971
0075 1796 3077 4882 6290 7594 9107
0442 2047 3081 4905 6330 7634 9240
0470 2072 3237 4955 6453 7637 9311
0519 2259 3399 5094 6521 7651 9318
0617 2320 3437 5212 6530 7664 9358
0648 2387 3472 5362 6831 7861 9375
0680 2403 3523 5469 6943 8308 9628
0784 2507 3570 5554 7083 8434 9873
0977 2553 3763 5790 7179 8505 9940
1033 2561 3806 5791 7265 8511
1039 2605 3850 5817 7370 8591
1405 2633 4001 5881 7403 8593
1407 2639 4092 5885 7491 8634
1472 2948 4134 5922 7492 8637

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 415856
2nd Prize Rs.7000/- 72626
3rd Prize Rs.3500/-
06371 09367 23904 44041 52433
71689 76171 77377 84873 93318
4th Prize Rs.200/-
1756 2116 2727 2885 3747 4047 4636
4945 6054 7854
5th Prize Rs.100/-
0691 1701 4501 5166 5247 5698 5842
6451 7009 8064
6th Prize Rs.50/-
0003 1818 3387 5334 6429 7929 8996
0040 2055 3825 5374 6538 7974 9007
0106 2072 3868 5462 6560 8125 9358
0427 2267 3913 5466 6578 8291 9387
0477 2329 4245 5590 6611 8322 9412
0584 2442 4343 5756 6638 8344 9554
0964 2550 4484 5773 6706 8436 9731
1179 2565 4548 5825 6853 8498 9745
1182 2877 4566 5930 6866 8499 9866
1183 2897 4594 5946 6969 8535 9989
1229 2959 4714 6060 7004 8647
1282 3006 4977 6209 7036 8678
1337 3058 5100 6343 7349 8756
1631 3263 5181 6374 7713 8787
1769 3303 5256 6380 7846 8812

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 385683
2nd Prize Rs.7000/- 55060
3rd Prize Rs.3500/-
06893 08759 26434 32855 34051
50249 57846 68754 77403 86811
4th Prize Rs.200/-
0647 2684 2975 3755 4332 6152 6448
6942 8744 9241
5th Prize Rs.100/-
0364 0388 0710 0741 4416 5218 5609
5917 7717 7842
6th Prize Rs.50/-
0041 1848 3199 4322 6070 7383 9385
0165 1986 3210 4434 6093 7393 9405
0170 2176 3431 4607 6243 7402 9536
0270 2186 3550 4897 6440 7882 9549
0383 2208 3700 5043 6478 7902 9621
0424 2218 3726 5061 6483 7966 9743
0648 2313 3727 5102 6499 7982 9833
0816 2386 3934 5202 6533 7996 9866
1008 2629 4040 5385 6536 8105 9921
1073 2680 4056 5421 6615 8255 9942
1160 2733 4083 5542 6616 8606
1377 2740 4127 5731 7000 8662
1640 2884 4150 5945 7004 8767
1736 2888 4179 5974 7157 8919
1803 3170 4202 6023 7279 8937

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 434970
2nd Prize Rs.7000/- 10672
3rd Prize Rs.3500/-
07723 13939 30088 66736 67177
70060 78997 89308 93626 99720
4th Prize Rs.200/-
1596 1813 2130 2149 2351 4040 5002
7478 7888 8099
5th Prize Rs.100/-
1506 1671 3374 3392 4592 6005 7730
7828 8092 8925
6th Prize Rs.50/-
0004 1478 2583 4677 6279 7756 8966
0032 1679 2622 4952 6352 7935 9007
0194 1727 2918 5192 6354 7940 9191
0276 1779 2923 5211 6400 8071 9636
0539 1787 2947 5262 6436 8141 9655
0594 1864 3073 5356 6469 8204 9693
0612 1954 3411 5372 6516 8528 9731
0635 2097 3512 5498 6543 8530 9908
0647 2105 3540 5695 6793 8595 9911
0902 2176 3559 5757 6900 8609 9956
0994 2299 3571 5809 7220 8738
1100 2392 3950 5814 7381 8739
1368 2431 4092 5851 7435 8784
1383 2491 4474 6031 7495 8837
1404 2513 4623 6148 7750 8956

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 843839
2nd Prize Rs.7000/- 33183
3rd Prize Rs.3500/-
08154 08406 20342 31068 48855
52974 58189 58642 70508 90634
4th Prize Rs.200/-
1025 1314 1607 3799 4503 5604 8393
9056 9534 9634
5th Prize Rs.100/-
0060 0666 1709 1732 1968 2625 6788
7980 8394 9221
6th Prize Rs.50/-
0029 1126 2554 4762 5859 7204 8634
0047 1138 2636 4837 6020 7263 8797
0064 1186 2652 4910 6178 7365 8810
0153 1283 3070 4931 6188 7461 9200
0167 1368 3083 4989 6196 7560 9354
0209 1381 3104 5081 6237 7598 9417
0290 1670 3173 5140 6256 7601 9511
0332 1867 3209 5196 6431 7689 9739
0390 1901 3436 5329 6461 7705 9837
0418 1943 3450 5397 6537 7757 9958
0435 2104 3893 5544 6617 7773
0482 2134 3959 5653 7005 8280
0556 2209 4119 5681 7107 8332
0910 2357 4212 5736 7156 8385
0985 2373 4454 5740 7199 8545

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 556717
2nd Prize Rs.7000/- 48582
3rd Prize Rs.3500/-
19640 26500 32286 32362 35463
43468 58294 59846 72077 82161
4th Prize Rs.200/-
1823 2868 3550 4549 5124 5681 5993
7717 8566 9146
5th Prize Rs.100/-
0360 0853 1423 3043 3101 3173 4173
4266 5504 5849
6th Prize Rs.50/-
0057 1505 3619 5514 7383 8374 9561
0084 1646 3680 5938 7485 8431 9578
0157 1903 3730 5956 7564 8446 9609
0176 2143 3764 5981 7584 8536 9664
0256 2156 3859 6072 7682 8649 9713
0367 2375 3879 6244 7695 8709 9766
0780 2431 3979 6254 8007 8764 9813
1047 2489 4101 6340 8045 8824 9884
1122 2739 4319 6455 8051 8880 9962
1134 2778 4404 6561 8080 9078 9982
1234 2969 4650 6909 8103 9255
1242 3115 4714 7015 8173 9336
1430 3231 4912 7121 8233 9363
1437 3389 5366 7266 8243 9464
1450 3602 5383 7356 8253 9499

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 831844
2nd Prize Rs.7000/- 86312
3rd Prize Rs.3500/-
18639 31342 42129 42543 53629
64818 75207 75749 86906 97449
4th Prize Rs.200/-
0566 0987 2911 3448 3565 5171 5489
6434 7727 8346
5th Prize Rs.100/-
0425 1073 2686 2981 3472 6152 8857
8869 8998 9089
6th Prize Rs.50/-
0115 1453 2876 4933 6295 6974 9106
0151 1668 3037 4982 6301 7136 9185
0389 1688 3041 5048 6384 7146 9321
0479 1718 3381 5086 6438 7171 9348
0496 1966 3406 5128 6519 7476 9354
0513 2015 3407 5393 6646 7546 9628
0567 2236 3794 5465 6667 7555 9721
0757 2340 3886 5550 6677 7579 9758
0878 2521 3906 5574 6681 7788 9872
0905 2631 3962 5575 6693 8027 9929
0911 2705 4089 5636 6703 8088
1005 2712 4209 5664 6711 8745
1148 2720 4417 5737 6818 8770
1240 2795 4505 5885 6901 8822
1435 2841 4732 5913 6952 9075

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 39359
3rd Prize Rs.3500/-
17109 28752 39721 41125 52718
63136 74557 85511 96418 96758
4th Prize Rs.200/-
0511 0761 0775 1588 2965 3757 6867
6985 7130 7999
5th Prize Rs.100/-
0755 1053 2007 5423 6398 6668 7769
7837 8604 9261
6th Prize Rs.50/-
0229 1971 3654 5810 6814 8152 8892
0295 2019 3655 5921 6893 8262 9019
0422 2064 3838 5961 7004 8343 9231
0582 2140 4071 5994 7058 8365 9242
0695 2259 4149 5996 7097 8379 9340
0721 2312 4226 6087 7100 8383 9422
0850 2492 4232 6092 7152 8437 9452
0980 2513 4448 6246 7184 8514 9651
1046 2543 4558 6249 7331 8545 9680
1132 2596 4790 6334 7359 8569 9727
1146 2721 4836 6545 7443 8600
1220 2840 5083 6569 7490 8670
1348 3064 5089 6654 7598 8703
1473 3112 5191 6784 7624 8704
1572 3501 5480 6787 7824 8721

# ఏపి రాష్ట్ర విద్యాశాఖలో భారీ అవినీతి!



ధర్నాచౌక్‌లో నిరసన చేపడుతున్న కెజిబివి ఉపాధ్యాయులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలిక (కెజిబివి) విద్యాలయాల్లో ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులను తిరిగి విధుల్లో కొనసాగించాలని నూతనంగా యిచ్చిన నోటిఫికేషన్‌లో గతంలో చేసిన గెస్ట్ ఫ్యాకల్టీలను పిజిటి, సిఆర్‌టిలను కొనసాగిస్తూ కొత్తవారిని మిగిలిన ఖాళీల్లో భర్తీ చేయాలని, గాంధీనగర్ ధర్నాచౌక్‌లో జరిగిన దర్నాలో జై భీమ్ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు అదాడి మల్లిఖార్జునరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీషు ఫ్యాకల్టీలను క్రమబద్ధీకరణ చేసి తిరిగి వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని కెజిబివిలో గెస్ట్ ఫ్యాకల్టీలను కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగిస్తూ తద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మేమంతా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా ఏడు సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ ద్వారా డెమో వెరిఫికేషన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా పద్ధతి ప్రకారం సెలక్టయి విధుల్లో ఉన్నామని, ఇప్పుడు 1500 నూతన సిబ్బందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు నోటిఫికేషన్లు ప్రకటించారు. ఏడు సంవత్సరాల నుండి మేము పనిచేస్తున్నా పట్టించుకోకుండా, విధుల్లోకి తీసుకోకుండా కొత్త సిబ్బందికి రాత్రికి రాత్రి రిక్రూట్‌మెంట్, అపాయింట్‌మెంట్ జాయినింగ్ ఆర్డర్ చేసి యిచ్చారు. ఇందులో అవినీతి లేదా..? అని విద్యాశాఖ మంత్రిని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై స్పందించనట్లయితే మేము అమరణ నిరాహార దీక్ష లేదా సిఎం ఇల్లు ముట్టడికి పిలుపునిస్తూ కార్యచరణ చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఎం రాజేశ్వరి నవభారతి రేష్మ స్వప్న కుమారి శ్రీలక్ష్మి సి.అంకమ్మ ఎస్.అనిత పి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్-5జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ 21కి వాయిదా

**విజయువాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంతంలో ఆర్-5 జోన్ పరిధిలోని సీఆర్డీఏ భూముల్లో పేదలకు ఇళ్ళ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 21వ తేదికి వాయిదా వేసింది.ఈ సీఆర్డీఏ పరిధిలోని ఈ భూముల్లో ఇంచుమించు 50వేల మందికి ఏపీ ప్రభుత్వం ఇళ్ళ పట్టాలను ఇచ్చింది.ఈ పట్టాల కేటాయింపుపై కొందరు ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు వేసారు.న్యాయస్థానాలు ఈ పిటిషన్‌లను కొట్టివేస్తూ, అక్కడ ఇళ్ళ ఇవ్వడానికి అనుమతినిచ్చిన తరువాతనే నివేశన స్థలాల పట్టాలను ప్రభుత్వం ఇచ్చింది.ఇళ్ళ స్థలాలను ఇచ్చిన పేదలకు ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆ మేరకు సన్నాహకాలను ప్రారంభించింది.ఇళ్ళ నిర్మాణానికి సుప్రీం కోర్టు అనుమతి ఇవ్వలేదని,అయినా ఈ భూములను సీఆర్డీఏకి రైతులు పూర్తిగా బదలాయించలేదని, వాటిని పేదలకు పంచడానికే వీలులేదని,ఇళ్ళ నిర్మాణానికి అనుమతి ఏలా ఇస్తారని ప్రశ్నిస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్‌లు వేసారు.సుప్రీం కోర్టు తీర్పు అంశాలను హైకోర్టుకు తెలిపాలని గత విచారణలో హైకోర్టు ప్రభుత్వాన్ని కోరుతూ ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో నేడు హైకోర్టు ఇదే పిటిషన్‌పై విచారణ నిర్వహించింది.

ఈ క్రమంలో సు ప్రీం కోర్టులో ఇళ్ళ స్థలాల కేటాయింపుకు అనుమతినిచ్చారు తప్పించి నిరా మ్మణాలకు ఇవ్వలేదంటూ మరో పిటిషన్ హైకోర్టులో దాఖలైంది.దీంతో ఈ పిటిషన్‌పైన కౌంటరు దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ సందర్భంలో హైకోర్టు పిటిషనరులపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది.పేదలు ఇళ్ళు కట్టుకుంటే నష్టమేమిటని ప్రశ్నించింది.అయితే భూములు పూర్తిగా రైతుల నుంచి సీఆర్డీఏకి బదలాయింపు కాలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు.అలా ఏలా జరుగుతుందీ,అయినా ఈ విషయంలో ప్రభుత్వ కౌంటర్‌ను కోరతామని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

18-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
పాడ్యమి రా.11-57; పుష్యమి పూర్తి
వర్జ్యం మ.01-12 ల 02-57
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. చిరకాల కోరిక తీరుతుంది.

**వృశ్చికం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** అనుకోని వార్తలు వింటారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



అంతరిక్ష కక్ష్యలో చంద్రయాన్-3

# రెండవ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం

**శ్రీహరికోట (తడ), జులై 17 ప్రభాతవార్త:** గత శుక్రవారం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం భూమి చుట్టూ ప్రదక్షణాలు చేస్తోంది. దీనిని ఎప్పటికప్పుడు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు నియంత్రిస్తున్నారు. ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ రైజింగ్ ఆపరేషన్ల ద్వారా అపోజిని పెంచుకుంటూ పోతున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్లు జరుపుతున్నారు. ఇప్పటికి రెండు ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతం కావడంతో ఉపగ్రహం భూమికి దూరంగా, చంద్రునికి దగ్గరవుతోంది. ఇటువంటివి మరిన్ని పూర్తి చేసి ఇస్రో శాస్త్రవేత్తలు చంద్ర కక్ష్యలోకి దగ్గర చేసే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతానికి భూమికి దగ్గరదూరం 223 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 42వేల కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరో ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ మరికొన్ని గంటల్లోనే నిర్వహించే అవకాశం ఉంది.



పిఎస్ఎల్వి రాకెట్

# 26న పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం

## ఇది పక్కా కమర్షియల్ రాకెట్

**శ్రీహరికోట (తడ), జులై 17 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు ఉత్సాహంగా మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక ద్వారా ఈ నెల 26న పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం జరపనున్నారు. కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా ఈ రాకెట్ను నిర్మించారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లే రాకెట్లు స్ట్రాపాన్లు లేకపోయినా కక్ష్యకు చేరుకుంటాయి కాబట్టి ఇప్పుడు కూడా ఈ తరహా రాకెట్నే రూపొందించారు. ఇది పక్కా కమర్షియల్ రాకెట్ ఇందులో మొత్తం ఏడు పేలోడ్లను ప్రయోగిస్తున్నారు. అందులో సింగపూర్కు చెందిన 351.9 కిలోల బరువు ఉన్న భూపరిశీలన ఉపగ్రహం డిఎస్-ఎస్ఎఆర్ ప్రధానమైనది. దీనితో పాటు 23.58 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్, 23 కిలోల బరువు ఉన్న వెలాక్-ఎఎం, 12.8 కిలోల బరువు ఉన్న ఆర్బ్12, స్ట్రైడర్ ఉపగ్రహాలు ఉన్నాయి. మిగతా మూడు నానో శాటిలైట్లు. వీటి బరువు అన్నీ కలిపి 10 కిలోలు మాత్రమే ఉన్నాయి. అందులో గెలాసియా-2 పేలోడ్ బరువు కేవలం 3.84కిలోలు కాగా, స్కూప్-2 బరువు 4.1 కిలోలుగా ఉంది. ఇక ఈ ప్రయోగంలోనే అతి తక్కువ బరువైన పేలోడ్ నులియన్ 3.05 కిలోలు మాత్రమే ఉంది. ఈ ప్రయోగంలో రాకెట్ లోఎర్త్ ఆర్బిట్లో ఉపగ్రహాలను విడిచిపెట్టనుంది. శ్రీహరికోటలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

# బిసిల మాటెత్తే కనీస అర్హత చంద్రబాబుకు లేదు

## మంత్రి జోగి రమేష్



**విజయవాడ,జులై17ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల మాటేత్తే కనీస అర్హత మాజీ సీఎం చంద్రబాబుకు లేదని ఏపీ గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు మితిమీరిన అహంభావంతో బీసీలపై విరుచుకుని పడిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత సీఎం జగన్దన్నారు. సామాజికవారికి న్యాయం చేస్తున్నారు. అధికారంలోను, స్థానిక సంస్థల్లోను వారి 50శాతం పైగా ప్రాధాన్యతను కల్పించారన్నారు. ప్రభుత్వంలో 70శాతం వరకు బీసీలకు అవకాశం కల్పించారన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ బీసీల అంటే ఏ మాత్రం గౌరవం లేని చంద్రబాబు గతంలో వారిని ఏ విధంగా అమలు పరిచారో చరిత్ర మరిచిపోదన్నారు. బిసిలు ఆయన ప్రవర్తనను గమనించిన తరువాతే దూరమయన్నారు. ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బీసీలు గుర్తుకు వస్తారన్నారు. పవన్ కల్యాణ్ తన ఉనికి కోల్పోయి చంద్రబాబు చేతిలో కీలు బొమ్మ మాదిరిగా మారిపోయాడన్నారు. అత్యంత దారుణంగా దిగజారి మహిళలను అవమాన పర్చే దిశకు పవన్ చేరుకున్నాడన్నారు. ప్రపంచం మెచ్చుకుంటున్న వలంటీరీ వ్యవస్థ పవన్ దూషిస్తూ మాట్లాడాడంటే దారుణమన్నారు. పవన్ ఇదే రకంగా మాట్లాడుతుంటే ప్రజలకు గట్టి గుణపాఠం చెబుతారన్నారు. అతని, అతని దత్త తండ్రికి వచ్చే ఎన్నికల తరువాత అడ్రసు గల్లంతన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు. జగన్ పేదల మనిషి కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయ సమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్లు కట్టించి ఇస్తున్నారన్నారు. అయిదు లక్షల వరకు ఇళ్ళ నిర్మాణం పూర్తయితే, 8లక్షల వరకు ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. 12లక్షల వరకు ఇళ్ళను ఈ సంవత్సరాంతానికి పేదలకు అప్పగిస్తామన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సీఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్ళి న్యాయపోరాటం చేసారన్నారు. సీఎం జగన్ను జనం నమ్మారు. ఆయన జనాన్ని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు. టీడీపీ మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుంటుందన్నారు. అది జరిగే పని కాదన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 17 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **విశాఖ-బెనారస్ల మధ్య ప్రత్యేక రైళ్లు :** ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం- బెనారస్-విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెనారస్ వెళ్లే నెంబర్ 08588 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ ఈ నెల 19 నుంచి ఆగస్టు 30 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బయల్దేరి మరు సటి రోజు సాయంత్రం 4:30 గంటలకు బెనారస్ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో బెనారస్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08587 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 31 వరకు గురువారం సాయంత్రం 6:00 గంటలకు బెనారస్ నుంచి బయల్దేరి మరుసటి రోజు రాత్రి 8:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమ ధ్యంలో ఈ రైళ్లు-సింహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయిగడ, మునిగుడ, కెసింగ, తిత్లాఘర్, బాలంగీర్, బార్గర్రోడ్, సాంబల్పూర్, జర్సుగూడ, రేర్కేలా, హటియ, రాంచీ, మురి, బర్కాకాన, లతేహర్, డల్టోన్ గంజ్, గర్వార్రోడ్, డెహ్రీఆన్సన్, ససారాం, భాబువా రోడ్, మొఘల్ సరాయ్, వారణాసి రైల్వేస్టేషన్లో నిలుస్తాయి. **సికింద్రాబాద్-అర్సికెరల మధ్య:** సికింద్రాబాద్-అర్సికెర- సికింద్రాబాద్ల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీ సులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అర్సికెర వెళ్లే నెంబర్ 07231 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు అర్సికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అర్సికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07232 ప్రత్యే వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతిశుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అర్సికెర నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు..షాద్నగర్, జడ్చర్ల, మహబూబ్నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్ (ద్రోణాచలం), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్బన్వార్, తుంకూర్, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



సోమవారం చెప్పలు చూపిస్తునే మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అనిత

## మహిళలపై అసభ్యపోస్టులు

# ఇక సహించం

## తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

### విజయవాడలో చెప్పలు చూపిస్తూ 'తెలుగుమహిళల' ఆందోళన

**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులను పెడితే ఇకపై సహించేదిలేదని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత హెచ్చరించారు. ఇష్టం వచ్చినట్లుగా సామాజిక మాధ్యమాలు వస్తున్న ఈ పోస్టులన్నింటి వైకాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలన్నారు. ఈ పోస్టులకు వ్యతిరేకంగా తమ పోరాటం చాలా తీవ్రంగా ఉంటుందన్నారు. తమ సహనాన్ని పరీక్షించాలను కోవడం వారి పతనానికి నాందవుతుందన్నారు. విజయ వాడ నగరంలో సోమవారంవంగలపూడి అనిత ఆధ్వర్యంలో సామాజిక మాధ్య మాల్లో మహిళలను అవమాన పరిచే పోస్టులకు నిరసనగా చెప్పులు చూపిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహిళలను కాపాడాలంటూ ఇంద్రకీలాద్రి వద్ద శ్రీకనక దుర్గమ్మ అమ్మవారికి కొబ్బరి కాయలుకొట్టారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లా డుతూ తనతో సహా సామాజిక మాధ్యమాల్లో పలువురు మహిళలపై పేటీఎం బ్యాచ్, వైకాంగ్రెస్ నేతలు చెప్పుకోవడానికి వీలులేనంత అసభ్యమైన, అశ్లీలమైన పోస్టులు పెడుతున్నారన్నారు. వీటిని పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. పోలీసులు ఇంతదారుణంగా ఒక పక్కకు పనిచేస్తుంటే మహిళలకు రక్షణ ఎక్కడిద న్నారు. అశ్లీల, అసభ్య పోస్టుల విషయం మహిళా కమీషన్ దృష్టికి తీసుకుని వెళ్ళితే కనీసం స్పందించడం లేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కుటుంబసభ్యులపై పోస్టింగ్లు వస్తే మహిళా కమీషన్ చైర్మన్ పద్మ అల్లాడి పోయారన్నారు. వెంటనే స ్పందించి సెమినార్ పెట్టారన్నారు. తమ ఆత్మాభిమానం దెబ్బతీసేలా పోస్టులు వస్తే ఏపీ మహిళా కమీషన్ ఏమీ చేస్తుందన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ కన్నా జాతీయ మహిళా కమీషన్ ఎంతో నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ పోస్టులపై సీఎం జగన్ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఆయన ఈ పోస్టుల విషయంలో తన భార్యతో కలిసిపైశాచికానందం పొందుతున్నారన్నారు. తాము ఇక తిరగబడతా మన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టిస్తూ దుర్మార్గులను ప్రోత్సహిస్తున్న వారికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు అన్ని మహిళా సంఘాలు కలిసి ముందుకు రావాల న్నారు. ఆచంట సునీత తదితరుల ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి కలంకారి కళ మహాద్భుతం: బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్

**శ్రీకాళహస్తి,జులై 17 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో కలంకారి కళ మహాద్భుతం అని బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవెన్, వరుణమల్లిలు సోమవారం అభివర్ణించారు. భారత దేశంలోని సంప్రదాయ కళల్లో కలంకారి ప్రాధాన్యత గురించి విన్న వారు సోమవారం స్వతహాగా పరిశీలించుటకు వచ్చారు. మొదట వారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణం, ఇక్కడి శిల్ప కళ, ఆలయ నిర్వహణ, అమావాస్య సందర్భంగా హాజరైన వేలాది భక్తులను పరిశీలించిన బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. తరువాత వారు 'కలంకారి కళ' గురించి పరిశీలించాలని కోరారు.

**భానోదయ కలంకారి కళాకేంద్రం సందర్శన:** శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను దేశ విదేశాల్లో ఇనుమడింపజేస్తున్న సంప్రదాయ కళ కలంకారి. వెజిటబుల్ కలర్స్తో రూపొందించే మహాద్భుత చిత్రాలను తిలకించాలని కళ గురించి తెలుసుకోవాలని డెప్యూటీ కమిషనర్ కోరారు. వెంటనే పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్లు ఏర్పాటు చేసారు. ఆలయానికి సమీపంలో ఉన్న భారోదయ కలంకారి కళలో శిక్షణ పొందుతున్న కళాకారులతో మమేకమయ్యారు. ఆలయానికి సమీపంలోని ఆహ్లాదకరమైన జీవనది స్వర్ణముఃతీరాన వందలాది మందికి శిక్షణ ఇస్తున్న భానోదయకలంకారి కళానిలయాన్ని వారు సందర్శించారు. వారికి ఏర్పాట్లను నారాయణ స్వామి పర్యవేక్షించగా వ్యవస్థాకురాలు పాలూరు పద్మావతి వివరించారు. బ్రిటిష్ కమిషనర్ అక్కడ చిత్రిస్తున్న కళాకారుల కళానైపుణ్యాన్ని పరిశీలించారు. వారితో కళ గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి పద్మావతి వెజిటబుల్ కలర్స్ ఎలా మిక్స్ చేసుకుంటారు? చూర్ణం ఎలా తయారు చేస్తారు? తరువాత కళాకారులు చిత్రిస్తున్న 'శ్రీరామపట్టాభిషేకం' దృశ్యాలను చూసిన ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. అలాగే శారీస్పై లిఖిస్తున్న నేటి అభిరుచికి తగ్గట్లు రూపొందిస్తున్న కళాఖండాలను వారు పరిశీలించారు. కళ గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక కళాఖండం రూపొందించటానికి ఎంత కాలం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇక్కడి మార్కెటింగ్ సదుపాయాల గురించి వాకబు చేసారు. ధరలు ఎలా ఉంటాయి? అవి గిట్టుబాటు అవుతాయా? లేదా? అని పద్మావతితో అడిగి తెలుసుకున్నారు. భానోదయ కలంకారి మరో నాలుగు చోట్ల కళాకారులను ప్రోత్సహిస్తున్నామని కళలో శిక్షణ ఇస్తున్నామని పద్మావతి వివరించారు. వారి చొరవను డెప్యూటీ కమిషనర్ అభినందించారు. నిరక్షరాస్యులుకూడా అద్భుతంగా కలంకారి కళను నేర్చుకోవటం కనువిందు చేసే విధంగా చిత్రించటంను గమనించిన డెప్యూటీ కమిషనర్ కళాకారులను అభినందించారు. బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్, భారత డెప్యూటీ హైకమిషనర్ ఖాజామోహిద్దీన్, పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్స్ జనార్ధన్రావు జె పవార్, పరమేశ్వరరావు వి.పవార్, రమణస్వామి తదితరులున్నారు.



చీరపై కలంకారి కళను లిఖిస్తున్న కళాకారులను,కళను పరిశీలిస్తున్న బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్

# ఆపదమొక్కులవాడికి శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయంలో సోమవారం ఉదయం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా శ్రీరంగం నుంచి తీసుకువచ్చిన నాలుగు పట్టువస్త్రాలను ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అలంకరింపజేశారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి దేవదేవుడు ఉత్సవమూర్తి మలయప్పస్వామికి, మరొకటి విశ్వక్సేనులకు అలంకరించారు. ఆణివార ఆస్థానంలో భాగంగా ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు బంగారువాకిలిలో ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. ఇక్కడే శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు తలకు స్వామివారి పాదవస్త్రంతో పరివట్టం కట్టుకుని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి "నిత్యైశ్వర్యోభవ" అని స్వామివారిని ఆశీర్వదించారు. అనంతరం వేదోక్తంగా పెద్దజీయర్స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఆలయ తరపున ఇఒ ఏవి ధర్మారెడ్డి కి వరుస క్రమంలో "లచ్చన" తాళపు చెవి గుత్తిని చేతికి తగిలించి హారతి ,చదనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేశారు. అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

# అసెంబ్లీ ఓఎస్డి ప్రభాకర్కు విశ్వగురు వరల్డ్స్ జీవిత సాఫల్య పురస్కారం



ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్

**సచివాలయం, జులై17, ప్రభాతవార్త:** ప్రముఖ రచయిత ఏపీ అసెంబ్లీ ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్కు జీవిత సాఫల్య పురస్కారం అందజేస్తున్నట్టు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభాకర్ సాహిత్య రంగంలో సామాజిక సేవా రంగంలో నాలుగు దశాబ్దాలపాటు అందించిన సేవలకు గాను ఈ పురస్కారం అందిస్తున్నట్టు పేర్కొంది. వైఎస్సార్ జిల్లా పొద్దుటూరులో జన్మించిన ప్రభాకర్ ఎంఎ పట్టభద్రులు, ఏపీ టెక్నికల్ ఎడ్యుకేషన్లో అధికారిగా పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ ఛీఫ్ విప్కు ఓఎస్డీగా పనిచేస్తున్నారు. వీరు ప్రభుత్వ అధికారిగా పనిచేయడమే కాకుండా అనేక గ్రంథాలను రచించారు. అభివృద్ధి-సంక్షేమం, నోమోర్ టీయర్స్, జననం-జీవనం-మరణం, వాయులీన విద్వాంసులు శ్రీ పెద్ద జమాలప్ప వంటి పుస్తకాలను రచించారు. మంచుపల్లకి, రాగం తానం పల్లవి, వీరులు-వైద్యులు- విద్వాం సులు పుస్తకాలు త్వరలో వెలువడనున్నాయి. వీరికి గతంలో సాహితీమిత్ర, ఆంధ్రరత్న, తెలుగురత్న పురస్కారాలతో పాటు ఏసియన్ వేదిక్ కల్చర్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ నంచి గౌరవ డాక్టరేట్ లభించింది. విశ్వగురు ఇంటర్నేషనల్ జీవిత సాఫల్య పురస్కారాన్ని విజయవాడలో జరిగే ఒక కార్యక్రమంలో రాజ్య సభసభ్యులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి తనయుడు రామనాథ్ ఠాకూర్ చేతుల మీదుగా అందించనున్నట్టు విశ్వగురు వరల్డ్ సంస్థ సిఈవో సత్యవోలు రాంబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం

## అట్టహాసంగా ఎస్కేయు స్నాతకోత్సవం

## విద్యార్థులు సవాళ్లను స్వీకరించాలి

## రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

## 58 బంగారు పతకాలు,71 పిహెచ్డి పట్టాలను విద్యార్థులకు అందజేసిన గవర్నర్

## 9150 విద్యార్థులకు పట్టాలు అందజేత

**ఎస్కేయూ,జులై 17,ప్రభాతవార్త:** శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులపతి హోదాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా హాజరై అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ యం.గౌతమి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, సెంటర్ యూనివర్శిటీ విసి కోరీ, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్యాంగ ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగజనార్ధన్, యోగి వేమన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, మాజి మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎస్కేయూ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నేటి ముఖ్య అతిధి, వక్త డాక్టర్ మహంతేష్కి అభినందనలు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా అతను దృష్టి లోపం ఉన్న యువ ఆటగాళ్లను క్రికెట్ను కెరీర్గా కొనసాగించమని ప్రోత్సహించాడు. దేశంలోనే అంధుల క్రికెట్కు మరింతగా అభివృద్ధి చెందడానికి మరియు మరింత గుర్తింపు పొందడానికి డాక్టర్ మహంతేష్ కృషి చేస్తున్నాడని కొనియాడారు. డీగ్రీలు పొందుతున్న విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు. ఇందుకు మీ కృషి, అంకిత భావం, అంచలంచలమైన నిబద్దత మీ జీవితంలో ఈ కీలక క్షణానికి మిమ్మల్ని నడిపించాయన్నారు. విద్యార్థులు ఎన్నో రోజులు శ్రమించి సవాళ్లను అధిగమించి, మేథో పరిధులను విస్తరించి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేషన్లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం మరియు నైపుణ్యాలు నిర్దేశించిన ప్రాంతాలను నావిగేట్ చేయడానికి మరియు సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి మీకు సహాయపడతాయన్నారు. ఈ రోజు మీరు మీ డిగ్రీలను స్వీకరిస్తున్నప్పుడు ఇది మీ అభ్యాస ప్రయాణానికి ముగింపు కాదని, జ్ఞానం కోసం జీవితకాల అన్వేషణకు నాంది అని గుర్తించుకోవాలన్నారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విజయాన్ని కేవలం భౌతిక సంపద లేదా వృత్తిపరమైన విజయాల ద్వారా కొలవబడదు. మీరు ఇతరుల జీవితాలను ఎలా స్పృశిస్తారు, మీ చుట్టూ ఉన్న వారికి ఎలా ఉద్ధరిస్తారు, మీరు ఎలా సహకరిస్తారనే దానిపై నిజమైన విజయం ఉంటుంది. మానవాళి పురోగతికి అని అన్నారన్నారు.

**మహంతేష్కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్:** క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షులు, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు గ్రహీత దివ్యాంగ ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత, సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్కు వర్శిటీ డాక్టరేట్ను రాష్ట్ర గౌవర్నర్ అందజేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవం సందర్భంగా ఎస్కేయూ పరిధిలో 2022 సంవత్సరంలో డిగ్రీలో పూర్తి చేసుకున్న 9150 మందికి పట్టాలను అందజేశారు. పీజీ, ఎంఫిల్, పిహెచ్డీ పూర్తి చేసిన 1143 మందికి పట్టాలను అందజేశారు.



సోమవారం శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్

# ఆదివారం అమావాస్య: భోళాశంకరుని దర్శనానికి నిరీక్షణ

## రికార్డు స్థాయిలో 8వేల రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,జులై 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. రెప్పపాటు శివయ్య దర్శనం కోసం భక్తులు తహ తహలాడారు. కనీసం క్యూలైన్లో ప్రవేశిస్తే 4గంటలు పట్టింది. స్థానికులకు కూడా ప్రవేశించలేని దుస్థితి చోటు చేసుకుంది. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవచూపు తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 8 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. సోమవారం ఉదయంనుంచి సాయంత్రం వరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కంచుగడప వద్ద తిష్టవేసి దళారుల ఆట కట్టించారు. ఆలయంలో రోజురోజుకు దళారుల దందాలు, ఆగడాలు మితి మీరిపోతున్నట్లు గుర్తించి కట్టడికి చర్యలు తీసుకున్నారు. అమావాస్య సందర్భంగా ఆలయ ఇఒ కెవిసా గర్బాబు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఆలయ ఇఓ వికె సాగర్బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షించుకున్నారు. ఎవరు పిఆర్ఓ కార్యాలయం, ఎవరు దళారులో అర్థం కాని పరిస్తితి, ఈ నేపథ్యంలో ఆదివారం అమావాస్య కావటంతో ఇక్కడ భక్తుల రద్దీని గుర్తించి పొద్దుపొడవక ముందే ఇద్దరు ఇద్దరు అధికారులు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ సాగర్బాబు, ఆయన సహచరులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. ఇక ఇఓ సుమారు 4 గంటల పాటు కంచుగడప వద్ద నిల్చొని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు. అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు ఎండలను సైతం లెక్క చేయక వేల మంది పూజలు జరిపించుకున్నారంటే రద్దీ అర్థమౌతుంది.

**వేసవి, వరుస సెలవులతో పెరిగిన రద్దీ:** అమావాస్య వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు. అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా ఇఓ పసి బిడ్డలకు పాలు, వృద్దులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు. అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, ఎస్పిఎస్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది సహకరించారు.



కంచుగడప వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్, ఇఓ,డిప్యూటీ ఇఓ పరిశీలిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.40.00 లక్షల విలువ గల (1) పనికి నిట్ నెం.EE/R&B/GNT/18/2023-24, తేది: 15.07.2023 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 01.08.2023 సా.3.30 గం. వరకు.
సం/- కార్యనిర్వాహక ఇంజినీరు, (ర.భ) డివిజను, గుంటూరు
DIPR.No.10220/CL/Advt/1/1/2022-23, తేది: 17.07.2023

KAKINADA MUNICIPAL CORPORATION
e-PROCUREMENT NOTIFICATION
Roc No.19565/2023/E2, Dated: 17-07-2023
Tenders invited through ap e procurement platform for 09 works with an estimated contract value of Rs.9,87,37,350/- from the eligible contractors in the following manner.
Five Works for an amount of Rs.4,01,62,696/-
Last date and time for downloading bid documents: 28.07.2023 upto 02-00 PM
Last date and time for submission of bids: 28.07.2023 upto 02-30 PM
Four Works for an amount of Rs.5,85,74,654/-
Last date and time for downloading bid documents: 08.08.2023 upto 02-00 PM
Last date and time for submission of bids: 08.08.2023 upto 02-30 PM
Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada, Mail: Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in
Yours faithfully,
Sd/- Dr. R. Mahesh Kumar, IAS,
Commissioner,
Municipal Corporation,
Kakinada

వార్త

సముద్రం తన తీరాన్నిదాటి ఎరగదు,
మనిషి జీవన మరణాలు దాటి ఎరగడు.
- గుంటూరు శేషేంద్రశర్మ

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యమే ఆశయంగా అహర్నిశలు కృషిచేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలేచెబుతున్నాయి. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత దేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ పదిహేను నుంచి ఇరవై వేలకోట్లవరకు ఉండవచ్చునని అనధికార అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నకిలీ మందుల వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభంకాకపోయినా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ఒకసారి ముంబాయిలో ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపు వ్యాధికి వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. ఆనాటి ప్రభుత్వం జస్టిస్‌లెంటిన్ కమిషన్‌ను నియమించింది.మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధాల విభాగాలు లొసుగులను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలను, ప్రతిపాదనలను, సిఫార్సులను పాలకులు పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా?ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యం దెబ్బతినడమేకాక ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విస్తరించి లక్షలాది మందిని గడగడలాడిస్తున్నప్పుడు కూడా నకిలీ,నాసిరకం విజృంభించాయి. ఆ సమయంలో భారత దేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా, బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచి కనీసం మౌలికవసతులు కూడా లేవనే విషయం వెలుగు చూసింది. దాహం వేసినప్పుడు బావితవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాదిమందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లు తెరవలేదు. అసలు అంత మంది రోగులకు వెంటిలేటర్లు, మాస్క్‌లు లాంటి కనీస అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉన్న వెంటిలేటర్లకు అధికంగా ఎనభైశాతంపైగా కావాలని వైద్యవర్గాలే అంచనా వేశాయి. అప్పటికప్పుడు ఆస్పత్రి నిర్మాణం, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేయడంలో నిమగ్నం కావాల్సివచ్చింది. చివరకు ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులకు ఆక్సిజన్ అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దేశవ్యాప్తంగాదారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగువర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నేటికీ గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత, అనుభవం లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం వైద్యుల్లా చెలామణి అవుతున్న వారిలో 18.8 శాతం మందికి మాత్రమే పూర్తి అర్హతఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లోని వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మందివరకే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు లక్షకు ముప్ఫైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగనిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్ష మందికి ఒక డాక్టర్ కూడా లేడు. ఇక రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాల వ్యవహారం ఒక మిథ్యగా తయారైంది. ఎలాంటి అనుమతులు పొందకుండా దేశవ్యాప్తంగా పరీక్షాకేంద్రాలు లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు నిర్దిష్టమైన చట్టరూప కల్పనకు చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి పెండింగులో పెట్టారు. వ్యాధిని సకాలంలో గుర్తించడం జరగకపోతే జబ్బుముదిరి ప్రాణాలను బలితీసుకుంటాయనేది అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో అకాల మరణాలకు చాలావరకు సాంక్రమితేతర వ్యాధులే కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది.మరొకపక్క వాతావరణంలో వచ్చిన మార్పులు, సీజన్‌మారిన తర్వాత వచ్చేవ్యాధులు డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా,స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వర్షాకాలంలో ప్రజారోగ్యానికి అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యరంగనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు,
వర్తమానాన్ని ఆలోచించని వాడు,
భవిష్యత్తుపై ఆశ లేనివాడు
మనిషిగా మనలేడు.



పింట్రో

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం
ఈ రెండింటి మధ్య ఎగిరిపడే
ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

## ప్రజావాక్కు



### పాలనా వైఫల్యం

ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని రెక్కీ నిర్వహించి మరీ కిరాతకంగా హత్యచేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని చెప్పవచ్చు అదీ విద్యామంత్రి సొంత జిల్లాలో రోజూహత్యలు, అత్యాచారాలు,కిడ్నాప్‌లు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి.అయినా పాలకులు తమకు బాధ్యత లేదన్నట్లు అమాయకంగా నటిస్తున్నారు. పోలీసులు సైతం ఏదో పాతకక్షలు అంటూ ముక్తాయిస్తున్నారు. కేసుల నమోదు తీరు చూస్తుంటే ఏ ఒక్కరికీ న్యాయస్థానంలో శిక్షపడే పరిస్థితి లేదు. పాలనాయంత్రాంగం మొత్తం భ్రష్టు పట్టిపోయింది. ఐ.ఎ.ఎస్,ఐపిఎస్‌అధికారులు సైతంన్యాయస్థానాల ముందు తలలు వంచడానికి సిగ్గుపడటంలేదు. ప్రజలు రాష్ట్రం వదిలిపోవాల్సిందే.అన్న భావనకు వస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రాజ్యాంగ ఉల్లంఘనలకు జవాబుదారీ ఎవరు?

రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది.నదీగర్భం నుంచి రేపన్నది లేదన్నట్లు తవ్వుకుపోతున్నారు.ఇందుకు అధికారపార్టీ నాయకులే సూత్రధారులు,పాత్రధారులు. ఇకరెవెన్యూ పోలీసుశాఖల తీరు చెప్పేదేముంది? ఎవరి వాటావారికి! ఇలా అక్రమంగా తవ్వుకుపోయే వాళ్లకుపోలీసు సిబ్బందే పహారా కాయడం పత్రికల్లో చూశాం. వాటాల్లో తేడాలువచ్చి నేతల మధ్య తగవులు, నిత్యకృత్యమైపోయాయి. ఈదోపిడీలో ఇరుక్కుపోయి, డబ్బురాక ఆత్మహత్యలుచేసుకున్నవారు సైతంఉన్నారు. ఈ నేపథ్యంలో గత మార్చి మాసంలో జాతీయహరిత ట్రిబ్యునల్ ఇసుక అక్రమ తవ్వకాలపై నిషేధం విధిస్తే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం, సుప్రీంకోర్టు కూడా సమర్థించడం తాజా పరిణామం.

-జి.కృష్ణ, కృష్ణాజిల్లా

### వరదభయం లేనిది అమరావతికే?

ఈసంవత్సరం వర్షాకాలం ఆరంభంలోనే దేశ రాజధాని ఢిల్లీని వరదలు ముంచెత్తాయి. ప్రముఖ నగరాలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లోకూడా వర్షం/వరదల బెడద అంతా ఇంతా కాదు. మరి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత8సంవత్సరాలుగా ఎటువంటివరద తాకిడి చూడలేదు. నిజానికి అమరావతి అన్ని విధాలా మన రాష్ట్రరాజధానికి తగిన ప్రాంతం. అమరావతికి ప్రత్యామ్నాయం లేదు. పాలకులు ఇప్పటికైనా తమ సంకుచిత ఆలోచనలకు స్వస్తి చెప్పి అమరావతిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరదల బీభత్సం

దేశంలో కొన్నిరాష్ట్రాలు వర్షాభావంతో సతమతమవుతుంటే ఉత్తరాది రాష్ట్రాలు కొన్నిరికార్డుస్థాయి వర్షాలు, వరదలతో విలవిల్లాడు తున్నాయి. వారం రోజుల వ్యవధిలో లక్షలకోట్ల ఆస్తి నష్టం తోగజగజవణుకుతున్నాయి.హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్ భారీవర్షాలతో అతలాకుతలమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయి 120 మందికిపైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం 2013 ఉత్తరాఖండ్ ఆకస్మిక వరదలు తరువాత ప్రతియేటా ఏదోఒక చోట ఇలాంటి ప్రకృతివైపరీత్యాల తీవ్రతను దేశం చవిచూస్తోంది. పర్యావరణ అసమతుల్యత, విధ్వంసకర అభివృద్ధి కారణంగా ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. రియల్ ఎస్టేట్‌వ్యాపారం విస్తరించి,పట్టణాలు,నగరాల్లోని నీటి ప్రవాహ మార్గాలు పెద్దఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. వీటిని తక్షణం తొలగించకపోతే భవిష్యత్తులో మహానగరాలు తరచుగా ముంపునకు గురవుతాయని పర్యావరణ వేత్తలు చేస్తున్న హెచ్చరికలు మన పాలకులకు చెవికెక్కడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు ప్రత్యేక శాఖ

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల వివిధ సమస్యలపై అధికారులకు ఇచ్చినదరఖాస్తులు వివిధశాఖల్లో కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయంకోసం పోలీసుస్టేషన్‌లో రెవెన్యూశాఖలో చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి.2016వికలాంగులచట్టం సెక్షన్ 92 ప్రకారం వివక్షత చూపుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. ఆచట్టంపై అన్నిశాఖల అధికారులకు అవగాహన కల్పించాలి. వీరి దరఖాస్తులు వెంటనే పరిష్కరించే వి ధంగా తగిన చర్యలుతీసుకోవాలి. ఆఫీసులచుట్టూ వికలాంగులు అనేక సార్లు తిరగలేకపోతున్నారు. వారి దరఖాస్తులు పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయంతీసుకోవాలి. ఇచ్చేహామీలు ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి?తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి.ఈ విషయంపైరాజకీయపార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోరలు చాస్తున్న కరవు ఛాయలు

**మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నవేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారితీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడుగెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి.**



మేకిరి దామోదర్

అన్నదాత ఇంట్లో సిరులు కురిపిస్తూ దేశం, రాష్ట్రం అన్నపూర్ణగా వెలుగొందేలా చేసే వానాకాలం సీజన్‌లో మనదేశంలో ఉత్తరాదిన అతివృష్టి, దక్షిణాదిన అనావృష్టి తాండవించే ఛాయలు కమ్ముకున్నాయి. ఈ సీజన్లో వాతావరణ పరిస్థితులు, అడపాదడపా పడే వర్షాలతో రాష్ట్రంలో పంటల సాగు చేయడంలో అనూహ్యపరిణామాలు కొనసాగుతున్నాయి. జూన్, జులైనెలలో నేటికీ వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేసినా మొలకెత్తకపోవడం, అక్కడక్కడ మొలకెత్తినవి వర్షాలు లేక ఎండిపోవడం జరుగుతుంది. వరినారు పోసిన తర్వాత ఎండిపోవడంతో రైతులు మళ్లీమళ్లీ విత్తనాలు, వరినార్లు పోయాల్సివస్తుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 36 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అయ్యాయని తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తుంది. అందులో వరి రెండు లక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న,కంది ఇతర పంటలు కలిసి మరో 50వేల ఎకరాలలో మూడుసార్లు విత్తనాలు వేయడం గమనార్హం. వర్షాకాలం సీజన్లో అరకొర వర్షపాతంతో రైతులు వారి పొలాల్లో మూడుసార్లు విత్తనాలు నాటినవి తడి లేక మొలకెత్తకపోవడంతో రైతులకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. ఇప్పటికీ వానలులేక పంటల సాగుకు తీవ్ర ఆలస్యం అవుతుంది. దీనితో రైతులు ప్రతిరోజు విత్తనాలు నాటి మేఘాలవైపు చూస్తున్నారు. ప్రతిరోజు వాతావరణం మేఘామృతం అవ్వడం. ఉక్కపోతగా ఉంటుంది కానీ వర్షం మాత్రం పడడం లేదు. ఆకాశం మేఘావృతం కావడమే తప్ప భారీ వర్షాల జాడే లేదు. ఇలా మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రాష్ట్ర రైతాంగం బెంబేలెత్తిపోతున్నారు. వర్షం కురవకపోగా, వర్షాకాల సీజన్ దాటిపోతున్న తరుణంలో కరవు ఛాయలు కమ్ముకుంటున్నాయని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే కరవును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడానికి సంసిద్ధం కావాల్సిఉంది. కరవు అంచనా,వర్షాపాతం ఆధారంగా కరవును అంచనా వేస్తారు. దానికి కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అది ఇలా లెక్కిస్తారు. వరుసగా ఇరవై ఒక్క రోజులు వర్షం పడకపోతే కరవు ఛాయలు నెలకొన్నట్లుగా భావిస్తారు. అలాగే ఇరవై ఒక్క రోజుల నుండి 28 రోజులు వర్షం కురవకపోతే కరవు కింద అంచనా వేస్తారు. ఇక పోతే 28 నుంచి 43రోజులు వాన రాకపోతే 'తీవ్రమైన కరవు'గా



నిర్ణయిస్తారు. అలాగే పడాల్సిన దానికన్నా 19శాతం లోపు వర్షపాతం తక్కువ పడితే 'లోటు' వర్షపాతంగా, 35 శాతం లోపు పడితే 'కరవు' ప్రాంతంగా 35పైన పడితే 'తీవ్రమైన కరవు'గా భావిస్తారు. వర్షం పడాల్సిన దానికంటే 25 శాతంలోపు ఉన్న జిల్లాలు మనరాష్ట్రంలో ఇప్పుడు 30జిల్లాలు ఉన్నాయి.51 శాతం నుంచి 75 శాతం ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్‌లో పడింది. వర్షపాతం మొత్తం 119.0 ఎంఎంకుగాను 66.9శాతం పడింది. దీనికి గానులోటు 44 శాతం తక్కువగా ఉంది. 20 శాతంలోపు జిల్లాలు సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణ ఖేడ్, నల్గొండ, నాగర్‌కర్నూలు జిల్లాలు ఉన్నాయి.ప్రభుత్వ గణాంకాల మేరకు వానాకాలంలో 1.34 కోట్ల ఎకరాల్లో పంటలు వేయాలి. కానీ వర్షాభావంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితులు ఇలానే మరోపదిరోజులు కొనసాగితే వరి మినహా తక్కువ కాలంలో పండే మెట్టపంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. ఆ వైపుగా రైతులను చైతన్యపరచాల్సి ఉందని వ్యవసాయశాఖ నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి కరవు పరిస్థితుల నుండి ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకొని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు వానాకాలం కంటే ముందే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. కొద్దిపాటి వర్షం పడినప్పటికీ ఆ నీరును వృథా కాకుండా చివరి ఆయుకట్టు వరకు సాగునీరు వెళ్లేలా ప్రణాళికలు విధి విధానాలు అమలు జరపాల్సి ఉంది. రుతుపవనాల రాక ఆలస్యంతోపాటు ఎల్‌నినో వాతావరణ పోకడ ప్రభావంతో మనదేశంలో 70 శాతం వర్షపాతానికి కారణమయ్యే నైరుతి రుతుపవనాలను దెబ్బతీసినట్లు తెలుస్తుంది. వర్షాలు తగ్గడానికి దీని ప్రభావం కావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీనితో ఆహార ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం ఉంటుంది. దీని మూలంగా పంటల దిగుబడులు తగ్గితే నిత్యవసరాలకు కొరత ఏర్పడవచ్చు. ఫలితంగా ధరలు పెరగవచ్చు అని తెలుస్తుంది. ఈ ప్రత్యేక అసాధారణ, వాతావరణ పరిస్థితులు, కరవు పరిణామాల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలను వెంటనే అప్రమత్తపరిచి తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కరవు కోరల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలి. వెంటనే రాష్ట్రం ఈ ప్రత్యేక నివేదికలు కేంద్రానికి పంపిస్తూ, రాజకీయాలకతీతంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే విపత్తునుండి ప్రజలను కాపాడాల్సి ఉంది. మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారి తీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడుగెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి. ●

# అధ్యక్ష మార్పుతో పార్టీకి జరిగే మేలు ఎంత?

డాక్టర్ తిరుణహరిశేషు

ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలలో బిజెపి పార్టీ చేపట్టిన సంస్థాగత మార్పుల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల పార్టీ అధ్యక్షులను మార్చివేయడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండా భారతీయజనతాపార్టీ ఎందుకు ఈ మార్పులు చేసిందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన ఖరారుఅయిన తరువాత హడావుడిగా రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్ కుమార్‌ని మార్చి కేంద్ర మంత్రిగా ఉన్న గంగారపు కిషన్‌రెడ్డికి నాలుగోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. మంత్రి పదవిని వదులుకోవడానికి కిషన్‌రెడ్డి, అధ్యక్ష బాధ్యతలను వదులుకోవడానికి బండి సంజయ్ సుముఖంగా లేని సందర్భంలోకూడా బిజెపి అధిష్ఠానం ఈమార్పులు చేపట్టడం మరొక ఐదునెలలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అధ్యక్షమార్పు బిజెపికి నష్టం చేస్తుందా లేక ఎంత మేరకు కలిసివస్తుంది అనేఅంశంపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. బండిసంజయ్ రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అనుకూలమైన ఫలితాలనే సాధించింది. అయితే బండి సంజయ్ దూకుడు పార్టీ బలంగా ఎదగడానికి దోహదపడింది. కానీ పార్టీని సమిష్టిగా నడిపించడంలో పాత కొత్త నాయకుల మధ్య సమన్వయం సాధించడంలో బండి సంజయ్ వైఫల్యం, ఎన్నికలకు ముందు కొత్తవారిని పార్టీలో చేర్చుకోవడంలో చొరవ చూపకపోవడం, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేకపోవడం లాంటి అంశాలు ఎన్నికలలో పార్టీని గెలిపించలేవని బిజెపి అధిష్టానం భావించడంతో ఎన్నికలకి ముందు బండిసంజయ్‌ని మార్చినట్లుగా కనిపిస్తుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకసారి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన కిషన్‌రెడ్డి అనుభవం వివాదరహిత వ్యక్తిత్వం పార్టీని ఎన్నికలలో గెలిపించడానికి సమిష్టి నాయకత్వం అందించగలరని బిజెపి భావించడంతో బండిసంజయ్ స్థానంలో కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత కొంతకాలంగా దేశంలోని రాజకీయపార్టీలు సామాజిక సమీకరణాలను సంక్షేమ పథకాలను గెలుపుమంత్రులుగా భావిస్తున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో అనేక ఎన్నికలలో గెలుపుకోసం సోషల్ ఇంజినీరింగ్ పొలిటికల్ ఇంజినీరింగ్‌పోల్ మేనేజ్‌మెంట్‌లాంటి వ్యూహాలతోసత్ఫలితాలు సాధించింది. అయితే ఇప్పుడు తెలగాణ రాష్ట్రంలో బిజెపి చేపట్టిన సంస్థాగత మార్పులలో సామాజిక సమీకరణాలను పెద్దపీట వేసి ఎన్నికలలో లబ్ధిపొందాలని చేసిన ప్రయత్నంగా కనబడుతుంది. కిషన్‌రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం రాష్ట్రంలోని బలమైన సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వటమే కాదు ఆ సామాజిక వర్గంపూర్తిగా కాంగ్రెస్‌వైపు వెళ్లకుండా అడ్డుకట్టవేయడంలో భాగంగానే భావించాలి. అలాగే ఈటెల రాజేందర్‌కి ఎలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఒకఅతిపెద్ద బలహీనవర్గాలకు చెందిన సామాజికవర్గానికి ఇచ్చిన అవకాశంగా ప్రచారం చేసుకుని ఆయా వర్గాల ఓట్లను పొందే ఎత్తుగడ బిజెపి వేసింది అనే చెప్పాలి. కేంద్రమంత్రివర్గ విస్తరణ ద్వారారాష్ట్రంలోని మిగతా సామాజికవర్గాలకు అవకాశాలు ఇవ్వడం ద్వారా ఆయా సామాజిక వర్గాలను సంతృప్తిపరిచి ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి సోషల్ ఇంజినీరింగ్ చేస్తున్నట్లుగా కనపడుతుంది.బిజెపి తెలుగు రాష్ట్రాలలో అనుసరించబోయే రాజకీయవ్యూహంలో భాగంగానే రాష్ట్రఅధ్యక్ష బాధ్యతల నుండి బండి సంజయ్‌ని తప్పించారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికి కర్ణాటకలో అధికారంకోల్పోవడం బిజెపి నేతలను ఆందోళనకు గురిచేస్తుంది.కర్ణాటక తరువాత బలంగా ఉన్న తెలంగాణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించలేకపోతే దక్షిణాదిలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయి. మొత్తం ఆరు దక్షిణాది రాష్ట్రాలలో కేరళ తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ప్రాతినిధ్యమే లేదు. కర్ణాటక తెలంగాణలో మాత్రమే బిజెపి ప్రాతినిధ్యం ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలలో మొత్తం 129 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపికి 29 లోక్‌సభస్థానాలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా ఒక్క కర్ణాటక నుండి మాత్రమే 25 లోక్‌సభస్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బిజెపి బలపడాలంటే తెలంగాణ తన సత్తాచాటాల్సిన అవసరం ఉందని బిజెపి అధిష్టానం భావిస్తుంది. తెలంగాణలో బిజెపి ద్విముఖవ్యూహం అనుసరించబోతుంది. ఎన్నికలకుముందు తెలంగాణలో తన బలం పెంచుకోవడం తోపాటు తెలంగాణలో ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్‌ని అధికారంలోకి రాకుండా చూడడం కాంగ్రెస్ విజయపరంపర కర్ణాటక నుండి తెలంగాణలో కూడా కొనసాగితే దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్‌కి బలం పెరగడమే కాదు అది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బలంపుంజుకోవడానికి దోహదపడుతుందని బిజెపి భావిస్తుంది. అందుకే తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టే క్రమంలోనే బండిసంజయ్ మార్పు జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ గెలిచినా పర్వాలేదుకానీ కాంగ్రెస్ గెలవకూడదనేది బిజెపి ప్లాన్ బిగా కనపడుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైనపార్టీగా ఎదిగిన బిజెపికి దక్షిణాదిరాష్ట్రాలలో రాజకీయం కొరుకుడు పడటంలేదు. అలాగే దక్షిణాదిలో పట్టుచిక్కకపోవడం ఆ పార్టీకి ఆశ్చర్యం కలిగిస్తుంది. కర్ణాటకలోగెలిచి తెలంగాణలో పాగావేయాలని తద్వారా దక్షిణాదిలోకూడా బలమైన పార్టీగా ఎదగాలనే ఆపార్టీ ఆశలు అడియాశలు అయ్యాయనే చెప్పాలి. ఏ రాజకీయపార్టీయినా సామాజిక సమీకరణాలు రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలుపోల్ మేనేజ్‌మెంట్ విజయంసాధించి పెడుతుందని నమ్మితే ఆ పార్టీ భ్రమలలో ఉన్నట్లేలెక్క. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీస్సులు మన్ననలను పొందిన పార్టీలకి తిరుగులేని విజయమే దక్కుతుంది. ●

# ప్రాజెక్టుల నిర్మాణంపై వాతావరణ ప్రతికూల ప్రభావం

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

వెలుగు వెంట చీకటి, దారి వెంట ముళ్లు, దీపం వెలిగితే నల్లటి మసి, శిలాజ ఇంధనాలను కాల్చితే ప్రమాదకర కార్బన్ ఉద్గారాలు, అభివృద్ధి కోరుతూ ప్రాజెక్టుల స్థాపనతో కొంత మేరకు వాతావరణ కాలుష్య మార్పులు సహజంగానే ఇమిడి ఉంటాయి. ప్రపంచంలో ఏభారీ ప్రాజెక్టు లేదా మౌలిక వసతుల కల్పన జరిగినా పర్యావరణ ఆరోగ్యానికి స్వల్ప విఘాతం కలగక తప్పదు. ఇలాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించతలపెట్టిన ప్రతిసారి పర్యావరణ ప్రేమికులతోపాటు మేధావులు, లాభాపేక్ష కోరుకునే స్వార్థ సంఘాలు, ప్రజాసంఘాలు తమ గళాలను వివిధ కారణాలతో వినిపిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని సమ్మెలు, నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు లాంటివని నిర్వహించడం కూడా చూస్తున్నాం. ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించే క్రమంలో ప్రకృతి సహజత్వానికి కొంత వరకు ప్రతికూల ఫలితాలు కలుగవచ్చు. ఇటీవల దేశంలో చేపట్టిన రెండు భారీ అభివృద్ధి ప్రాజెక్టులైన 'దియోధర్ అంతర్జాతీయ విమానాశ్రయం' బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ రహదారులను మన ప్రధాని ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు కనీస అవసర మౌలిక వనరుల కల్పన నిమిత్తం చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని కొన్నిస్వచ్ఛంద సంస్థలు, పర్యావరణానికి తామే అసలైన యజమానులమని భావించే సమూహాలు గొంతుచించుకున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. దేశ ప్రధాని ఫిబ్రవరి 2020లో శంకుస్థాపన చేసిన బుందేల్ ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే 14,850 కోట్ల వ్యయంతో 296 కి.మీ మేర నాలుగు వరుసల ఎక్స్‌ప్రెస్ రహదారిని రికార్డు సమయంలో 29మాసాల్లో నిర్మించడం విశేషంగా పేర్కొనబడింది. అన్ని రంగాల్లో వెనుకబడిన యూపి, యంపి రాష్ట్రాల్లో భాగమైన బుందేల్‌ఖండ్ ప్రాంతంలో ఎలాంటి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు రాకుండా గత పర్యావరణ పరిరక్షణ సంఘాలు అడ్డుకున్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో చిత్రకూట్ నుండి ఢిల్లీకి ప్రయాణ సమయం నాలుగు గంటల వరకు తగ్గుతున్నదని, ఈ సౌకర్యంతో ఈ ప్రాంతం అభివృద్ధి వెలుగులను చూడనుందని విశ్లేషకులు అంటున్నారు. నీటి కొరత అధికంగా ఉన్న బుందేల్‌ఖండ్ ప్రాంతవాసులు జీవనోపాధి కోసం సమీప పట్టణాలకు వలసలు వెళ్లడం సర్వసాధారణంగా జరుగుతూనే వస్తున్నదని గుర్తు చేసుకోవాలి. దియోధర్ అంతర్జాతీయ విమానాశ్రయం, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ఈ వెనుకబడిన ప్రాంతాల ప్రజలు నవ్య డిజిటల్ లోకానికి దగ్గర కానున్నారు. దియోధర్ ప్రాంతం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిలయంగా పేరొందింది. జార్ఖండ్‌లోని ఈ వెనుకబడిన ప్రాంతంలో డాబర్ కంపెనీ పరిశ్రమ కూడా పనిచేస్తున్నది. గతంలో ఈ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణాలను పర్యావరణవేత్తలు తమ ఆందోళనలతో నిన్నటివరకు నిలువరించగలిగారు. గతంలో



పశ్చిమ బెంగాల్‌లో తలపెట్టిన 'టాటా నానో ప్రాజెక్టును పలు యన్‌జిఓలు వ్యతిరేకించడం, స్థానిక అమాయకులను సామ దాన బేధ దండోపాయాలు ప్రయోగించి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో పనులను మధ్యలోనే ఆపేసి టాటా కంపెనీ బయటకు రావడం మనకు గుర్తుంది. దేశ సత్వర సుస్థిరాభివృద్ధిలో కీలకపాత్రను నిర్వహించే భారీ ప్రాజెక్టులు వెనుకబడిన ప్రాంతాల్లో రాకుండా ఆర్థిక లాభాపేక్ష కలిగిన పర్యావరణ సంఘాలు నిరంతరం ఆందోళనలు చేస్తూ నిబద్ధతగల సంఘాలకు కూడా చెడ్డపేరు తెచ్చేలా, ప్రగతిని అడ్డుకోవడం దేశ నలుమూలల పలు సందర్భాల్లో జరుగుతోంది. అదేవిధంగా ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలో జె.కెస్టీల్ కంపెనీ 1174 హెక్టార్లలో ఏడాదికి 13.2 మిలియన్ టన్నుల ఉక్కును తయారు చేయగల పరిశ్రమ పనులను నిలువరించడానికి నేటి పర్యావరణప్రేమికులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తమిళనాడు తుతుకుడిలో వేదాంత కంపెనీ కాపర్ లోహ పరిశ్రమ అదనంగాసాలీనా ఉత్పత్తిని నాలుగు లక్షల టన్నుల నుంచి ఎనిమిది లక్షల టన్నులకు స్థాయికి పెంచడానికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కాపర్ పరిశ్రమగా నిలిపేందుకు పనులను ప్రారంభించగా ఆందోళనల వల్ల పరిశ్రమల స్థాపన ఆగిపోవడంతో 20వేల మంది ప్రత్యక్ష ఉద్యోగులు, పరోక్షంగా దాదాపు లక్షప్రజలు ప్రభావితం అవడం జరిగింది. ఇలాంటి భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకునే అశాస్త్రీయ, అనాలోచిత, అసంబద్ధ మేధావులు, ఆందోళనకారులు యాజమాన్యాలతో కాని, ప్రజావేదికపై బహిరంగ చర్చలకు గాని రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేయడం చూశాం. భారీ పరిశ్రమలురాకుండా విదేశీ, స్వదేశీ బడాబాబులు తమ స్వార్థప్రయోజనాలకు కృత్రిమ పర్యావరణ ఉద్యమాలకు ఊపిరిపోస్తూ వాటి స్థాపనకు ఉత్పత్తులను అడ్డుకోవడం పరిపాటిఅయింది. జపాన్ సంస్థ ఆర్థిక సహాయంతో కేంద్ర రైల్వేశాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన అహ్మదాబాదు ముంబాయి హై స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టుకు నిన్నటి ఉద్ధవ్ థాకరే నేతృత్వ మహారాష్ట్ర ప్రభుత్వం అటవీ, భూసేకరణలను ఇవ్వకపోవడంతో 1,10,000 కోట్ల (జపనీ సంస్థ పెట్టుబడులు 88వేల కోట్లు)పనులు ఆగిపోయాయి. నేడు ఏక్‌నాథ్‌షిండే నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వెంటనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ప్రపంచ జనాభాలో 17శాతంగా ఉన్న భారతదేశం కేవలం ఐదుశాతం ప్రపంచ కార్బన్ ఉద్గారకాలకు కారణం అవుతున్నదని మరిచిపోరాదు. ప్రభుత్వాలు, పర్యావరణ ప్రేమికులు అభివృద్ధికి, వాతావరణ మార్పులకు సమప్రాధాన్యాన్ని ఇస్తూ, పర్యావరణానికి కనిష్టహానితో భారీప్రాజెక్టులను రూపకల్పన చేస్తూ మారుమూల ప్రాంతాలకు అభివృద్ధిఫలాలను రుచి చూపవలసిందే. వాతావరణ మార్పులప్రచారం,అమలులో భారత ప్రభుత్వం నిబద్ధతతో అంతర్జాతీయ జి7, ఐ2యూ2, క్వాడ్ సమావేశాల్లో తన వాదనలు వినిపిస్తూనే ఉన్నది. తీవ్రవాతావరణ మార్పులకుకారణమైన పరిశ్రమలను స్థాపించతలపెట్టిన స్వార్థపర 'మేధా'వుల నిరసనలను అదుపుచేస్తూ భారీ ప్రాజెక్టులతోపాటు దేశ సుస్థిరాభివృద్ధిదిశగా చిన్నమధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పుతూ అభివృద్ధి చెందినదేశంగా భారతాన్ని నిలుపుదాం.అన్నివర్గాలకు చెందిన అణగారిన బడుగులబతుకుల్లో ప్రగతి వెలుగులు చూపుదాం. ●

# గుంటూరు వార్త

# 11మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

**గుంటూరు క్రైమ్, జూలై 17, ప్రభాతవార్త :** పట్టాభిపురం పోలీస్టేషన్ పరిధిలోని చంద్రమౌళీనగర్‌లోని ఒక ఇంట్లో చడీచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో పట్టాభిపురం పోలీస్టేషన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి తమ సిబ్బందితో తరలి అక్కడ పేకాట ఆడుతున్న 11మంది పేకాటరాయుళ్ళను మెరుపుదాడి జరిపి వారి వద్ద నుంచి రూ.1,11,000లు నగదు,13సెల్ ఫోన్లు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేశారు.



# గడువులోగా 'స్పందన' అర్జీలకు పరిష్కారం

**-అధికారులకు గుంటూరు జిల్లా కలెక్టర్ సూచన**

**గుంటూరు, జూలై17,ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్పందన' కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా తిరిగి రీఓపెన్ కాకుండా ఉండే విధంగా పర్కిరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అదికారులకు సూచించారు.. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్



సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సయుంక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ లలిత జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి192 అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.. ప్రజల నుంచి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు.. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్‌కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రాల్లో జరిగే స్పందన కార్యక్రమంలో సంబంధిత అధికారులందరూ ఉదయం 9.30 గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండే వారి నుంచి ఫిర్యాలు స్వీకరించి సకాలంలో పరిష్కరించాలన్నారు. జడ్పీ సిఇఒ జే.మోహన్‌రావు, డిఆర్డీఏ,డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, సాంఘిక సం క్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ గుర్రం బ్రహ్మయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారి కేశవరెడ్డి, ఐసీడిఎస్ పీడి మనోరంజని, డిఇఒ శైలజ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ 9.5కోట్ల నిధులు మంజూరు

**: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట, జులై17,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం రూ9.5 కోట్లు నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. సోమవారం పట్టణంలోని నూతనంగా రూ18.5 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో 100 పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా వివరించారు. కొత్తగా మంజూరైన రూ9.5 కోట్లతో ఆసుపత్రి లోపల సిమెంట్ రోడ్లు, రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని అన్నారు. ఆసుపత్రిలో రూ2 కోట్ల నిధులతో పరికరాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గతంలో 20మంది సిబ్బంది మాత్రమే ఆసుపత్రిలో ఉండగా నేడు దానిని 96కు పెంచడం జరిగిందని అన్నారు. అందులో 24మంది డాక్టర్లే ఉన్నారని అన్నారు. టిడిపి హయంలో ఆసుపత్రి నిర్మాణానికి కేవలం శంకుస్థాపన మాత్రమే చేశారని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రి నిర్మాణం పునాదుల వద్దే ఆగిపోవడం చూసి, అదికూడా వర్షం వస్తే భవనంలోకి నీరు వచ్చే పరిస్దితులలో అప్పటి నిర్మాణం చేపట్టిన విషయాన్ని గమనించారు. భవనం బేస్‌మెంట్ లెవల్ పెంచి నిర్మాణం చేపట్టారు. ఆసుపత్రి ప్రాంగణం చుట్టూ రిటైనింగ్ వాల్ ఎర్పాటు చేయడం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి దానికి కావలసిన అనుమతిని, నిధులను మంజూరు చేయించామని తెలిపారు. ఇప్పుడు ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషాలిటీ సేవలు చిలకలూరిపేట ప్రాంత ప్రజలకు అందనున్నాయని మంత్రి ఈ సందర్భంగా వివరించారు.



ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి డాక్టర్ల బృందంతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

# డ్రైనేజీ పైపులైను పేరుతో పేదల ఇళ్ల తొలగింపు తగదు

**-బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్,జిఎంసి కమిషనర్‌కు వినతి**

**గుంటూరు, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ స్టేడియం వాటర్ ట్యాంక్ వెనుకభాగంలో ఉన్న జున్ను షహీద్‌నగర్‌లో ఆకస్మాత్తుగా పేదల నివసించే ఇళ్లను సోమవారం ఉదయం నగరపాలక సంస్థ అధికారులు డ్రైనేజీ పైపు లైను పేరుతో తొలగించటం జరిగిందని నియోజవర్గ పార్టీ ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ విమర్శించారు. ఈఘటనపై స్థానికులు ఆయన్ని కలవగా సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమలో ఈమేరకు ప్రజల తరపున అర్జీలు అందించారు..పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను నసీర్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరంమీడియాతో ఆయన మాట్లాడారు. పేదలకు జగనన్న భరోసా కల్పించలేకపోయిందని, ఇళ్లు తొలగించటం దారుణమని అన్నారు.. మూడు నెలల ముందు తొలగించిన గృహాల్లో వాళ్లకి స్థానిక ఎమ్మెల్యే , కమిషనర్ ఇప్పటి వరకు ఎందుకు నివాసాలు అందించలేకపోయారో ప్రజలకు చెప్పాలన్నారు. వెంటనే పేదలకు ఇళ్లను కేటాయించి న్యాయంచేయాలని కోరుతూ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్‌లను బాధితులతో కలిసి డిమాండ్ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో అవాజ్ అధ్యక్షుడు చిస్టి, బాజీ, రియాజ్, స్థానిక తెదేపా నేతలు, పెద్దసంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# దుర్మార్గపు ఆలోచనలతో రాబోయే ఎన్నికలలో గెలవాలని జగన్ చూస్తున్నారు

**చిలకలూరిపేట, జులై17,ప్రభాతవార్త:** దుర్మార్గపు ఆలోచనలతో రాబోయే ఎన్నికలలో గెలవాలని జగన్ చూస్తున్నారు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాద్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం ఎస్పి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరసరావుపేటలో ఆదివారం టిడిపి నాయకులపై దాడిని ఖండిస్తూ, ఆ దాడి ఘటనపై జిల్లా ఎస్పికి నరసరావుపేట టిడిపి నాయకులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, కడియాల రమేష్‌తో కలిసి జిల్లా ఎస్పికి పిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ నరసరావుపేట ఎంఎల్ఎ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దగ్గరుండి దాడులు చేయించారని అన్నారు. ఈ విధమైన సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ఒకవైపు అరాచకం, అల్లకల్లోలం చేసి భయభ్రాంతులకు గురిచేయడం, మరోవైపు డేటా చౌర్యానికి పాల్పడి టిడిపి సానుభూతి పరుల ఓట్లను ఏ విధంగా గల్లంతు చేయాలని దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ఎస్పికి ఈ దాడులు చేసిన వైసిపి వర్గీయుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి వెళ్లి దగ్గరుండటంతోటే దాడులు ఎక్కువగా జరిగాయని అన్నారు. ఎంఎల్ఎ ను చూసి కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడ్డారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. దాడులను నియంత్రించాల్సిన భాద్యత పోలీసులపైనే ఉంటుందని, కూతవేటు దూరంలో ఎస్పి కార్యాలయం ఉందని, దాడులు జరగటానికి అవకాశం లేదని, కానీ ఎంఎల్ఎ నే ప్రత్యక్షంగా పాల్గొని రెచ్చగొట్టడంతో కార్యకర్తలు రెచ్చిపోయి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కడియాల రమేష్‌కు సంబందించిన కార్లను కూడా ధ్వంసం చేశారన్నారు. అనంతరం అరవిందబాబుపై కూడా దాడిచేయబోయారని అడ్డువచ్చిన నలుగురు కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయని ప్రత్తిపాటి తెలిపారు. ఈ దాడులకు పాల్పడ్డ వైసిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పి కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

# దిగిరాని టమోట దరలు దిగాలుపడుతున్న వినియోగదారులు

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :** ప్రతి కుటుంబంలో నిత్యము వినియోగించే కూరగాయల్లో ప్రధాన పాత్ర పోషించే టమోట ధరలు నేడు వినియోగ దారులకు చుక్కలు చూపిస్తున్నాయి. దిగిరాని టమోట ధరలతో వినియోగదారులు దిగాలు పడుతున్నారు. ప్రతి కూరలోను అనుపానంగా వేసే టమోట అందుబాటులో లేకపోవడంతో వంట చేసే గృహిణిలు వండే కూరల్లో మాదుర్యాన్ని తీసుకురాలేకపోతున్నారే చెప్పాలి. ఇబ్బడి ముబ్బడిగా లభించే టమోట ఇపుడు కొనుగోలు దారుకు అందుబాటులో లేకుండా పోయింది. అరకొర కొనుగోలు చేసి నామకా వాస్తేగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టమోటతో పాటు వంటలో ఉపయోగించే పచ్చిమిర్చి, అల్లం, చిన్నుల్లిపాయలు వంటి వస్తువుల ధరలు కూడా వినియోగదారల కొనుగోలుకు ఇబ్బందిగా మారాయి. కొన్ని రోజుల వ్యవధిలోనే కేజీ టమోట రూ.150నుండి రూ.200వరకు ధర పలకడంతో, వినియోగదారుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ప్రత్యేక అమ్మకాలకు తెరతీసింది. రైతు బజారుల ద్వారా టమోటలను కిలో రూ.50లకు విక్రయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినా, వినియోగదారులకు అవి పూర్తి స్దాయిలో లభించడం లేదనే చెప్పాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రాల్లో కొద్దిసేపు మాత్రమే తగ్గింపు దరకు టమోట విక్రయాలు జరుగుతున్నాయి. వినియోగదారులకు పూర్తి స్దాయిలో లభించడం లేదనే ఆరోపణలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో శుభకార్యాలయాల్లో వివిధ పంక్షనల్లో తప్పని సరిగా టమోటలు కొనుగోలు చేయాల్సి వస్తే వినియోగదారులకు అది ఆర్ధికభారంగా తయారైంది. కూరల్లో టమోల ప్రాధాన్యత క్రమంలో భోజన ప్రియులకు ప్రస్తుతం లభిస్తున్న వంటల ద్వారా నోరు చప్పబడిపోయిందనే చెప్పాలి. టమోట ధరలకు కళ్ళెం వేసేది ఎప్పుడు, సామాన్యుడికి అవి అందుబాటు ధరలకు లభించేది ఏప్పుడని వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. అదే విదంగా నిత్యావసర వస్తువుల్లో నూనె ధరలు కూడా మళ్ళీ పెరుగుదల చోటు చేసుకోవడంతో వినియోగదారులు నిత్యావసరాలు కొనుగోలు విషయంలో నానా అవస్ధలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో చౌకదుకాణాల్లో బియ్యంతో పాటు అనేక పంచదార, నూనె, కందిపప్పు వంటి నిత్యావసరాలు అందుబాటులో ఉండేవి. ఆ పరిస్థితి ఇప్పుడు లేకపోవడంతో ప్రజలు పెరిగిన ధరల పోటుకు విలవిలాడుతున్నారు.

# అమర్‌నాథ్ కుటుంబానికి న్యాయమెప్పుడు చేస్తారో సిఎం సమాధానం చెప్పాలి

**గుంటూరు క్రైమ్, జూలై 17, ప్రభాతవార్త :** రేపల్లెలో చెరుకుపల్లి మండలం ఉప్పాలవారి పాలెం గ్రామానికి చెందిన అమర్‌నాథ్ గౌడ్‌ను అత్యంత పాశవికంగా హత్యచేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి వెంటనే శిక్షించాలని డిమాండ్‌చేస్తూ హిందూ కాలేజీ సెంటర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి విభాగం గుంటూరు జిల్లా బిసి విభాగం,టిడిపి బిసి సాధికార సమితి నాయకులతో నిరసన ప్రదర్శన సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో టిడిపి గుంటూరు పశ్చిమ బిసి నాయకులు నిమ్మల శేషయ్య మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక గత నాలుగేళ్ళలో సుమారు 26మంది బిసిలను వైసీపీ రౌడీలు అత్యంత కిరాతకంగా పాశవికంగా హత్యచేశారు అదేవిధంగా వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారు.వేలాదిమందిపై దాడులకు పాల్పడ్డారు.రాష్ట్రంలో బిసి వర్గీయులపై ఈ స్థాయిలో దాడులు,దౌర్జన్యాలు.హత్యలు,అరాచకాలు జరుగుతున్నా జగన్‌రెడ్డి ఏరోజు కూడా స్పందించిన దాఖలాలు లేవు,బిసి బాలుడు అమర్‌నాథ్ ని హత్యచేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.రేపల్లెలో హత్యకు గురైన గౌడ సామాజికి వర్గానికి చెందిన అమర్‌నాద్ కుటుంబానికి న్యాయమెప్పుడు చేస్తారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గంజాయి మత్తులో నలుగురు యువకులు తన సోదరిని వేదిస్తుంటే ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టేంత ఉన్మాధానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కారణమన్నారు.బడుగు,బలహీన వరాల ధన,మానప్రాణాలకు జగన్‌రెడ్డి ఏ విధమైన భరోసా ఇస్తున్నట్లు రేపల్లెలో జరిగిన ఘటన ముమ్మాటికి జగన్‌రెడ్డి చేతకాని పాలనే కారణం,చంద్రబాబు బాధ్యతగల ప్రతిపక్ష నేతగా బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థికసాయం అందించి,మృతుడి సోదరిని దత్తత తీసుకొని,ఆమెను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్లో చేర్చారు.కానీ మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన జగన్‌రెడ్డి,మంత్రి జోగి రమేష్,ఎంపి మోపిదేవి బాధితుడి ఇంటికొచ్చి రాజకీయాలు మాట్లాడమే కాకుండా కుల సంఘాలను హెచ్చరించి తమ వక్రబుద్ధి బయటపెట్టుకున్నారు.ఘటన జరిగి నెలరోజులు కావస్తున్నా,నిందితులు వెంటనే దొరికినా ఇంకా శిక్షించకపోవడం వెనుక అధికార పార్టీ నాయకులు,జగన్‌రెడ్డి ప్రోద్బలం ఉంది,జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా...తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.వారం రోజుల్లో నిందితులకు శిక్ష పడకుంటే తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా బిసి విభాగం పరిశీలకులు అడకా శ్రీనివాసరావు,జిల్లా గౌడ సాధికారక కన్వీనర్ బత్తిన శంకర్,రాష్ట్ర బట్రాజు సాధికారిక కన్వీనర్ హనుమంతరాజు,రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య,మారం కిషోర్,బిసి విభాగం ప్రధాన కార్యదర్శులు మల్లే ఈశ్వరరావు,తాడిబోయిన చంద్రశేఖర్,రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి ఆరాధ్యుల వెంకటరమణ,రాష్ట్ర వడ్డెర సాధికారిక మెంబర్ చల్ల ఆంజనేయ ప్రసాద్,55వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల సోమశేఖర్,గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుయువత ప్రధాన కార్యదర్శి దాసరి రావణ్,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ బిసి విభాగం కార్యదర్శి సిహెచ్ నాగరాజు,బిసి నేతలు సువర్ణరాజు,సోము బాలయ్య,వీరంకి వెంకటరమణ,దాడి గోపాల రామకృష్ణ,సురగాని శ్రీనివాసరావు,ధీరాటే వెంకటేష్,తదితర తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# చంద్రబాబుకి ఇదే ఆఖిరి పోరాటం

**-వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి**

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి ఇదే ఆఖరి పోరాటం అని అర్ధమైనట్లుందని కాబట్టే ఆయన ఖరీదైన దుష్ప్రచారం మొదలు పెట్టించారి రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఉదయమో చోద్యం, సాయంత్రమో వింత అనే బాబుగారి నైజం ప్రజల్ని ఎమోషన్, కామెడీ, సెంటిమెంటు, విషాదంలో ముంచెత్తుతోందని అన్నారు. సోషల్‌మీఇయా వేదికగా ఆయన పలు అంశాలపై సోమవారంస్పందించారు.. ఏపత్నీవ్రతుడైన రాముని ఇల్లాలు సీతమ్మ ప్రస్తావన చంద్రబాబు తేవటం బాధాకరమన్న ఆయన పోలికకు ఒక హద్దుండాలని మండిపడ్డారు.

**దిక్కుతోచని స్థితిలో తెదేపా నేతలు**



తెదేపా నాయకులు అనేక మానసిక జాఢ్యాలతోపాటు సిద్ధాంతపరంగా కూడ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విజయసాయిరెడ్డి చెప్పారు.. తెదేపా ఓటమి తథ్యం అని ముందే అంగీకరించినట్టు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతోందని అన్నారు.. ప్రజలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందుతున్న వాలంటీర్ వ్యవస్తపై చంద్రబాబు ఆయన బృందంచేస్తున్న మతిలేని అసంబద్ధ చిల్లర రాజకీయాలు ఆపార్టీ పతనాన్ని మరింత వేగంగా తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. టిడిపి చేస్తున్న ప్రకటనలన్నీ ప్రజలకు అర్థం అవుతున్నాయని అన్నారు. ఇపుడు చంద్రబాబు మాయాఫెస్టోలో ప్రకటిస్తున్న సంక్షేమాలు ఐదేళ్ల అధికారంలో ఉన్నపుడు ఎందుకు అమలు చేయలేదని ఆయనప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ పథకాల వల్ల రాష్ట్రం శ్రీలంక, పాకిస్థాన్ అవుతోందని గొల్లుమన్న వారు రేపు సంక్షేమానికి ఫండ్స్ ఎక్కడి నుంచి తెస్తారని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో సోమవారంరాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీనాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు.

# మెరుగైన ర్యాంకు రావడానికి ప్రజలు భాగస్వాములు కావాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, జూలై 17, ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తమ అభిప్రాయాలు ఫోన్ ఓటిపి ద్వారా తెలియజేసి, గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ రావడంలో భాగస్వాములు కావాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి కోరారు.సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో విభాగాధిపతులు,నోడల్ అధికారులతో స్వచ్ఛ సర్వేక్షణ్,జగనన్న సురక్ష,ఓటర్ సర్వే,డోర్ నంబర్స్ కేటాయింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ సాధనకు నగరపాలక సంస్థ కృషిచేస్తుందని,నగర ప్రజలు కూడా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ యాప్ ల ద్వారా ఫోన్ లకు వచ్చే ఓటిపిలను నగరపాలకసంస్థ సచివాలయ కార్యదర్శులకు తెలియజేసి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.జగనన్న సురక్షలో ఇంటింటి సర్వే నూరుశాతం పూర్తి కావాలని,సురక్ష షెడ్యూల్ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు లేదా సర్టిఫికేట్ అందాలని,విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు,సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈనెల 21నుంచి ఆగష్టు 21 వరకు జరిగే ఇంటింటి ఓటర్ సర్వేలో బిఎల్ఓ లు ప్రణాళికబద్దంగా సర్వే చేయాలని,ప్రతి ఇంటిలో ఓటర్ల సమగ్ర నివేదిక ఉండాలన్నారు.సదరు ఓటర్లు అదే డోర్ నెంబర్‌లో ఉంటున్నారా,ఫోటోలు సరిగా ఉన్నాయా,వయస్సు,జెండర్,ఫేర్లు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు.ఓటర్ల సర్వే పై నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ఏరాటుచేయాలని అదనపు కమీషనర్ ని ఆదేశించారు.అలాగే ప్రస్తుతం పలు పాఠశాలల్లో నాడు నేడు పనులు జరుగుతున్నందున ఎక్కడైనా పోలింగ్ బూత్ తొలగించడం,మార్చడం చేసి ఉన్నాయో సూపర్‌వైజరీ అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు.నూతన గజిట్ మేరకు ప్లానింగ్ కార్యదర్శులు సచివాలయం పరిధిలో డోర్ నంబర్స్ కేటాయింపు చేస్తున్నారని,టిపిఎస్‌లు నంబర్స్ కేటాయింపును క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలించి,ఎక్కడైనా సమస్యలు వస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కమీషనర్ పి.రోజా,డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు,సిహెచ్ శ్రీనివాస్,టి.వెంకటకృష్ణయ్య,రవీంద్ర,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,మేనేజర్ శివన్నారాయణ,సూపర్‌వైజరీ అధికారులు,నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# వార్త ప్రభావం

**పొన్నూరు,జూలై 17,ప్రభాతవార్త:** వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా సాగునీటి కాలువలకు మరమ్మత్తులు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతూ విషయాన్ని ప్రభాతవార్త దృష్టికి తెచ్చారు. రైతుల విషయాన్ని ప్రభాతవార్త పరిశీలన చేసి ఈ నెల 13వ తేదీన నీరు పారెదెలా.....పంటలు పండేదెలా! అనే శీర్షికన ప్రచురించడం జరిగింది. వార్తకు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య స్పందించారు. అలవల ఛానల్‌ను పరిశీలించి అక్కడి రైతులతో మాట్లాడారు. రైతులు కూడా కాలువల పరిస్థితిని ఎమ్మెల్యే కిలారి దృష్టికి తీసుకెళ్ళారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో కాలువల్లో పేరుకుపోయిన తూటికాడ, గుర్రపుడెక్కాకు, పిచ్చిమొక్కలను తొలగించాలని, సకాలంలో నీరు ఇచ్చే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. దీంతో రైతులు ఎమ్మెల్యేకు, ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

### -గండాలయ స్వామి సన్నిధికి రోప్‌వే నిర్మాణానికి ప్రతిపాదనలు



**మంగళగిరి, జూలై 17, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం నగరంలోని కొండపై వేంచేసి యున్న గండాలయ స్వామి వారిని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సందర్శకులు,భక్తులతో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే, మురుగుడు,గంజి చిరంజీవి మాట్లాడుతూ నగరంలోని దిగువ సన్నిధిలో వెంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం,ఎగువ సన్నిధిలో వేంచేసి యున్న పానకాల స్వామి దేవాలయం,కొండపై భాగంలో వెంచేసియున్న గండాలయ స్వామి వార్ల మహాత్యం,ప్రాశస్త్యం మంగళగిరి నగరవాసులందరికి తెలుసన్నారు.కొందరు భక్తులు కమిటీగా ఏర్పడి సుమారు రూ.1.50కోట్లతో స్వామివారికి శాశ్వతంగా గుడి నిర్మించడం జరుగుతుందని,అందుకు సంబంధించిన నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు.నగరంలోని ఎయిమ్స్ ఆస్పత్రి సమీపంలో అటవీశాఖ ఆద్వర్యంలో ట్రెక్కింగ్ మార్గాన్ని ఏర్పాటుచేశారని,ఈ ట్రెకింగ్ మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ గండాలయ స్వామిని దర్శించుకోవాలని కోరారు.స్వామివారి సన్నిధికి రోప్‌వే నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ఎంటిఎంసీ ప్రతిపాదనలు సిద్దంచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని స్పష్టంచేశారు.దిగువ సన్నిధిలోని శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం నుంచి ఎగువ సన్నిధిలో శ్రీపానకాల లక్ష్మీ నృసింహాస్వామి దేవస్థానం వరకు ఒక స్టెప్‌గాను,శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి కొండపై గండాలయ స్వామి వారి వరకు మరో స్టెప్‌గాను రోప్‌వే నిర్మించి విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.ఇక విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం నుంచి మంగళగిరి,పెదకాకాని,పొన్నూరు,అమరావతి దేవస్థానాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని,ఒక వేళ సాధ్యపడకుంటే దేవాదాయ శాఖ తరపున బస్సులు కేటాయించాలని ఇటీవల మంగళగిరికి విచ్చేసిన ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించినగుల తెలిపారు.కార్యక్రమంలో మునగాల మల్లేశ్వరరావు,దేవస్థాన ఈఓ అన్నపురెడ్డి, తోట శ్రీనివాసరావు,ఎండి ఫియాజ్ పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



**మంగళగిరి, జూలై 17, ప్రభాతవార్త :** ఉపాధికోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళా స్వయం ఉపాది పొందాలని,తన కాళ్ళపై తాను నిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల అన్నారు.మంగళగిరి పట్టణం, మంగళగిరి మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు.కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,ఆధ్వర్యంలో సోమవారం సర్టిఫికేట్లు,కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.17వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన 40మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఆశాబాల మాట్లాడుతూ మహిళలు ఇంటిదగ్గరే ఉండి పనిచేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు.టిడిపితోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.స్త్రీశక్తి కార్యక్రమాన్ని నియోజకవర్గ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి,ఆరుద్ర భూలక్ష్మీ,వింజమూరి ఆశాబాల,మంచికలపూడి వైష్ణవి,ఊట్ల దుర్గామల్లేశ్వరీ,అప్పలశాంతి, యలమంచిలి పద్మజ, ఉద్దంటి పద్మజ,దివి లక్ష్మీ,సింహాద్రి బేబిరాణి,గుమ్మడి కోటేశ్వరమ్మ,ట్రైనర్ లక్ష్మీ పాల్గొన్నారు.

# పెదవడ్లపూడిలో నాలుగు కుటుంబాలకు జవ్వాది కిరణ్‌చంద్ ఆర్థికసాయం



**మంగళగిరి, జూలై 17, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి గ్రామంలో 4కుటుంబాలకు ఆర్థికసాయాన్ని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ అందజేశారు.రైల్వే స్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్న షేక్ అబ్దుల్ రహమాన్ అనే యువకుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు,గత కొద్దిరోజులుగా శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న దావీదును పరామర్శించి అతనికి రూ.5వేలు,అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కేతావత్ బాలు నాయక్ కుటుంబానికి రూ.5వేలు,అనారోగ్య కారణంతో బాధపడుతున్న బేరి సామ్రాజ్యం అనే వృద్ధురాలు ఆర్థిక సహాయం కింద రూ.5వేలు జవ్వాది కిరణ్‌చంద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదల రమేష్‌బాబు,చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,కొడవలి ఆనంద్,మొద్దుకూరి రమేష్,కటారి సాంబయ్య,గుడిమెట్ల మరియదాసు,జలాది సందీప్, సారంగపాణి,ఎండి కరీముల్లా,కంచర్ల బద్రి, దుర్గారావు,బాజీవలి, ఉన్నం నాని,కొండూరు నరేంద్ర,గుడిమెట్ల శంకర్,కటారి అనిల్,కటారి అవినాష్,షేక్ లడ్డు,షేక్ పెద్ద బాజీ,పాల్గొన్నారు.

# యోగాచార్య రమణయ్య సేవలు స్ఫూర్తిదాయకం



**తెనాలి, జూలై 17, ప్రభాత వార్త :** అనేక దశాబ్దాలుగా తెనాలి ప్రాంతంలో యోగాశిక్షణకు తగు ప్రాధాన్యతను ఇస్తూ ఎంతో మందిని యోగసాధకులుగా తీర్చిదిద్దడమే కాక అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న ముద్దాబత్తుని రమణయ్య అభినందనీయులని గాంధీ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు వజ్జల రామలింగాచారి అన్నారు. శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం తెనాలి శాఖ కన్వీనర్ ఎం.రమణయ్య జన్మదినోత్సవాన్ని సోమవారం మహాత్మసేవా శాంతి ఆశ్రమంలో వృద్ధుల సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆశ్రమ వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం అన్నప్రసాదాన్ని అందించారు. అదే విధంగా నిరుపేద విద్యా అవసరాల నిమిత్తం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి రామలింగాచారి మాట్లాడుతూ యోగి రమణయ్య ఎంతో మందిని యోగసాధకులుగా తీర్చిదిద్దడం ద్వారా వారి ఆరోగ్య ప్రయోజనాలను మెరుగు పరిచారని అదే విధంగా సామాజిక సేవాభిలాషిగా నిరంతరం అన్నదాన సేవలకు తగు ప్రాధాన్యం ఇస్తున్నారని రమణయ్య సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోటేశ్వరరావు, ఎం.సామ్రాజ్యం, రమాదేవి, పలువురు ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో ప్రారంభమైన భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్ర



**తెనాలి, జూలై 17, (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో గత నాలుగేళ్లుగా అన్ని సామాజిక వర్గాలు నరకం చూస్తున్నారని రానున్న రోజుల్లో వారి భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రన్న ప్రభుత్వమేనని, ఇటీవల తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రచారం చేసే క్రమంలో సోమవారం 6వ వార్డులో భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్రను వార్డు కౌన్సిలర్ కొల్లిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ చంద్రన్న ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు సిలెండర్లు, ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, చదువుకునే పిల్లలకు ఇంట్లో ఎంత మంది ఉన్నా సంవత్సరానికి రూ.15వేలు వంతున ఆర్థిక సహాయం, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 వెసులుబాటు ఇలా రక్షిత మంచినీరు వంటి పథకాల ద్వారా లబ్ధిచే ప్రయోజనాలను వివరించారు. జగన్ ముఖ్యమంత్రిగా అప్పులతో సంక్షేమం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, చంద్రన్న తమ విజన్‌తో సంపదను సృష్టించి సంక్షేమాన్ని అభివృద్ధిని సాధించే నేతని ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మాదల కోటేశ్వరరావు, కంఠంనేని మహీధర్, కొల్లిపాటి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకట్రావు, ప్రసాద్, పద్మ, వరలక్ష్మి, ప్రమీల, రమాదేవి, లక్ష్మి, వెంకటేశ్వరరావు, పావని, ఉమ, నక్కా పాపిరెడ్డి, చందలూరి వెంకట్రావు, అట్లూరి చక్రవర్తి, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, జూన ప్రసూనాంబ, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# జనవరి 1 నాటికి ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలి



**బాపట్ల. జులై17,ప్రభాతవార్త :** జిల్లాలో తుది ఓటర్ల జాబితా ప్రచురణ 2024 జనవరి నాటికి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం ఓటర్ల జాబితా తయారు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఓటర్లు నమోదు కోసం వచ్చిన అర్జీలు ,తొలగించడానికి వచ్చిన అర్జీలు అధికారులు విచారణ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల డిజిటల్ మ్యాప్‌లు తయారు చేయాలన్నారు. ఎన్నికల ఈఆర్‌వోలు,ఏఈఆర్‌వోలు ,పోలింగ్ కేంద్రాలు పరిశీలించి నివేదికలు ఇవ్వాలన్నారు. 1500 మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు,పోలింగ్ కేంద్రాల మార్పుల కోసం వివరాలు వెంటనే తయారు చేసి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి,ఆర్‌డివోలు రవీంద్ర,పార్ధసారది,తహశీల్దార్‌లు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచిలాగా మీడియా వ్యవహరించాలి



**బావట్ల. జులై17,ప్రభాతవార్త :** సమాజానికి దిక్సూచిలాగా మీడియా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి మీడియా అక్రిడేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పడిన నాటి నుంచి తొలిసారిగా మీడియా సభ్యులకు అక్రిడేషన్ ఇవ్వడం సంతోషదాయకమన్నారు. మీడియా సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయడానికి అన్ని చర్యలు తీసుకో వాలన్నారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మిడియా ప్రతినిదుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రవేటు పాఠశాల్లో అక్రిడేషన కల్గిన జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీపై చర్చించే అంశాన్ని నిభందలను అనుసరించి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రిడేషన్ కార్డులు జిల్లా వ్యాప్తంగా పారదర్శకంగా పంపిణి చేస్తున్నామన్నారు. జిల్లాలో తొలి జాబితా కింద 216 అక్రిడేషన్ కార్డులు పంపిణి చేశామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబందాలశాఖ సహాయ సంచాలకులు కె.సుభాషిణి,డివిజన్ పౌరసంబందాల అధికారి టి.మోహన్‌రాజు,పౌరసంబందాల అధికారి కె.కిరణ్‌కుమార్,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలి

### -చంద్రన్న వస్తేనే మన బ్రతుకులు మారతాయి-వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి




**పిట్టలవానిపాలెం,.జులై17,ప్రభాతవార్త :** బాపట్ల నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు,కార్యకర్తలు అందరూ సమీష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిధిలోని టిడిపి కార్యాలయంలో సోమవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రోజురోజుకు టిడిపి బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వైసిపి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. వైసిపి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్ట పోయారన్నారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గుర్తించి వైసిపి ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలవాలని చూస్తుందన్నారు. టిడిపి కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు అయా గ్రామాల్లో ఉన్న టిడిపి సానుబూతి పరుల ఓట్లను సరిచూసుకోవాలన్నారు. తొలగించిన ఓట్లను వారికి తిరిగి ఇప్పించే బాద్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి కూడా ఓట్ల వెరిఫికేషన్ మీద ఎప్పటి కప్పుడు చేయవల్సిన కార్యక్రమాల మీద సూచనలు వస్తుంటాయన్నారు.ఎన్నికల కమీషన్ ఓటర్ వేరిఫికేషన్ గురించి ఈ నెల 21వ తేది నుంచి ఆగస్టు 20వ తేది వరకు దాదాపు నెల రోజుల పాటు నియోజకవర్గంలో ఉన్న 202 బూత్‌లకు ఒక్కోక్క అధికారిని నియమించటం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నికైన బూత్ ఎజంట్లు వారితో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల లిస్టులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. మారుతున్న పరిస్దితులకు అనుగుణంగా డిజిటల్ విధానంతో ఓట్లు చేర్చటం సులభతరం అయిందన్నారు. సోషల్ మీడియా కూడా నేటి రాజకీయాల్లో క్రీయాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సోషల్ మీడియా ద్వారా టిడిపి విధానాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లాలన్నారు. చంద్రన్న వస్తేనే మన బ్రతులు మారుతాయనే నినాదాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.ఎన్నికలు ఏ మసయంలో వచ్చినా పార్టీ శ్రేణులు సిద ంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శిసలగల రాజశేఖర్ ,పిట్టలవానిపాలెం నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో వృద్ధులకు అధిక ప్రాధాన్య కల్పించాలి



**బాపట్లరూరల్,.జులై17,ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వృద్దులు,వికలాంగులు,మహిళలకు అధికా ప్రాదాన్యతతో వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిప పరిష్కరించా బాదితులకు న్యాయం చేయాలన్నారు. స్పందన అర్జీలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన పిర్యాదు దారులతో అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్పందన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలు,భూవివాదాలు,ఆర్ధిక పరమైన అంశాలు,ఇతర సమస్యలతో మొతం 73 మంది పిర్యాదు దారులు తమ పిర్యాదులనుఅ ందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ మాలకొండయ్య,పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి పీహెచ్‌డీ



**పొన్నూరు,జూలై 17,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలో డిపార్టుమెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన గండికోట ధనలక్ష్మి అనే విద్యార్థినికి సోమవారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎ స్టడీ ఆన్ బింఘమ్ ప్లాస్టిక్ ఫ్లూయిడ్ ఫ్లో బిట్వీన్ టూ ప్యారలెల్ ప్లేట్స్ అనే అంశంపై విద్యార్థిని పరిశోధన చేసిందని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సుధామ్ శేఖర్ గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. ఈమె తన పరిశోధనలో భాగంగా మొత్తం 2 స్క్యాపస్ ఇండెక్స్, 1 ఈఎస్‌సీఐ జర్నల్‌లో పేపర్స్‌ను పబ్లిష్ చేశారని తెలియజేశారు. డాక్టరేట్ పొందిన గండికోట ధనలక్ష్మిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# ధర్మకర్తల మండలిపై అవాకులు చవాకులు పేలితే సహించం



**పొన్నూరు,జూలై 17,ప్రభాతవార్త:** సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి ఏర్పడిన తర్వాత దేవాలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుంటే కావాలనే కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ధర్మకర్తల మండలి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక దేవాలయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దోచుకో, దాచుకో అనేది టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో అభివృద్ధికి నిరంతరం కష్టపడుతుంటే ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాలయం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. దేవాలయం అభివృద్ధికి సుమారు 50లక్షల నిధులు ప్రభుత్వం నుంచి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న నరేంద్రకుమార్ దేవాలయం అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలన్నారు. నిజాలు తెలుసుకోకుండా ధర్మకర్తల మండలిపై అబాండాలు వేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే కిలారి చేస్తున్న అభివృద్ధిని సహించలేని నరేంద్ర ఫ్రస్టేషన్‌లో అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. సమావేశంలో సభ్యులు పల్లికల శ్యామ్, ఆరేటి వరలక్ష్మి, మంద్రు అనిత తదితరులున్నారు.

# ఎమ్మెల్యే కిలారి డ్రామాలు ఆపాలి

### - ఇంకెన్నాళ్ళు ప్రజలను మోసం చేస్తావ్!- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు,జూలై 17,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య డ్రామాలు ఆడుతూ, ఆడుతూ అసత్యాలు చెప్తూ ప్రజలను మోసం చేసేందుకు తెరలేపారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కిలారి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయడం మానేసి, అసత్యాలతో కాలం వెళ్ళబుచ్చుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జరుగుతున్న అక్రమాలను తాము వెలుగులోకి తెచ్చామన్నారు. తాము సంధించిన ఏ ప్రశ్నకు ఎమ్మెల్యే కిలారి సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేసే పద్ధతిలో ఉన్నారన్నారు. ఎన్నో ఏళ్ళ చరిత్ర కలిగిన టిడిపి ఎన్నికల ముందు ఒకమాట, ఆ తర్వాత మరోమాట చెప్పదన్నారు. మాట తప్పే పార్టీ వైకాపా మాత్రమేనన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి నుంచి, ఎమ్మెల్యే కిలారి వరకు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ప్రధానంగా నాలుగు అంశాలను చర్చకు పెట్టామన్నారు. అందులో ఒకటి సాక్షి భావనారాయణస్వామి గుడి విషయానికి వస్తే తాము లేవనెత్తిన ఏ ప్రశ్నకు ఎమ్మెల్యే కిలారి సరైన సమాధానం చెప్పలేదన్నారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణపై జరిగిన మొదటి సమావేశంలోనే ప్రతిపక్షాలు కోర్టుకు వెళ్ళి విస్తరణ ఆపేస్తాయని కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో రోడ్డు విస్తరణకు సంబంధించి అనేక పర్యాయాలు సమావేశాలు నిర్వహించి భూములు, భవనాలు కోల్పోతున్న సుమారు 150మంది బాధితుల అభిప్రయాలను తీసుకొన్నామన్నారు. ప్రజాభిప్రాయం అనంతరం 2013భూసేకరణ చట్టం ప్రకారం తగిన విలువ కట్టి వారికి పరిహారం అందించాలని తమ వంతు ప్రయత్నాలు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చి జిల్లా కలెక్టర్ వద్ద రూ.25కోట్లు డిపాజిట్‌గా ఉంచామన్నారు. ఇదే క్రమంలో 2019లో ఎన్నికలు జరగడం, అధికారాన్ని కోల్పోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైనా వైకాపా ప్రభుత్వం, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అదే ప్రతిపాదనను ముందకు తీసుకెళ్ళి మరో రూ.25కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధిస్తే ఇప్పటి విలువ ప్రకారం రోడ్డు విస్తరణ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. రోశయ్య ఆ ప్రతిపాదనను పక్కనపెట్టి టిడిఆర్ బాండ్ల ద్వారా నష్టపరిహారాన్ని చెల్లించేందుకు చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి బాధితుల అభిప్రాయాలను కూడా వినేత పరిస్థితిలో లేరన్నారు. నిన్న మొన్న నిర్వహించిన సమావేశంలో ముందు వరుసలో అందరూ వైకాపా నాయకులే కూర్చున్నారని, అవగాహన సదస్సు ఎవరికి పార్టీ నాయకులకా..?గృహాలు కోల్పోతున్న బాధితులకా..? అని ప్రశ్నించారు. బాధితుల సమస్యలను ఎమ్మెల్యే కిలారి వినకుండా ఒకరిద్దరు మాట్లాడిన దానికి కూడా సరైన సమాధానం చెప్పకుండా బెదిరించే దోరణిగా వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ఆనాడు తాము చిత్తశుద్దితో పనిచేశామన్నారు. ఈ నియోజకవర్గ ప్రజల కాళ్ళు కడిగి నెత్తిన చల్లుకున్నా ఎమ్మెల్యే రోశయ్య పాపాలకు తగిన పరిహారం చెల్లించలేరని నరేంద్ర అన్నారు. ఇటీవల సంగం డెయిరీ ముందు నిలబడి ఫోటోదిగి తమను తిడితే ఆయనకు ఏమీ రాదని, మమ్మల్ని రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. సుమారు 25ఏళ్ళ పూర్వం తన రాజకీయ ప్రయాణం సంగం డెయిరీ ఛైర్మన్ పదవితోనే ప్రారంభమైందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక అప్పటి చట్టం ప్రకారం ఆరు నెలలలోపే సంగం డెయిరీ రాజీనామా చేశానని గుర్తు చేశారు. అప్పటి నుండి సుమారు 15ఏళ్ళపాటు డెయిరీలో అడుగుపెట్టలేదన్నారు. తాను తిరిగి డెయిరీ నిబంధనల మేరకు 2010లో ఎన్నికయ్యానని గుర్తు చేశారు. అప్పటి నుండి రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. 2019 మార్కెట్ విలువ ప్రకారం లబ్దిదారులకు 2013 భూసేకరణ చట్టం నిబంధనల మేరకు రూ.8.38కోట్లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధించలేని ఎమ్మెల్యే రోశయ్య కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రోశయ్య అవాస్తవాలను పక్కన పెట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. రోశయ్యకు ధైర్యం ఉంటే 4 ఏప్రిల్ 2022న జరిగిన సమావేశం వివరాలను బహిర్గతం చేయాలని నరేంద్రకుమార్ సవాల్ విసిరారు. సమావేశంలో నాయకులు ఆకుల సాంబశివరావు, అలపర్తి చంద్రమోహన్, లక్ష్మీనారాయణచౌదరి, షేక్ బాజిసాహెబ్, బొర్రు రామారావు, ఎద్దు సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, పిన్నమనేని కోటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరరావు, బండ్లమూడి బాబూరావు, మొవ్వా వెంకటకృష్ణ, తోటకూర నరేష్, గరిగంటి సాయిబాబు, అనిశెట్టి వీరబాబు తదితరులున్నారు.

# అభివృద్ధి-సంక్షేమానికి మారుపేరు వైఎస్ కుటుంబం



**పొన్నూరు,జూలై 17,ప్రభాతవార్త:** అభివృద్ధి-సంక్షేమానికి మారుపేరు వైఎస్ కుటుంబమని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, విభజన ఆంధ్రప్రదేశ్‌లో నేడు వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి మరుపేరుగా నిలిచారని, ఇది అందరికీ తెలిసిన సత్యమేనన్నారు. టిడిపి ఎప్పుడు అధికారంలో ఉన్నా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. వైఎస్ కుటుంబం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో శాశ్వితంగా నిలిచాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలేమైనా శాశ్వితంగా ఉన్నాయా.? అని ప్రశ్నించారు. ఇక పొన్నూరు విషయానికి వస్తే కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా గెలుపొందాక ఈ నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గానికి సుమారు రూ.16వందల కోట్ల నిధులు వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ 25సంవత్సరాలలో చేయలేనంత అభివృద్ధిని ఎమ్మెల్యే కిలారి నాలుగేళ్ళలో చేసి చూపించారన్నారు. ఎమ్మెల్యే కిలారికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అక్కసుతో నరేంద్రకుమార్ ఎమ్మెల్యేపై, వైకాపా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఏన్నో ఏళ్ళుగా ఆర్టీసి డిపో ప్రాంగణంలో తట్టుగా ఉంటే ఎందుకు మెరక వేయించలేకపోయారో చెప్పాలన్నారు. అదే విధంగా ప్రయాణీకులు ఎండకు ఎండుతూ, వానకు తడూస్తూ గుంటూరు బస్టాండ్ సెంటర్‌లో బస్సుల కోసం పడిగాపులు కాస్తుంటే బస్టాండ్ ఏర్పాటు చేయాలనే ఆలోచన నరేంద్రకుమార్‌కు ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. అంటే దీన్ని బట్టే ప్రజలపై నరేంద్రకుమార్ చిత్తశుద్ధి లేదన్నది తేటతెల్లమవుతుందన్నారు. ఆటోనగర్‌ను నరేంద్రకుమార్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు.? ఎమ్మెల్యే కిలారి ఆటోనగర్ కోసం ప్రయత్నం చేస్తుంటే ఎందుకు మోకాలడ్డుతున్నారో చెప్పాలన్నారు. వీటన్నింటిని చూస్తుంటే అభివృద్ధి విషయంలో ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుస్తూనే ఉందన్నారు. 25ఏళ్ళుగా నరేంద్రకుమార్ ఎలాంటి అభివృద్ధి చేకపోవడం వల్లే 2019లో ఎమ్మెల్యేగా కిలారిని ప్రజలు ఎన్నుకొన్నారన్నారు. నిడుబ్రోలు పెద్దన్న చెరువు మురుగునీటితో నిండి దుర్గంధం వెదజల్లుతుంటే అక్కడ ఒక పార్కు నిర్మాణం చేయాలని నరేంద్రకుమార్‌కు ఎందుకు ఆలోచన రాలేదన్నారు. కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా గెలుపొందిన తొలి రోజుల్లోనే అక్కడ పార్కు ఏర్పాటుకు కృషి చేయడం ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? అని అన్నారు. ఆటోనగర్ కోసం ఎమ్మెల్యే కిలారి ప్రయత్నిస్తుంటే దేవాలయం భూములు కొట్టేసేందుకు ఎమ్మెల్యే కిలారి పథకం రచించారని దుష్ప్రచారం చేస్తున్నావా? అని ప్రశ్నించారు. దేవాలయ భూములను కొట్టేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కిలారి లేదన్నారు. ఆటోనగర్‌కు కూడా భావదేవుని పేరే పెడతారన్నారు. దేవాలయ భూములకు నరేంద్రకుమార్ లాగా వారి తండ్రి, సోదరుడు పేర్లు పెట్టమని చెప్పారు. నరేంద్రకుమార్ తమ పద్దతి మార్చుకొని అభివృద్ధికి సహకరించాలని లేని పక్షంలో ప్రజలే 2024లో కూడా బుద్ధి చెప్తారని అన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రోడ్ల విస్తరణ, చేబ్రోలు వంతెన నిర్మాణం, ఆటోనగర్‌లను సాధించి తీరుతారన్నారు. నరేంద్రకుమార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కిలారి ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నేరవేర్చుతారన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో నిర్మాణం చేసిన సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఇంకా అనేక రోడ్లు, కాలువలు ఈ విధంగా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఇవేవీ నరేంద్రకుమార్‌కు కనపడకపోవడం విచారకరమన్నారు. సమావేశంలో నాయకులు మూకిరి అనీలకుమారి, బొద్దులూరి రంగారావు, రుద్రపాటి ఆదిశేషు, షేక్ మహ్మద్(మాము), ఆరేటి మధుసూధనరావు, అంబటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వాసు, షేక్ అల్లాభక్షు, దేవరకొండ గోపి, పలగాని రమేష్, గేరా సంజీవ్ తదితరులున్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** పట్టణంలోని 11,12 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ లోక కళ్యాణిమాధవ, వైస్ ఛైర్మన్ కోటేశ్వరరావు నాయక్, 24 వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పట్టణ వైకాపా కన్వీనర్ కోఆప్షన్ సహారా మౌలాలి, 20వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల శ్రీను, 10వ వార్డు కౌన్సిలర్ పెద్దింటి చిట్టి, 9వ వార్డు కౌన్సిలర్ మోషే, 19వ వార్డు కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకుంటే అట్టి వారు దరఖాస్తు చేసుకుంటే ఆ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన వైష్ణవికి ఘనసత్కారం

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సముద్రాల వైష్ణవి కి ఘనంగా సన్మానం చేశారు. స్థానిక గవర్నమెంట్ బాలికల హైస్కూల్లో చదివి 570 మార్కులు సాధించి నూజివీడులోని ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన సందర్భంగా సోమవారం ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యుల మధ్య ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ తండ్రి సముద్రాల నరసింహారావు ఒక గుమ్మస్తాగా ఉంటూ తన పిల్లల్ని మంచి విద్య అందించేందుకు కృషి చేస్తున్నారని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గతంలో కూడా వారి కుటుంబానికి అవసరమైన ఫీజులు ఆర్యవైశ్య యువజన సంఘం ద్వారా అందించడం జరిగిందన్నారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన సందర్భంగా అవసరమైన ఫీజులు మేమే అందిస్తామని తెలియజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం వైస్ ఛైర్మన్ చిల్లంచర్ల కళ్యాణ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఎండాకాలం మొత్తం గజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టి 72 రోజుల పాటు నిర్విఘ్నంగా చేశామన్నారు.



## రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** పంట సాగుదారుల చట్టం ద్వారా రైతులకు, కౌలు రైతులకు పంట రుణాలు, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలు అందించేందుకు సీసీఆర్సీ కార్డులు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని సత్తెనపల్లి మండల వెలుగు ఏపిఎం సికా కృపావేణి అన్నారు. సోమవారం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు సత్తెనపల్లి మండల వెలుగు కార్యాలయం ధూళిపాళ్ళలో జరిగింది. ఈ సదస్సుకి డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా డిబిఆర్సి గుంటూరు పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులకు భూ యజమానులు కౌలు రైతులకు చట్టంపై అవగాహన కల్పించి ఈ నెలలో కౌలు రైతులకు వీలైన ఎక్కువ మందికి సీసీఆర్సీ కార్డులకు భూ యజమానులతో మాట్లాడి వారిని ఒప్పించి కార్డులు మంజూరు చేయుటకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రైతులు, కవులు రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



## ప్రముఖ నాయకులతో కన్నా ఆత్మీయ సమావేశం

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, క్లస్టర్ పరిధిలోని ప్రతినిధులతో సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు కీలక అంశాలపై నాయకులతో చర్చించారు. రానున్న ఎన్నికలకు సమిష్టిగా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



## ఓట్ల తొలగింపు చేర్పులకు నాయకులు, అధికారులు సహకరించండి

**పెదకూరపాడు, జూలై 17 ప్రభాతవార్త :** గ్రామాల్లో బిఎల్ఓల సహకారంతో ఓట్ల సవరణ, తొలగింపు చర్యలు, కొత్త ఓట్ల చేర్పులు చేపట్టనున్నామని తహశీల్దార్ క్షమారాణి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని అన్ని పార్టీల ముఖ్య నాయకులతో తహశీల్దార్ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్షమా రాణి మాట్లాడుతూ బిఎల్‌వోలు, బిఎల్ఏలు ఇంటింటికి వెళ్ళి మరణించిన వారి ఓట్లు పరిశీలించి కుటుంబసభ్యుల చేత డిక్లరేషన్ ఫామ్ తీసుకొని డెత్ ఓటర్లను తొలగిస్తామని తెలిపారు. ఒకే డోర్ నెంబర్ పై పదికి మించి ఓట్లు ఉంటే అట్టి ఓట్లను పరిశీలించి నిజమైన ఓటర్లను ఉంచుతామన్నారు. వంద సంవత్సరాలు పైబడిన వృద్ధుల వివరాలు సేకరించి వారి స్థితిగతులను పరిశీలిస్తామన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు తొలగించమన్నారు. మండలంలో 10 ఓట్లు వంద సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారని నియోజకవర్గంలో 30 ఓట్లు ఉన్నాయని వారు తెలిపారు. ఒకే డోర్ నెంబర్ పై పదికి మించి ఓట్లు 768 రోడ్ నెంబర్లు గల ఇళ్ళను గుర్తించామని తహశీల్దార్ తెలిపారు. వలస వెళ్ళిన ఓట్లు తొలగించబోమని తెలిపారు. రెండు చోట్ల ఓట్లు కలిగిన వారు ఒక చోట నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తహశీల్దార్ చింతాడ పద్మాదేవి, అమరావతి తహశీల్దార్ విజయశ్రీ, ముఖ్య నాయకులు ఈద సామిరెడ్డి, వడ్లమూడి అప్పారావు, సిపిఎం నాయకులు సూరిబాబు, బిజెపి నాయకులు మేకల వెంకటేశ్వరరావు, కంకణాల శివాజీ, షరీఫ్, మల్లాది విష్ణు పాల్గొన్నారు.



## విద్యార్థి హత్య కేసులో దోషులను అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గం

**క్రోసూరు, జూలై 17 ప్రభాతవార్త :** ఇటీవల రేపల్లెలో జరిగిన విద్యార్థి సజీవ దహనం కేసులో దోషులను ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని పెదకూరపాడు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గాదే సూర్యనారాయణ అన్నారు. మండలంలోని క్రోసూరులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు త్వరితగతిన విచారణను వేగవంతం చేసి దోషులను అరెస్ట్ చేసి తగిన శిక్ష పడేలా చేయాలని, బాధిత విద్యార్థి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు బాషా, పట్టణ పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, బిసి సెల్ నాయకులు వెంకటేశ్వరరావు, హనుమానురావు, ఆది శ్రీను, మంగారావు, ఎస్.సి.సెల్ పార్లమెంట్ కార్యదర్శి దుద్దుల యోహాను తదితరులు పాల్గొన్నారు.



## రైతు బజార్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

**రొంపిచర్ల, జూలై 17 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో రైతు బజార్‌లు ఏర్పాటు చేయాలని ఎంఐఎం, మాలమహానాడు నాయకులు కరిముల్లా, చంద్ర సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటాలు అధిక ధరలకు అమ్ముతున్నారని తెలియజేశారు. సబ్సిడీపై మార్కెట్ యార్డులో, రైతు బజార్‌లలో ప్రజలకు కేజీ రూ.50లకు అందించే కార్యక్రమం చేయాలన్నారు. రెండు రోజుల మాత్రమే సబ్సిడీపై రూ.50లకు ఇచ్చారని తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీకి, కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** పట్టణంలో స్కీం పేరుతో నష్టపోయినటువంటి బాధితులందరికీ రాజకీయాలకు అతీతంగా న్యాయం చేయాలని, వారికి అన్యాయం జరగకూడదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు జడ శ్రీనివాసరావు అనే వ్యక్తి స్కీం పేరుతో పలువురి వద్ద డిపాజిట్లు సేకరించి కనిపించకుండా పోయాడని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో అన్ని పార్టీలకు చెందిన వారు ముఖ్యంగా టిడిపి, వైకాపా, జనసేన పార్టీలకు చెందిన వారు సైతం ఉన్నారన్నారు. అయితే స్థానిక టిడిపి నాయకులు శ్రీనివాసరావుకు సంబంధించిన రూ.70 లక్షల ప్లాట్‌ను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారన్నారు. కేవలం రూ.లక్షన్నర మాత్రమే శ్రీనివాసరావు సదరు సుబ్బారావుకు బాకీ ఉన్నాడని తెలిపారు. అయితే దొంగ అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ల పత్రాలు సృష్టించి సదరు ప్లాట్‌ను టిడిపి నాయకుడు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. ఈ స్కీంలో ఉన్నటువంటి మిగిలిన బాధితులు సదరు ప్లాట్‌ను విక్రయించి అందరికీ న్యాయం చేయాలని టిడిపి నాయకుడు వారిపై దౌర్జన్యానికి దిగాడని తెలిపారు. గత ఆరు నెలలుగా సదరు ప్లాట్‌ను అసాంఘిక కార్యక్రమాలకు వారు వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే టిడిపి నాయకునికి మద్దతుగా ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు రంగంలోకి దిగి న్యాయం చేయాల్సిన బాధితులకు కర్రలతో అమానుష దాడికి పాల్పడ్డారని తెలిపారు. దివ్యాంగులు, మహిళలు అని చూడకుండా గాయపరిచారని తెలిపారు. తన దృష్టికి ఈ విషయం రావడంతో అధికారుల దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. పట్టణం నుండి పరారైనటువంటి జగ శ్రీనివాసరావు కుటుంబానికి, తమకు కనీసం పరిచయం కూడా లేదన్నారు. వారు తెలుగుదేశంపార్టీకి చెందినవారని తెలిపారు. టిడిపి నాయకునికి తాము ఇల్లు విక్రయించలేదని ఇప్పటికే జడ భార్గవ్ అనే వ్యక్తి వీడియో రూపంలో తెలియజేశారన్నారు. కేవలం తన స్వార్ధ రాజకీయాల కోసం బాధితులకు అండగా నిలిచిన వైకాపా నాయకులపై రాళ్ళతో దాడికి టిడిపి పాల్పడిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని సదరు ఇంటిని జడ శ్రీనివాసరావు కుటుంబసభ్యులు కోరిన విధంగా స్వాధీనం చేసుకొని బాధితులందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. టిడిపి దాడులకు సంబంధించి వీడియోలను, ఆడియోలను సాక్ష్యాలుగా జిల్లా ఎస్పీకి, కలెక్టర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## చోరీ కేసు నమోదు చేయాలని ఎస్పీకి వినతిపత్రం

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** చోరీ సంఘటనపై వినుకొండ పోలీసులు తక్షణమే కేసు నమోదు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదుదారులు ఆవుల అనంతశ్రీదేవి, మల్లికార్జునరావులు ఫిర్యాదును ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో తాము పని చేస్తున్నామని తెలిపారు. తమ అత్తగారి గ్రామమైన పెద కంచర్లకు వినుకొండ పట్టణం నుండి మే నెల 30వతేదీన వెళ్ళామన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయానికి తాము వెళ్ళి వచ్చే సమయంలో ఇంటి పనిమనిషి బంగారాన్ని చోరీ చేసిందని తెలిపారు. దీని విలువ సుమారు రూ.10 లక్షలకు పైగా ఉంటుందని తెలిపారు. ఈ సంఘటనపై ఆ రోజునే వినుకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు అనంతశ్రీదేవి, మల్లికార్జునరావులు తెలియజేశారు.

## అక్రమ కేసులు తొలగించాలని కలెక్టర్‌కు ఎమ్మార్పీయస్ వినతిపత్రం

**నరసరావుపేట టౌన్, జూలై 17 ప్రభాతవార్త :** ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులపై కర్నూలు జిల్లాలో అక్రమంగా పెట్టిన కేసులను తొలగించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో అక్రమ కేసులపై వినతిపత్రాలు అందించడం జరుగుతుందన్నారు. అక్కడి ఎమ్మెల్యే తన అనుచరులతో ఎమ్మార్పీయస్ నాయకులను వేధిస్తున్నారని తెలిపారు. పోలీసులు ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు ఈ కేసులు నమోదు చేశారని తెలిపారు. ఎమ్మార్పీయస్ నాయకులు రమేష్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో సదరు ఎమ్మెల్యేను ఓడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, శేషు, ఏసమ్మ, సామేలు తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.లక్షా 116లు విరాళం

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణానికి రూ.లక్షా 116లను త్రికోటేశ్వర కన్‌స్ట్రక్షన్స్ ప్రొప్రయిటర్ మట్లా లింగారెడ్డి - గౌతమి దంపతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దాతలు లింగారెడ్డి దంపతులను అభినందించారు. ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ దేవస్థాన పునర్ నిర్మాణానికి విరాళాలు అందించే దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉందని తెలియజేశారు.



## ఎన్ఇసి కళాశాలలో సినీ తారల సందడి

**నకరికల్లు, జూలై 17 ప్రభాతవార్త :** స్థానిక ఎన్ఇసి కళాశాలలో హర్ మూవీ సినిమా సోమవారం సందడి చేసింది. ఈ సినిమా జూలై 21న రిలీజ్ అవుతుందని కథానాయిక రూహానిశర్మ తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యలను అభ్యసించి జీవితంలో అద్భుతంగా రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. డైరెక్టర్ ఎస్.శ్రీధర్, సంజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్ర బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్ స్వాగతం పలికారు. కళాశాల తరపున వారిని సత్కరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ చక్రవర్తి, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పలపాడులో జలజీవన్ మిషన్ సదస్సు

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ సదస్సును సోమవారం నిర్వహించారు. సర్పంచ్ వడ్డే మాలాశ్రీ, వడ్డే వీరాంజనేయులు, దేశింగరావు, పంచాయితీ సెక్రటరీ సతీష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సయ్యద్ జానీబాషా, కోఆర్డినేటర్ లక్ష్మణ్, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, బాబూరావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ అందించేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జలజీవన్ మిషన్ పనులను స్వయం సహాయక బృందాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రతి గ్రామానికి, ఇంటికి అమలు చేస్తున్నట్లు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, జులై17, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 17వ వార్డు పరిధిలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు తెలియజేశారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులందరికీ పథకాలు ఇస్తున్నామని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.



## అందుగుల కొత్తపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

**వినుకొండ, జులై17, ప్రభాతవార్త:**

మండలంలోని అందుగుల కొత్తపాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. 11 రకాల సర్టిఫికెట్లు ఎటువంటి సర్వీసు ఛార్జీలు లేకుండా ఉచితంగా ప్రజలకు అందజేస్తున్నామని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బియ్యం,కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

**వినుకొండ, జులై17, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదలకు తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు వంటి నిత్యవసరాలు అందించేందుకు డాల్ మిల్ అసోసియేషన్, రైస్ మిల్లు అసోసియేషన్ సహకారంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వం పేదల మంచిని, సంక్షేమాన్ని కోరుతుంది

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** పేదల మంచిని, సంక్షేమాన్ని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కోరుకుంటుందని, ఇందుకొరకే పేదలకు నేరుగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 8వ వార్డు పరిధిలోని ఇస్లాంపేటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దరఖాస్తుదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వార్డు పరిధిలో రూ.7.78 కోట్లతో సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.1.44 కోట్లతో సి.సి.రోడ్లు, డ్రైయినేజీలు, కల్వర్టులు నిర్మించామన్నారు. వార్డులో 390 మందికి ఇళ్ళ పట్టాలను మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పైసా ఖర్చు లేకుండా 11 రకాల సర్టిఫికెట్లను నేరుగా దరఖాస్తుదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దరఖాస్తు చేసుకున్న కొన్ని గంటల్లోనే అర్జీలను పరిశీలించి అర్హత కలిగిన వారికి ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దాసరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వాగ్దేవి విద్యార్థులకు బ్యాంక్ ఉద్యోగాలు

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** ఐసిఐసిఐ బ్యాంక్‌లో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. వివరాలను కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, మద్దుల కోటేశ్వరరావు, ఎస్.సురేష్‌బాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఐసిఐసిఐ బ్యాంక్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో కళాశాలకు చెందిన 38 మంది విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం ఎంతో సంతోషంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో తమ అధ్యాపకులు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణను డిగ్రీ చదువుతో పాటు అందిస్తున్నారని తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఏడాదికి ట్రైనింగ్ తర్వాత రూ.3.20 లక్షలు వార్షిక వేతనం ఉంటుందన్నారు. భవిష్యత్తులోనూ తమ విద్యార్థులు ఆయా విభాగాలలో ఉద్యోగాలు సాధిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ బస్సు యాత్ర

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ బస్సు యాత్ర చేస్తుందని పార్టీ నాయకులు మారుతీవరప్రసాద్, జంగాల అజయ్‌కుమార్‌లు అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. దేశ ప్రజానీకం అప్పుల్లో ఉండటానికి బిజెపి విధానాలే కారణమన్నారు. కార్మికులు, ప్రజలు దేశాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటం చేయడం వలన ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. ఆగస్టు 16వతేదీ నుండి సెప్టెంబర్ 6 వరకు నిర్వహించే బస్సుయాత్రకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నాయకత్వం వహిస్తారని తెలిపారు. బస్సుయాత్ర పల్నాడు జిల్లాకు ఆగస్టు 25వ తేదీన చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ, ఆర్డీవో కార్యాలయ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతాయని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్.హుస్సేన్, కాసా రాంబాబు, బాబూరావు, రాము, రామకృష్ణ, సత్యనారాయణ, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, అంజిరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అధికారులు కాపాడాలి : టిడిపి

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు ఆయన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో 144 సెక్షన్ విధించే పరిస్థితి రావడం ప్రభుత్వ పాలనకు అద్దం పడుతుందన్నారు. నియోజకవర్గంలో అల్లర్లు, ఘర్షణలు కేవలం వైకాపా పార్టీ వైఖరి వలనే జరుగుతున్నాయన్నారు. గడిచిన నాలుగేళ్ళలో ఆ పార్టీ చేసిన అవినీతిని బయట పెడుతున్నామనే అక్కసుతోనే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టణంలో ఇటీవల ఐపీ దాఖలు చేసిన జడ శ్రీనివాసరావుకు వైకాపా నాయకుల సహకారం ఉందన్నారు. వైకాపా నాయకులు రెచ్చగొట్టి దాడులు చేయించారన్నారు. తమ పార్టీకి చెందిన బంగారం, విజయ్, సుబ్బారెడ్డి, మాబు తదితరులకు గాయాలైనట్లు తెలిపారు. ఘర్షణను నివారించాల్సిన వారు ఘర్షణను రెచ్చగొట్టి సమాషా చూడటం శోచనీయమన్నారు. ఘర్షణకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భూ ఆక్రమణలను ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. తమను బెదిరించి భయపెట్టాలంటే అది కుదరదని స్పష్టం చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు కొట్టా కిరణ్, కడియాల రమేష్ పాల్గొన్నారు.



# ఓవర్‌హెడ్ ట్యాంకు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు యాదవ్



**మాచర్ల, జూలై 17 ప్రభాతవార్త:** బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి మాచర్ల పట్టణానికి తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని నెహ్రూనగర్‌లో 10 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకు పనులను సోమవారం నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన ఐదు నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగడం లేదన్నారు. ట్యాంకు నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. ఆయన వెంట బీజేపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్నాం

## ఎంపీపీ శారదా శ్రీనివాసరెడ్డి




**కారంపూడి, జూలై 17 ప్రభాతవార్త:** అవినీతి, అక్రమాలకు తావులేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యాన పారదర్శక పాలన అందిస్తున్నామని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామం సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామస్తుల నుంచి సుమారు 710 అర్జీలు అందగా వాటిని అధికారులు పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించారు. అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శారదా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు టీడీపీ కార్యకర్తలే లబ్ధిపొందారని, నేడు వైసీపీ పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇరికిదిండ్ల రమణ, కొండలు, మాజీ సర్పంచ్ రామిదేని లక్ష్మీ ఆంజనేయులు, మండల సచివాలయాల కన్వీనర్లు అల్లు వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య, ఎంపీటీసీ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, వీఆర్వో కోటేశ్వరరావు, కార్యదర్శి కసిన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ సేవాదళ్ అధ్యక్షుడు రామారావుకు నంది అవార్డు ప్రధానం



**కారంపూడి, జూలై 17 ప్రభాతవార్త:** వాసవీ సేవాదళ్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బవిరిశెట్టి రామారావుకు జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యాన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బంగారు నంది అవార్డును వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వీఆర్ శ్రీనివాసరాజు సోమవారం అందజేశారు. సమాజంలో సేవా కార్యక్రమాలు, ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని తెలియజేసినందుకు అవార్డును అందజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీజీఎస్ చైర్మన్ కోదండరాం, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్, హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ నేషనల్ చైర్మన్ ఎం లైన్‌బాబు, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ ఎం ఉపేంద్ర, డీఆర్‌డీఏ అధికారి శ్రీనివాస్ తదితరులు రామారావును అభినందించారు. వాసవీ సేవాదళ్, మహిళా విభాగం ఆధ్వర్యాన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డులు అందజేశారని రామారావు విలేకరులకు తెలిపారు.

# ఆదినారాయణ వర్ధంతిని విజయవంతం చేయాలి



**కారంపూడి, జూలై 17 ప్రభాతవార్త:** సీపీఐ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎం ఆదినారాయణ 18వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రమైన కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలో మంగళవారం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా సోమవారం తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు అదిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తదితర నేతలు హాజరవుతారని తెలిపారు.

# ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా జె.వెంకట్రావు

**విజయపురిసౌత్, జూలై 17 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జూటూ వెంకట్రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం విజయపురిసౌత్‌లోని అటవీ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షించటం మనందరి బాధ్యత అని అన్నారు. అలాగే అడవులలో ఉన్న వన్యప్రాణులను కూడా కాపాడుకోవాలని, అక్రమంగా ఎవరూ అటవీశాఖ భూములను ఆక్రమణ చేయరాదన్నారు. అలా చేసిన వారిపై చట్టపరమైన కఠినశిక్షలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అనీల్‌కుమార్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసమే జగనన్న సురక్షా

**దుర్గి, జులై 17, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం కోసమే జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రతిష్టాత్మకంగా దుర్గిమండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా సోమవారం ముటుకూరు సచివాలయ-1లో గ్రామ సభ జరిగింది. సరైన ధృవ పత్రాలు లేక సంక్షేమ పథకాలు పొందనివారికి జగనన్న సురక్షా ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటం కోసమే ప్రభుత్వం జగనన్న సురక్షా క్యాక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల ధృవపత్రాలను అందచేశారు. వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న కంది విత్తనాల ప్యాకెట్లను అందచేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సమతావాణి, తహశీల్దారు రమేష్‌కుమార్, ఎపివో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపిటిసి సభ్యులు పసుపులేటి వెంకట్రామయ్య, తోటకూర నాగేశ్వరరావు, పుట్టా మారుతిశివ ప్రసాద్, కొల్లి హనుమయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జగనన్న గోరుముద్దపై ఆకస్మిక తనిఖీ

**విజయపురిసౌత్, జూలై 17 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ మాచర్ల మండలంలోని నాగులవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, విజయపురిసౌత్ నందు గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల నందు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి నాగయ్యలు పరిశీలించారు. అనంతరం పిల్లలకు సంబంధించిన ఆహారపు అలవాట్లు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను తనిఖీ చేశారు. పిల్లలకు ఇచ్చే మెనూను పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందికి సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా జగన్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడంతో పాటు విద్యార్థుల్లో సామర్థ్యం మెరుగుపరిచి, డ్రాపౌట్స్‌ను తగ్గించేందుకు మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం, జాన్సన్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని, ప్రమోద్, పి.డి.లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# కనపర్రులో జగనన్న సురక్ష పథకం



**నాదెండ్ల, జులై17, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో సోమవారం నిర్వహించిన సభలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా అర్జిదారులందరికి పత్రాలను నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, తహసిల్దార్ ఎవి రమణ, ఎంపిపి తలతోటి రాణి, ఎంపిడిఓ షేక్ జాకీర్ హుస్సేన్‌లు పత్రాలను అందచేశారు.

# 28వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**చిలకలూరిపేటటౌన్, జులై17, ప్రభాతవార్త:** పట్టణంలోని 28వ వార్డులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు రూ 20లక్షల రూపాయిలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైయిన్‌లకు సోమవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, వార్డు కౌన్సిలర్ ఎం బాజీమున్నీసాలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈ జ్యోతి, వార్డు నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాపు జెఎసి వైస్ చైర్మన్‌గా గోవిందు శంకర శ్రీనివాసన్



**చిలకలూరిపేటటౌన్, జులై17, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవిందు శంకర్ శ్రీనివాసన్‌ను రాష్ట్ర కాపు జెఎసి వైస్ చైర్మన్‌గా నియమిస్తూ జెఎసి చైర్మన్ అమ్మ శ్రీనివాస నాయుడు నియామక ఉత్తర్వులు పంపించారు. గోవిందు శంకర్ శ్రీనివాస్ ఈ పదవిలో నియామకం పట్ల కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ (చిన కాపు), కాపు సంఘం నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గోవిందు గణపతి, లీలా కిషోర్, చౌదరపు రామారావు, బసెల వెంకటేశ్వర్లు, బసెల ఆదిత్య, ఉయ్యూరు నరసింహారావు తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించుటకే జగనన్న సురక్ష కార్యక్రమం

**యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త :** కార్యాలయాల చుట్టూ తిరగకుండా మీ గ్రామ పరిధిలోనే ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పది రకాల సర్టిఫికెట్స్ అందజేయుట జరుగుతుందని, సమస్యలను సత్వర పరిష్కరించుటకే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశ పెట్టారని కావున ప్రజలు ఈ అవకాశాలని అందిపుచ్చుకొని సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని సచివాలయం ఒకటిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యక్రమంలో అమె పాల్గొని ప్రసంగించారు. అర్‌బికెల ద్వారా రైతులు తమ పంటల చుట్టూ మరియు గట్లు మీద అంతర పంటగా వేసుకొనేందుకు వీలుగా రైతులకు ఉచితంగా కంది విత్తనాలను అందజేస్తున్న సందర్భంగా కార్యక్రమంలో రైతులకు ఉచిత కంది విత్తనాలను అందజేసారు. అనంతరం తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు వివరిస్తూ గ్రామాల వారీగా నిర్దేశించిన తేదీలలో నిర్వహించే సమావేశాలలో అర్జీ అందిన వెంటనే సంబంధిత సర్టిఫికెటు స్‌ను అందజేయటం జరుగుతుందని ప్రజలు విచ్చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో వై హనుమారెడ్డి, ఎమ్ఇవో ఎమ్ నాగరత్నమ్, ఇవోపిఅర్‌డి వరూధిని, మండల కోఆర్డినేటర్ రాచమంటి చింతారావు, గ్రామ సర్పంచ్ కారుచోల హేమ, పిఎస్ శశికళ, ఎంపీటీసి కీర్తి అరుణ్‌కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటి నాయకుడు భాషా మృతికి పలువురు సంతాపం



షేక్ మొహిద్దీన్ భాషా(ఫైల్‌ఫోటో)

**యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన వైసిపి ముస్లిం మైనారిటి నాయకుడు షేక్ మొహిద్దీన్ భాషా అదివారం రాత్రి మృతి చెందారు. భాషా బార్య గ్రామ యానిమేటర్‌గా విధులు నిర్వహించుతుంది. అదివారం రాత్రి చాతీలో నోప్పి రావటంతో అతనిని స్దానిక వైద్యశాలకు తరలించగా అక్కడ పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించుతున్న సమయంలో మార్గ మధ్యలోనే మృతి చెందటం జరిగిందని తెలుపుతున్నారు. వైసిపి పార్టీలో చురుకుగా కార్యక్రమాలలో పాల్గొనే వ్యక్తి అకస్మాత్తుగా గుండె పోటు కారణంగా మృతి చెందటంతో మిత్రులు, బంధువులు జీర్ణించుకోలేక పోతున్నారు. భాషా మృతి విషయాన్ని తెలుసుకున్న నియోజక వర్గ నాయకులు విడదల గోపినాధ్ సోమవారం భాషా పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి భాషాకు నివాళులు అర్పించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త :**

మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకు చెందిన బత్తుల ఏబు(45) చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఏబు భార్య బత్తుల విజయమ్మ ఇచ్చిన ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం పొలం పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉన్నారని, భూమి దున్నుటకు తిమ్మాపురం గ్రామానికి చెందిన కట్టా వీరయ్య అను అతను మేనల్లుడని, పొలం దున్నుటకు ఎనమదల గ్రామం నుండి ట్రాక్టర్ తీసుకొని వచ్చి అదివారం భూమి దున్ని తిరిగి వస్తున్న తరుణంలో నక్కవాగు వద్దకు వచ్చేసరికి అతివేగం కారణంగా ట్రాక్టర్ అదుపుతప్పి పడిపోవటం జరిగిందని, ట్రాక్టర్‌పై కూర్చొని ఉన్న భర్త ఏబు, కత్తి బూసిబాబు, ట్రాక్టర్ నడుపుతున్న కట్టా వీరయ్య ముగ్గురూ పడిపోవటం జరిగిందని, ముగ్గురికి రక్త గాయాలు అయ్యాయని కత్తి బూసిబాబు ఫోన్ ద్వారా తెలపగా వెంటనే నా కుమారుడితో కలసి స్దానిక వైద్య శాలకు తరలించి తదుపరి మెరుగైన వైద్యం నిమిత్తం కెఎమ్‌సీకి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ భర్త మృతి చెందటం జరిగిందని తెలిపారు. బత్తుల విజయమ్మ ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసునమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని ఎస్సై పి రాంబాబు తెలిపారు.

# హంతకులకు కొమ్ము కాస్తున్న వైకాపా ప్రభుత్వం

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :**

రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం గ్రామంలో హత్యకు గురైన కుటుంబానికి న్యాయం చేసేది ఎప్పుడని, హంతకులకు ఇప్పటి వరకు శిక్ష పడకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వమే అడ్డుకుంటుందని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా చంద్రబాబు బాధ్యతగల వ్యక్తిగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆ కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించి మృతుడి సోదరుని ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్‌లో చేర్పించారని, మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆయన అనుచర వర్గం బాధితులపై విమర్శలు చేసి వారి వక్రబుద్ధిని బయటపెట్టుకున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వాల్సింది పోయి నిందితులకు వంత పాడుతూ బిడ్డను కోల్పోయిన ఆ కుటుంబాన్ని మరింత క్షోభకు గురి చేస్తున్నారన్నారు. బిసిలకు అండగా ఉంటున్నామని చెప్పుకునే



జగన్‌రెడ్డి నాలుగేళ్ళుగా బిసిలపై ఎన్నో దురాగతాలు చోటు చేసుకుంటున్న నోరెత్తి మాట్లాడింది లేదన్నారు. అమర్‌నాథ్ హత్య ఉదంతం జరిగి నెల రోజులు కావస్తున్నా నిందితుడు అదే సమయంలో దొరికినా వారికి శిక్ష పడకపోవడం వెనుక అధికార పార్టీ నాయకులు ప్రోద్భలం ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఫాస్టు ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. వారం రోజుల్లోగా ఈ అంశంపై ప్రభుత్వం సక్రమంగా స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో బిసిలను సంఘటిత పరుస్తూ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గిరిగణేష్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జొన్నాదుల మహేష్ ప్రభత్వ విధానాలను దుయ్యబడుతూ తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, పణిదపు దుర్గ, కావేటి వేణు, మునిపల్లె వెంకట దుర్గాప్రసాద్, యం.వెంకటేశ్వరరావు, నారాయణ, వేణువర్ధన్, బాలాజీ, సాయి, ముఖేష్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, కొర్రపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్లలో రూ31లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభం



**నాదెండ్ల, జులై17, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల ఎస్‌సి కాలనీ (రాజీవ్‌కాలనీ)లో రూ31 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సోమవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి విడదల రజిని పాల్గొని గత 4.3 సంవత్సరాల కాలంలో జగనన్న చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా కాలనీలో ఈ కాలంలో ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధి ముద్రించిన బుక్‌లెట్స్‌ను ప్రతి ఇంటి యజమానికి మంత్రి స్వయంగా అందచేసి రానున్న కాలంలో ఇన్ని పథకాల ద్వారా సహాయ సహకారాలు అందించిన జగనన్నకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిపి తలతోటి రాణి, వైసిపి నాయకులు విడదల గోపి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, మండల వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# 10వ వార్డులో మహాశక్తి ప్రచార కార్యక్రమం



**చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో మహాశక్తి పై ప్రచారం కలి ్పంచేదానిలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం పట్టణంలోని 10వ వార్డులో సోమవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దిన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశక్తి గురించి పార్టీ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కమాల్‌భాష, ఎస్‌కె రసూల్, అమరా రమాదేవి, షేక్ హనీఫా, అమీర్‌అంజా, కల్లి వీరారెడ్డి, సుహాసిని, బెజ్జం సుజాత, సయ్యద్ హుస్సేన్, షేక్ నాగూల్‌మీరా, అమరా మణి, షేక్ సాధిక్, మహ్మద్, యాసిన్, బాజీ, ఇస్మాయిల్, రాష్ట్ర మహిళా టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, మహిళా నాయకులు కూనల ప్రమీల, రాయని హరిత, పోపూరి లక్ష్మి, అద్దంకి అనితాబాయి, రాయి పద్మ, మిద్దెల వనిత, స్వాతీబాయి, శ్రీదేవి, వీరకుమారి, కంచర్ల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నక్యాంటిన్ ద్వారా అన్నదానం



**చిలకలూరిపేట, జులై 17, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు అన్న క్యాంటిన్ల ద్వారా గడియారస్తంభం సెంటర్, నరసరావుపేట సెంటర్ వద్ద సోమవారం 45వరోజు 925మందికి భోజనవసతి కల్పించారు. ఈ అన్నక్యాంటిన్ల వద్ద పేదలకు భోజనం అందించేందుకు టిడిపి నాయకులు మస్తాన్‌వలి, ఉదయ్‌శంకర్‌సింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# ఫేస్‌బుక్‌లో తాను మరణించినట్లు పోస్ట్ పెట్టిన వారిపై పోలీసులకు పిర్యాదు



**చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త:** ఫేస్‌బుక్‌లో తాను మరణించినట్లు పోస్టులు పెట్టిన వారిపై టిడిపి నాయకుడు అబ్దుల్‌భాష పార్టీ నాయకులతో కలసి సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో పట్టణ ఎస్ఐ మోహన్‌కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్‌భాష, మాట్లాడుతూ చిలకలూరిపేట రాజకీయాలు అనే ఫేస్‌బుక్ పేజి స్దానిక వైసిపి సోషల్‌మీడియా ఐటి విభాగం వారు అనుభందంగా నిర్వహిస్తున్నారని, ఆ ఫేస్‌బుక్ పేజీలో ఆదివారం తెల్లవారుఝామున బోయపాలెం వద్ద జరిగిన రోడ్డ యాక్సిడెంట్‌లో తాను చనిపోయినట్లు పెట్టారని దానిని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారని పిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగువారు ఆందోళన చెంది మానసిక క్షోభకు గురి అయ్యారని పిర్యాదులో తెలిపారు. పార్టీలోని తన మిత్రుల ఫేస్‌బుక్ పేజీలో అలా ఎందుకు పెట్టవలసి వచ్చిందని కామెంట్ పెట్టడంతో పెట్టిన ప్రతి ఒక్కరిపై పైశాచికంగా చేతితో రాయలేని భాషతో నోటితో చెప్పలేని విధంగా, ఇంట్లో ఉండే మహిళల గురించి అనుచితమైన వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. బుక్ ఎవరితో తనకు తెలుసునని పూర్తి ఆధారలు ఉన్నాయని, దామిశెట్టి రామకోటేశ్వరరావు అనే పేరుతో ఉన్న ఫేస్‌బుక్‌లో కామెంట్ పెట్టారని పిర్యాదులో పేర్కొన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అబ్దుల్ భాష, టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, జంగా వినాయకరావు, షేక్ జానీభాష, ఎస్ ఎం కమాల్‌భాష, మద్దుమాల రవి, షేక్ అజారుద్దిన్, అబ్దుల్ రజాక్, వజ్జా సింగయ్య, ఖాజా మొహిద్దిన్, పిల్లి కోటేశ్వరరావు, షేక్ జాకీర్ హుసేన్, బాలాజీ సింగ్, వంకాయలపాటి జానీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి స్మార్ట్ ఫోన్ అందచేత

**చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెజె ఆసుపత్రిలో సోమవారం జరిగిన సేవా కార్యక్రమంలో భాగంగా ఇంటర్ చదువుతున్న కార్తీక్ అనే విద్యార్థికి రూ 50వేలు విలువచేసే స్మార్ట్ ఫోన్‌ను సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అందచేశారు. అదేవిధంగా 6వ తరగతి చదువుతున్న విద్యార్థి జోసఫ్‌కు స్కూల్ ఫీజు, పుస్తకాలు అందచేశారు. మరో ఇద్దరు మణికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేశారు. మరోకరు మస్తాన్ అనే వ్యక్తికి మిక్సీని అందచేశారు. వీటిని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జయమ్మ, కరణం విజయలక్ష్మిల ఆర్థిక సహకారంతో అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ సంస్థ డైరక్టర్లు ఎండి కరీమా, కోలా విజయలక్ష్మి, డాక్టర్ ప్రపుల్లా దేవి, సిహెచ్ నిర్మల, ఎన్ ఇందిర, పి రమాదేవి, సుమిత్ర, సంధ్య, ఎండి యూసఫ్ ఆలీ, కందిమళ్ల నారాయణమూర్తి పాల్గొన్నారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొలిమి కార్మికుడికి ఆర్థిక సహాయం



**చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త:** పట్టణంలోని 9వ వార్డులో బంగారుకొలిమి వద్ద పనిచేసే కార్మికుడు ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయాలు అయ్యాయి. కాగా గాయపడిన ఆ కార్మికుడు జుంజు చిన్నికి సోమవారం ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ10వేలు ఆర్థిక సహాయాన్ని టిడిపి నాయకుడు రాయి పద్మ, ఒంటిపులి వెంకట్, సాంబశివరావు, సుబ్బారావు, ఫ్రాన్సిస్, కేశనపల్లి రమేష్, నాగరాజు, అడపారాజు, వేల్పూరి బాబు, దాసరి బాబు, పొనూరి మహేష్‌లు అందచేశారు.

# కార్మికులకు ఉచిత భోజన సదుపాయం



**చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో పట్టణంలోని రెండు అన్న క్యాంటిన్లలలో సోమవారం కార్మికులకు, పేదలకు, యాచకులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. కళామందిర్ సెంటర్, రైతుబజార్‌కు ఎదురుగా ఉన్న ఈ రెండు అన్న క్యాంటిన్లలో ఫౌండేషన్ సభ్యులు కాటా శ్రీధర్, టి మార్తయ్య, షేక్ అబ్దుల్ మజీద్, చుండి సురేష్, కె వసంత్‌లు పేదలకు భోజనాలను అందించారు.

# స్పందన.....కు 135 అర్జీలు

**బాపట్ల.జులై17,ప్రభాతవార్త :**
జగనన్నకు చెబుదాం అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ఆర్జీలు తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

జగనన్నకు చెబుదాం పోర్టర్‌లో 270 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. వాటన్నింటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. పునరావృతం అయ్యే అర్జీలు పరిష్కారం కోసం ప్రతి వారం అన్ని స్థాయిలలోని అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించాలని డిఆర్‌వోను అదేశించారు.ఈ అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీలను నాణ్యతా ప్రమానాలతో పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదుఅ య్యే అర్జీలు పునరావృతం అయితే సంబందిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. పంచాయితి శాఖలో 8,రెవిన్యూలో 8,వ్యవసాయశాఖలో 6,విద్యుత్‌శాఖలో 3 అర్జీలు పెండ్డింగ్‌లో ఉన్నాయన్నారు. అద్దంకి మండలం కింద 4 అర్జీలు పెండ్డింగ్‌లో ఉండగా గృహనిర్మాణశాఖలో 8,మిగిలిన వివిద శాఖల్లో పెడ్డింగ్‌లో ఉన్న అర్జీలపై ఆయన అరా తీసారు. అభివృద్ధి జగనన్న సురక్ష కార్యక్రమాల పై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు.మండల ప్రత్యేక అధికారులతో ప్రతి శుక్రవారం సమీక్ష ఉంటుందన్నారు. అదికారులు విదిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ,పరిశీలనలో గురి ్తంచిన లోపాలపై నివేదిక ఇవ్వాలన్నారు. పక్కా గృహాల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థుల ప్రత్యేక అవసరాలపై ఈ నెల 17 నుంచి 27వ తేది వరకు నిర్వహిస్తున్న సర్వేను అధికారులు పరిశీలించాలన్నారు. ప్రతి నెల అన్ని నియోజకవర్గాల్లో ఉద్యోగ మేలా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాది కల్పించాలన్నారు. జిల్లాలో 1లక్ష మొక్కలు నాటడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్పందనలో మొత్తం 135 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులు రీఓపెన్ అయితే విభాగాధిపతులే పరిష్కరించాలి

-నగర కమీషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు నగరపాలక సంస్థ, జూలై 17, ప్రభాతవార్త :**
జగనన్నకు చెబుదాం,స్పందనకు అందే ఫిర్యాదులు రీ ఓపెన్ అయితే విభాగాదిపతులే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.సోమవారం నగర పాలక



సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి జగనన్నకు చెబుదాం కు అందే ఫిర్యాదుల పరిష్కారం పట్ల నేరుగా రాష్ట్రస్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని,ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలన్నారు.ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్ ్సమెంట్‌ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలని విభాగాల వారీగా జగనన్నకు చెబుదాం అర్జిలపై ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు.స్పందన ఆర్జీల అప్‌డేట్ ్సని ప్రత్యేకంగా విభాగాధిపతులతో ఏర్పాటుచేసిన గ్రూప్‌ల్లో పోస్టు చేసి ,పరిష్కారాలపై సమీక్షా చేయాలని అదనపు కమీషనర్‌ను ఆదేశించారు.ప్రతి రోజు మధ్యాహ్నం 3నుండి 5గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు.సోమ వారం నిర్వహించిన స్పందనలో 46ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 19, ఇంజనీరింగ్ విభాగానికి 10, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 7, ఉపాసెల్ విభాగానికి 3ఫిర్యాదులు అందాయని,ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ రోజా,డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు,సిహెచ్ శ్రీనివాస్,టి.వెంకట కృష్ణయ్య,రవీంద్ర,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,బయాలజిస్టు మధుసూదన్,మేనేజర్ శివన్నారాయణ,ఉపా సెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు,ఏసిపీలు,ఈఈలు, ఎస్ఎస్‌లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం జరగాలి

**గుంటూరు క్రైమ్, జూలై 17, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం పోలీస్ కార్యాలయ ఆవరణలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఆదేశాలతో జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు,డిసిఆర్‌పిడి ఎస్పీ శ్రీనివాసరావు,ట్రాఫిక్ డిఎస్పీ బాల సుందర్ నిర్వహించి జిల్లాలోని పలు ప్రాంతాలు నుండి వచ్చిన ప్రజలకు సంబంధించిన అర్జిదారులను,పిటీషన్లు స్వయంగా



స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివశించే ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా అడిషనల్ ఎస్పీ అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోనో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని,స్పందన ఫిర్యాదులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.స్పందన కార య్రక్రమంలో జిల్లా నలుమూలల నుండి పోలీసు కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను అడిషనల్ క్రైమ్ ఎ స్పీ క్షుణ్ణంగా విని ప్రతి పిటీషనర్‌తో స్వయంగా మాట్లాడి,వారి సమస్యను అడిగి తెలుసుకొని వారి ముందే సంబంధిత స్టేషన్ అధికారి కి ఫోన్ చేసి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్పందన కార్యక్రమంలో ఎక్కువగా ఆస్తి వివాదాలు,కుటుంబ కలహాలు,అదనపు కట ్నం కోసం భర్త,అత్తారించి వేదింపులు,ఉద్యోగ మోసాలు,భూవివాదాలు,ఆర్థిక మోసాలు,సైబర్‌నేరాలు సమస్యలతో ఎస్పీ కార్యాలయానికి వచ్చారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ వి.శ్రీనివాసరావు,డిసిఆర్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు,ట్రాఫిక్ డిఎస్పీ బాలసుందర్,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# యార్డుకు 37వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జూలై 17, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డు కు వివిధ ప్రదేశాల నుంచి 37,050 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 34,864 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,284 బస్తాల మిర్చి నిల్వఉంది .కామన్ వెరైటీ 334 రకం రూ.11,500నుంచి 23,000 వరకు,ఐదవ నంబర్ రకం రూ.13,000నుంచి 22,000 వరకు, 273 నంబర్ రకం రూ.21,300 నుంచి రూ.21,300 వరకు, 341 నంబర్ రకం రూ.11,500 నుంచి 21,000 వరకు, తేజ రకం రూ.10,500నుంచి రూ.24, 500వరకు, బాడిగి రూ.14,500 నుంచి 25,500వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

# ఆషాడ మాసం ముగింపుగా బాలాత్రిపుర సుందరి దేవికి లక్ష పుష్పార్చన

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :** స్థానిక చినరావూరులోని వేంచేసియున్న గంగాబాల త్రిపురసుందరి సమేత సోమేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆషాడ మాసం ముగింపు సందర్భంగా మాసశివరాత్రి శుభగడియల్లో అమ్మవారికి సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మహంకాళి శ్రీనివాసశాస్త్రి, ఈశ్వరభరద్వాజ్‌శర్మల ఆధ్వర్యంలో మల్లెలు, కనకాంబ్రాలు, వివిధ రకాల పుష్పాలతో లోక కళ్యాణార్థం సర్వజనహితం కోరుతూ పుష్పార్చాన పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చన అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# వివిఐటిలో హర్ చాప్టర్1 చిత్రబృందం సదండి

**పెదకాకాని, జూలై17,ప్రభాతవార్త:**



చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయిన నటి రుహాణీశర్మ ప్రధానపాత్రలో డబల్అఫ్ మీడియా సమర్పణలో శ్రీధర్ స్వర్గవ్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ ధిల్లర్ మూవి హర్ ఛాప్టర్1 ఈచిత్రం జులై21వ తేరిఖున విడుదల కానున్న నేపధ్యంలో చిత్రప్రఛారంలో భాగంగా చిత్రబృందం వివిఐటి కళాశాలను సందర్శించింది.ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చిత్రం అధ్యంతం అకట్టుకుంటుందనీ మెదటిసీన్ నుండి చివరిసీన్ వరకూ అస్తకితో అలరిస్తుందని తెలిపారు,హీరోయిన్ రుహాణీశర్మ మాట్లాడుతూ వాస్తవికతకు దగ్గరగా ఈచిత్రన్ని రూపొందించారని,అందరికీ నచ్చే విధంగా ఈ చిత్రం ఉంటుందని తెలిపారు,ఈ సందర్భంగా చిత్రబృందంతో కలపి విద్యార్థులు నృత్యలు,గీతాలు,సెల్ఫీలతో సందడి చేశారు.

# ఓటర్ల జాబితాల ప్రక్షాళనలో పౌరులపాత్ర తప్పనిసరి

**గుంటూరు కల్చరల్, జూలై 17, ప్రభాతవార్త :**
ప్రజాస్వామ్యానికి ప్రాణప్రధమైన ఎన్నికలకు మూలాధారమైన ఓటర్ల జాబితాల ప్రక్షాళనలో పార్టీల ప్రతినిధులతో పాటు పౌరుల



పాత్ర కూడా తప్పనిసరి అని అవగాహన సంస్థ సభ్యులు సమావేశంలో పాల్గొన్న వక్ ్తలు అభిప్రాయపడ్డారు.సా ్థనిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఓటర్ల జాబితాలు-ప్రజలు,పార్టీల పాత్ర అన్న అంశంపై సమావేశం జరిగింది .సమావేశంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2024లో భాగంగా ఈనెల 21నుంచి ఆగస్టు 21వరకు నెలరోజుల పాటు బూత్‌స్థాయి అధికారులతో ఎన్నికల సంఘం ఇంటింటి తనిఖీలు నిర్వహించనుందని ఆ కార్యక్రమాన్ని పార్ట్ ీల ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అవగాహన సంస్థ సక్రమ ఓటర్ల జాబితాలు రూపొందించేలా కృషి ప్రారంభించనుందన్నారు.సమావేశంలో సంస్థ సభ్యులు ప్రసాద్,సుబ్బారెడ్డి,తదితరులు ప్రసంగించారు.

# దళిత బహుజనులు సంఘటితం కావాలి

**గుంటూరు కల్చరల్, జూలై 17, ప్రభాతవార్త :**
నానాటికి దళితులు గిరిజనులు బిసీలు అన్ని రంగాల్లో అణచివేతకు గురికాబడుతున్నారని దళిత బహుజనులు సంఘటిత శక్తులుగా ఎదగాల్సిన అవసరం ఉందని బహుజన ఉద్యమనేత ఉగ్గం సాంబశివరావు అన్నారు.సోమవారం స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో కారంచేడు మృతవీరుల సంస్మరణ సభ జరిగింది.సాంబశివరావు మాట్లాడుతూ సంఘటన జరిగిన నేటికి 38ఏళ్ళు గడుస్తునా ్న నానాటికి బడుగు బలహీన వర్గాలపై అగ్రవర్ణ భూస్వామి పెత్తందారులు అనేక రూపాల్లో అణిచివేతలు కొనసాగిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా దళిత బహుజన కులాలు



సంఘటితమై పరిపాలకులుగా ఎదిగిన రోజే ఈ దాడులు ఆగుతాయని వైకే తెలిపారు.భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అధ్యక్ష వహించి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో జూలై 17న కారంచేడులో మారణహోమం సృష్టించిన అగ్రవర్ణ భూస్వాములు రాజకీయ శక్తులుగా ఉన్నందునే వారికి సరైన శిక్షలు పడలేదని ఆనాడు కారంచేడులో మాదిగపల్లి మంచినీళ్ళు చెరువు దగ్గర రాయినీడు ప్రసాద్,పోతిన శ్రీను మాదిగల మంచినీటి చెరువులో గేదెల తోలికెళ్ళి బక్కెట్లతో కుడితి తాపీ అదే కుడితి నీళ్ళు మరియు గేదెలకున్న పేడను మంచినీళ్ళు చెరువులో గేదెలను కడుగుతారా అని ప్రశ్నించినందుకు అతని మీదకు దాడికి దిగారు అదే సమయంలో బిందెతో మంచి నీళ ్ళ చెరువుకాడికి వెళ్తున్న మున్నంగి సువార్తమ్మ,కత్తి చంద్రయ్యపై దాడి ఆపగా సువార్తమ్మపై కాలుతో దాడి చేయగా తనతో తెచ్చుకున్న బిందెను అడ్డుపెట్టిన సువార్తమ్మ ఈ సంఘటనకు మునుపు చిన్న చిన్న సంఘటనలే కారణంగా మాదిగపల్లిపై మారణ హోమం సృష్టించి బరిసెలు,గొడ్డళ్ళతో దుడ్డు వందనం,దుడ్డు రమేష్,దుడ్డు అబ్రహాం,తేళ్ళ యోహోషువా,తేళ్ళ మోషే,తేళ్ళ ముత్తయ్య,అనే 6గురు దళితులపై మారణాయుధాలతో వెంటాడి వేటాడి నరికి చంపిన దుండగులకు నేటికి శిక్షలు పడలేదంటే వ్యవస్థలు దళితుల పట్ల పక్షపాత ధోరణి ఎంతబలంగా పనిచేస్తుందో దళిత బహుజనులు గమనించాలని ప్రకాష్ తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో దళిత గిరిజనులపై జరుగుతున ్న అత్యాచారాలు అణిచివేతలకు జూలై 17నుంచి ఆగస్టు 6వరకు చుండూరు మారణ హోమం రోజు వరకు రాష్ట్రవ్యాప్తంగా పల్లెపల్లెనా దళిత బహుజన చైతన్య సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.దళిత గిరిజనుల 27ప్రభుత్వ పథకాలు ఎస్సీ,ఎస్టీ,సబ్‌ప్లాన్ నిధుల పున:ప్రారంభం కొరకు భీమ్ భారత్ గ్రామస్థాయి నుంచడి అణగారిన ప్రజలను సంఘటిత పరిచేందుకు సన్నద్దం కావాలని పాగళ్ళ ప్రకాష్ పిలుపునిచ్చారు.బిసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌జే విద్యాసాగర్ మాట్లాడుతూ కారంచేడు ఉద్యమం దేశంలో అనేక చట్టాల రూపకల్పనకు ప్రేరణగా నిలిచిన దళిత ఉద్యమం 1989 ఎస్సి,ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటిస్ యాక్టు చట్టం రావడానికి దళిత బహుజన ఉద్యయం కారణమని తెలిపారు.కార్యక్రమంలో ముందుగా కారంచేడు మృతవీరులకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.నివాళులర్పించిన వారలో భీమ్ భారత్ రాష్ట్ర ఎసీ ్స,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్,సామాజిక న్యాయవాది గంగోలు శామ్యూల్,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జిల్ ్డమోహన్,దొడ్డ ప్రసాద్,భీమ్ భారత్ జిల్లా నాయకులు ఎర్రగుంట్ల సుజాతరావు,పసుమర్తి రమేష్,ఎస్‌కె బాజీ,తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మానవత్వానికి ఎక్కడ హానీ కలిగినా అంతర్జాతీయ నేర న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి

**గుంటూరు కల్చరల్, జూలై 17, ప్రభాతవార్త :** అంతర్జాతీయ నేరన్యాయస్థానం మరింత సమర్ధవంతంగా పనిచేయడానికి సభ్యదేశాలన్నీ కలసి కట్టుగా పనిచేయాలని మానవత్వానికి ఎక్కడాహాని వాటిల్లినా అన్ని దేశాలు



ముక్తకంఠంతో ఖండించాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు, మేధావులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో న్యాయవాది ఎంవిఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు మితిమీరిన విస్తరణవాదం, నేతల నియంతృత్వం,తిరుగు బాటు మూకల దాష్టీకాల కారణంగా ప్రజలపై ఘోరమైన దమనకాండ కొనసాగుతుందని,చాలా చోట్ల మానవత్వం మంటగలుస్తుందన్నారు.ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ ఎ.హరి మాట్లాడుతూ యుద్దనేరాలకు బలైన వారికి న్యాయం చేయాలని జాతి,మతం పేరుతో మనుష్యులపై జరిగే దమనకాండను నిలువరించాలని ఈ సంవత్స రం అంతర్జాతీయ న్యాయ దినోత్స వం పిలుపునిస్తుందన్నారు.ఏమైనా ఘోర నేరాల బాధితులకు అంతర్జాతీయ నేరన్యాయస్థానం మరింత అండగా ఉండాల్సి న అవసరం ఉందన్నారు.సమావేశంలో విద్యావేత్త ఎస్.రవిబాబు,సింగరయ్యను ప్రసంగించారు.

# కొల్లిపరలో గడప గడపకు మన ప్రభుత్వం

తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త:** గడప గడపకూ ప్రభుత్వ పథకాలు అందించటం వలన ప్రజలు నుంచి అపూర్వ ఆదరణ లభిస్తుందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయం..1 పరిధిలో గడప గడపకు మన



ప్రభుత్వం నిర్వహించారు.ప్రభుత్వం గత నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధిని..సంక్షేమ పథకాలు అమలు చేసిన తీరును ప్రజలకు శివకుమార్ వివరించారు.ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య,ఎండిఓ చంద్రమోహన్,ఎంపిపి భీమవరపు పద్మావతి సంజీవరెడి,సర్పంచులు పిల్లి రాధిక గంగాధర్,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,అవుతు పోతిరెడ్డి,వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,తెనాలి మార్కెట్ యార్డు డైరెక్టర్ భట్టిప్రోలు వెంకటలక్ష్మి శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,ఎంపీటీసీ సభ్యులు శ్రీలత,చిలుమూరు ఝాన్సి,కొల్లిపర గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి,నాయకులు కళ్ళం వీరారెడ్డి,జొన్నల శివారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,ఆరిమండ కృష్ణారెడ్డి,అన్నవరపు రమేష్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవటం అభినందనీయం

ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు

**కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త:** రూ.5 లక్షలతో అత్తోటలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవటం అభినందనీయమని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు అన్నారు.సోమవారం మండల పరిధిలోని శ్రీరామలింగేశ్వరస్వామి వారిని దర్శించుకోవటానికి రావటంతో గ్రామస్తులు ఆయనకు



ఘనస్వాగతం పలికారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తిరుపతిరాయుడు మాట్లాడుతూ శివాలయం అభివృద్ధికి తన వంతు సపహాయ సహకారాలు అందిస్తానన్నారు.అనంతరం కమిటీ సభ్యులు..గ్రామస్తులు తిరుపతిరాయుడును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అత్తోట,కుంచవరం సర్పంచ్‌లు నాగపుణ్యేశ్వరరావు,వరికూటి శ్రీనివాసరావు,ఆలయ ఇఓ తమ్మా శివారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, శివాలయం చైర్మన్ దండా సాంబశివరావు, కమిటీ సభ్యులు బొల్లిముంత శంకరరావు,దండా చిన్నా,యర్రు సూర్యనారాయణ,కటికి గోపీచంద్,యర్రు వెంకటేశ్వరరావు,నందివెలుగు మూడు దేవాలయాల చైర్మన్‌లు,ధర్మకర్తలు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రీటౌన్ పరిధిలో గంజాయి పీల్చేవారు, విక్రయించే వారు అరెస్టు

1.240గ్రాముల గంజాయి స్వాదీనం

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :** మాధక ద్రవ్యాల మత్తులో యువత తమ భవితను నాశనం చేసుకోవడమే కాకుండా అదే



మార్గంలో మరి కొంత మందిని తీసుకువెళ్ళే విధంగా గంజాయి అమ్మకాల తీరు పట్టణ ప్రాంత వాసులను ఆలోచింపజేస్తుంది. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం గంజాయి విక్రయించే వారిని, దాన్ని పీల్చే వారిని మొత్తం ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఉదంతం ఇది. డిఎస్పీ బి.జనార్ధనరావు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబుకు అందిన సమాచారం మేరకు తమ పరిధిలోని రైల్వే స్టేషన్ వెనుక వైపు ఉన్న రైల్వే పాత గూడ్స్ షెడ్డు వద్ద గంజాయి అమ్మేవారిని దాన్ని, త్రాగుతున్న వారిని మొత్తం ఏడుగురు ముద్దాయిలను పట్టుకుని ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో నాగూర్‌బాబు చెడు వ్యసనాలకు బానిసై రైల్వే స్టేషన్‌లో ఒక వ్యక్తితో ఏర్పడిన పరిచయం ద్వారా గంజాయి కొనుగోలు చేసి తాను త్రాగడమే కాకుండా కటికల శ్రీను, మన్నూరి ఏడుకొండలు, షేక్ అబ్దుల్ రహీమాన్, సింహాద్రి పూర్ణచంద్, షేక్ ఖాజా, షేక్ కరిముల్లాలకు గంజాయి అలవాటు చేసి సేవిస్తున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.1.240గ్రాములు రూ.62వేలు విలువగల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిని ఐఎజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పర్చనున్నట్లు డిఎస్పీ తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసే విషయంలో సిఐ రమేష్‌తో పాటుగా ఎస్ఐ అహ్మద్‌బాషా, ఎస్ఐ ఎం.విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది ఎం.అంకయ్య, కె.రంజిత్‌కుమార్, చిరంజీవి, మురళీలు ఉన్నట్లు డిఎస్పీ తెలిపారు.

# స్పందన...కు 79 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం,జులై 17,ప్రభాతవార్త** సోమవారం నగర పోలీస్ కమీషనర్ కార్యా లయంలో నిర్వహించిన స్పందన




కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన డిసిపి వేజెండ్ల అజిత ప్రజల నుండి 79 ఫిర్యాదులను స్వీకరిం చారు. వీటిలో నగదు లావాదేవీలు-25, భార్యా భర్తలు,కుటుంబ కలహాల కు సంబంధించి-14,సివిల్ వివాదాలకు సంబంధించి-7,వివిధ మోసాలకు సంబంధించి-8,ఇంటి అద్దె వివాదాలకు సంబంధించి-4,కేసులు త్వరగా పరిష్కరించాలని-2,ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలకు సంబంధించి-19లను ఆమె అందుకున్నారు. వృద్దుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకొఉన్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని జూం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓఅకు ఆదేశాలు జారీ చేశారు.

# మధురానగర్ నుండి రైల్వే గేటు వైపుకు రావద్దు

**విజయవాడ కార్పొరేషన్,జులై 17,ప్రభాతవార్త** మధురానగర్ నుండి రైల్వే గేటు వైపుకు రాకుండా ఇతర అనువైన రోడ్ల ద్వారా ప్రజలు ప్రయాణించాలని, రైల్వే గేటు-గద్దె వెంకట్రామయ్య పార్కు వీధి నుండి మధురానగర్ వైపు పనులు చేపడుతున్న దృష్ట్యా రాబోయే 2 నెలల పాటు రాకపోకలకు అంతరాయం కల్గుతుందని ప్రజలు దీనిని గమనించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధురానగర్ ఆర్‌యువి నిర్మాణ పనులు పునరుద్దరణ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు,కాంట్రాక్టు సంస్థ రవితేజ ప్రాజెక్టు ప్రతినిథులతో మధురానగర్ వైపు అప్రోచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థకు,అధికారులకు తగు సూచనలిచ్చారు. అదే విధంగా గుణదల రైల్వే ట్రాక్ వద్ద నూతన మంచినీటి సరఫరా పైపులైను పనులు ప్రారంభించినందున గుణదల 3 బ్రిడ్జిలపై రాకపోకలు నేటి నుండి పప్పుల మిల్లు వైపుకు మళ్ళించనున్నామని, ప్రజలు దీనిని గమనించి,సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ఎస్ఇ బి.నర్సి ంహమూర్తి,ఎఇ వి.శ్రీనివాస్,డిఇఇ బి.గురునాథబాబు,ఎఇ రవితేజ,ప్రాజెక్టు ప్రతినిథులు,స్థానిక ప్రజలు,31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్! దమ్ము, ధైర్యం ఉంటే 175సీట్లలో పోటీ చెయ్

## పథకాలు కావాలంటే సిఎం జగన్‌కు ఓట్లేయాలి!

## డిప్యూటీ సిఎం నారాయణస్వామి



**కుప్పం, జూలై 17 ప్రభాతవార్త** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు దమ్ము,ధైర్యం ఉంటే 175 అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ పోటీ చేయాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి సవాల్ విసిరారు. సోమవారం కుప్పంలో రాష్ట్ర అటవీ,గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి రెడ్డెప్పలతో కలసి మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్వర్యంలో చేపట్టిన వార్డుబాట కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. పవన్ కళ్యాణ్ కాపులను ఓట్లకోసం రెచ్చగొడుతున్నారని అసలు కాపులకు తెదేపా అధినేత ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబు కాపులకు మంత్రిపదవులు ఇచ్చారా, డిప్యూటీసిఎం పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. సిఎం జగన్ కాపులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇళ్లు కట్టిస్తున్నారని, కాపుల పిల్లలకు అమ్మఒడి పథకం ఇస్తున్నారన్నారు. ప్యాకేజీల కోసం పవన్ కళ్యాణ్ పాకులాడడం మానుకోవాలన్నారు. 20-30సీట్లలో పోటీ చేసి లోకాన్ని ఏమార్చవద్దని పవన్ కళ్యాణ్‌కు చురకలు అంటించారు. పవన్ కళ్యాణ్ తీరుతో అన్నయ్య చిరంజీవి సైతం బాధపడుతున్నారని పేర్కొన్నారు. కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డిని చూసి చంద్రబాబు నాయుడు ఫ్యాంట్‌లో పాస్ పోసు_న్నారని విమర్శలు చేశారు. ప్రజలు కూడా పథకాలు కావాలంటే జగన్‌కు ఓట్లేయాలని ఎడారి కావాలంటే మీ ఇష్టం అని వ్యాఖ్యానించారు. మహిళా లోకాన్ని ఆదరించేవాడు సిఎం జగనన్న అని పేర్కొన్నారు. సిఎం జగనన్న చేస్తున్న మేలు గుర్తించి కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని కోరారు. ప్రజలు కూడా రామరాజ్యంకు ఓట్లేస్తారా.. ఎడారికి ఓట్లేస్తారా అనేది ఆలోచించుకోవాలన్నారు. కుప్పంలో ఈసారి చంద్రబాబును భూస్థాపితం చేస్తామని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి మరలా కాబోయే సిఎం జగన్ అని ఆయన ముందు అన్ని పార్టీలు ఏం చేయలేవని జగన్ ఎదుట పారిపోవాల్సిందేనని పేర్కొన్నారు.

14ఏళ్లపాటు సిఎంగా ఉన్న చంద్రబాబు కుప్పంలో తన వల్ల మార్పు వచ్చింది అని చెబుతారా అని ప్రశ్నించారు.

అంతకుముందు స్థానిక ఎంఎఫ్‌సి ఒకేషనల్ కాలేజ్‌లో 24లక్షలతో రక్షిత మంచినీటి ట్యాంకును ప్రారంభించారు. మోడల్ కాలనీ ప్రాంత అభివృద్ధికి 3.50కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు,పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మునస్వామి, హఫీజ్, సీనియర్ నేతలు ఎంఆర్‌సి రెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను,కౌన్సిలర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న అణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని పుణ్యక్షేత్రం శ్రీరంగం శ్రీరంగనాథస్వామి నుండి ఏడుకొండలస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎంతో సాంప్రదాయంగా, ఆనవాయితీగా వచ్చే ఈ పట్టువస్త్రాలు సారె సమర్పణను శ్రీరంగం ఆలయ అధికారులు భక్తితో తిరుమలకు తీసుకువచ్చి ఆలయ అధికారులకు అందజేస్తారు. తమిళనాడు దేవాదాయ శాఖ కార్యదర్శి మణివాసగం, కమిషనర్ మురళీధరన్, శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శివరాం కుమార్, అర్చకులు శ్రీనివాస రాఘవ భట్టర్‌తో కలిసి పవిత్రంగా తీసుకువచ్చిన పట్టువస్త్రాలను టిటిడి అధికారులు ద్వారా స్వామివారికి సమర్పించారు. సోమవారం ఉదయం పెద్ద జీయర్‌స్వామి మఠంలో ఈ సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి తమిళనాడు దేవాదాయశాఖ మంత్రి శేఖర్ బాబు ,చిన్నజీయర్‌స్వామి,టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి కలిసి పట్టువస్త్రాలనుమంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడవీధుల ప్రదక్షిణగాఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించారు.

# చంద్రబాబుకి ఇదే ఆఖరి పోరాటం

## - ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి ఇదే ఆఖరిపోరాటం అని అర్థమైనట్లుందని కాబట్టే ఆయన ఖరీదైన దుష్ప్రచారం మొదలు పెట్టించారని రాజ్యసభ సభ్యులు వైయాస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఉదయమో చోద్యం, సాయం త్రమో వింత అనే బాబు నైజం ప్రజలిన ఎమోషన్ కామెడీ, సెంటి మెంట్లు, విషాద ంలో ముంచెత్తుతొందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై సోమవారం నాడు స్పందించారు. ఏకపత్నీవ్రతుడైన రాముని ఇల్లాలు సీతమ్మ ప్రస్తావన చంద్రబాబు తేవడం బాధాకరమన్న ఆయన పోలికకు ఒక హద్దుండాలని మండిపడ్డారు. టీడీపీ నాయకులు అనేక మానసిక జాడ్యాలతోపాటు సిద్ధాంతపరంగా కూడా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విజయసాయిరెడ్డి చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓటమి తథ్యం అని ముందే అంగీకరించినట్టు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతోందన్నారు.

ప్రజలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వారి మన్నలను పొందుతున్న వలంటీర వ్యవస్థ పై చంద్రబాబు ఆయన బృందం చేస్తున్న మతిలేని అసంబద్ధ చిల్లర రాజకీయాలు ఆపార్టీ పతనాన్ని మరింత వేగంగా తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. టీడీపీ చేస్తున్న ప్రకటనలన్నీ ప్రజలకు ఆర్థం అవుతున్నాయన్నారు. ఇప్పుడు చంద్రబాబు మాయాఫోస్టోలో ప్రకటిస్తున్న సంక్షేమాలు ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ పథకాల వల్ల రాష్ట్రం శ్రీలంక, పాకిస్తాన్ అవుతోందని గొల్లుమన్న వారు రేపు సంక్షేమానికి ఫండ్స్ ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. ప్రతిపక్షాలకు రాష్ట్ర అభివృద్ధి ప్రధానం కాదు ఏపీలోని ప్రతిపక్షాలకు ఏపీకి సంబంధించిన ఎజెండా లేదు, వారికి కేవలం జెండాలు మాత్రమే ఉన్నాయి. ఏపీ అభివృద్ధిపై దృష్టిలేదు ప్రణాళికాబద్ధమైన విధాన ఆలోచనలు లేవని అన్నారు. వారి ఏకైక ఎజెండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ప్రతికూల ప్రచారం మాత్రమేనని అన్నారు. ఎన్నికలొస్తే సీఎం స్థానంతో మ్యూజికల్ ఛైర్స్ ప్లే చేస్తారని అన్నారు. టీడీపీ నాయకుల నోటి నుంచి ఒకే రకమైన విద్వేష జ్వాలలు ఎగిసిపడుతున్నాయని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. క్రెడిబులిటి లేనివారు ఎన్ని మాట్లాడినా కంఠశోష తప్ప నమ్మేవారుండరని ఆయన అన్నారు. వారంలో మూడు రోజులు ఆవేశంగా మాట్లాడి కనిపించకుండా పోవడం ప్రతివారం జరిగే తంతేనని ఈ పొలిటికల్ విజిటర్స్ సాధించేది ఏమీ ఉండదని ప్రజలకు తెలుసని అన్నారు. బీచ్ పర్యాటకంతో కోస్తా తీరానికి కొత్త కళ చేకూరనుందని పన్నెండు జిల్లాల్లో కోస్తా తీరం వెంట 363 బీచ్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు. ఫిషరీస్ యూనివర్సిటీ పర్యాటక శాఖ మత్స్యశాకలతో 11బృందాలు కోస్తా తీరం వెంబడి ఎక్కడెక్కడ బీచ్‌లను అభివృద్ధి చేయ్యవచ్చో గుర్తించారని ఆయన అన్నారు. వినతులు స్వీకరించిన విజయసాయిరెడ్డి: తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతలు స్వీకరించారు.



## ‘చెక్ యువర్ ఓట్ గెట్ యువర్ ఓట్’

### - ప్రజలకు చంద్రబాబు ట్వీట్

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 21వతేదీన నుంచి ఎన్నికల కమిషన్ తలపెట్టిన ఓటర్ల జాబితా పరిశీలనకార్యక్రమలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు.. ఓటు మన బాధ్యత..ఓటుతో భద్రత.. ఓటుతోనే భవిష్యత్తుకు భరోసా అని పేర్కొనారు. ఈనెల 21వ తేదీ నుంచి నెల రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర విచారణ కార్యక్రమం జరగనుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటర్ల వెరిఫికేసన్ చేపడతారని తెలిపారు. ఈసందర్భంగా మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండని, ఓటు లేకపోతే తక్షణమే ఓటరుగా మీ పేరు నమోదు చేసుకోండి’ అపి చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తారా?

### -జగన్‌రెడ్డి అండతోనే రెచ్చిపోతున్న కిరాయి మూకలు- టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలోప్రజాస్వామ్య హక్కులు, భావ ప్రకటనాస్వేచ్ఛ, వినియోగించుకునే అవకాశం లేకపోయిందని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న తెదేపా మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో నీచంగా పోస్టులు పెడతున్నారని,నాలుగేళ్లుగా రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవటంపై ప్రశ్నించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్‌మీడియాలో అసభ్య ప్రచారం చేయటం జగన్‌రెడ్డి దిగజారుడు రాజకీయానికి పరాకాష్టగాపేర్కొన్నారు. వైకాపా ఆవిర్భావం తర్వాత రాజకీయాల్లో నైతిన విలువలు పతనమయ్యాయని అన్నారు. మహిళలను కించపర్చేలా పోస్టులు పెట్టమని మీ రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుందా? ఒక వ్యక్తి గురించి తప్పుగా ప్రచారం చేస్తే,వాళ్లు ఎంత బాధపడతాయో జగన్‌రెడ్డికి ఏం తెలుసు?అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల్లోని మహిళలను మార్ఫింగ్ చిత్రాలతో అత్యంత అసభ్యకరంగా చిత్రీకరిస్తూ పోస్టులు పెడుతున్నా వారి జోలికి పోలీసులు వెళ్లకపోవటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు.. సిఎం జగన్ భార్యపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ ఆగమేఘాలపై అరెస్టులు చేస్తున్న పోలీసులు , ఇతర మహిళలను అత్యంత నీచంగా చూపిస్తూ పోస్టులు పెడుతున్నవారిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఏం సమాధానం చెప్తారు? అంటూ నిలదీశారు.. మహిళలకు ప్రభుత్వమే రక్షణ కల్పించకపోతే ఇంకెరి దగ్గరకు వెళ్లాలి? అంటూ ప్రశ్నించారు. ఇకనైనా ఇలాంటి దిగజారుడు చర్యలు మానుకోవాలని, లేకుంటే మహిళా లోకం మీకు తగిన బుద్ధి చెప్పటం ఖాయం అని అన్నారు.

## నేడు గోవిందుని ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

**తిరుమల,జూలై 17 ప్రభాతవార్తప్రతినిధి:** అక్టోబర్ నెలకు సంబంధించిన సుప్రభాతం,తోమాల, అర్చన,అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ నేటి ఉదయం 10గంటల నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ,సహ్రసదీపాలంకార సేవాటికెట్లును జూలై 21వ తేదీ ఉదయం విడుదల చేస్తారు.

# పూల పల్లకిలో శ్రీనివాసుడు



**తిరుమల,జులై 17 ప్రభాతవార్తప్రతినిధి:** సాయంసంధ్యవేళ వరుణదేవుడు పలకరించగా సువాసనలు వెదజల్లే పుష్పపల్లకిలో దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి వేంచేసి ఆలయ మాఢవీధుల్లో విహరించారు. సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పుష్పపల్లకీపై భక్తులను కటాక్షించారు. తిరుమలగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయంలోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. సోమవారం సాయంత్రం వరుణదేవుడు చిరుజల్లులతో పలకరించగా మలయప్ప స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి సువాసనలు వెదజల్లే పుష్పపల్లకిని వాహనంగా చేసుకుని భక్తులకు ముగ్ధమనోహరుల్నిచేశాడు. వాహనమండపం నుంచి సాయంత్రం 6గంటలకు బయలుదేరిన పుష్పపల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో వివహరించి భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు ఇచ్చిన సహకారంతో ఆరు రకాల సాంప్రదాయ పుష్పాలు, ఆరురకాల కట్‌ఫ్లవర్స్ కలిపి పుష్పపల్లకిని అందంగా తయారుచేశారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య పుష్పపల్లకి కదిలింది. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యులు మూరంశెట్టి రాములు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఎస్ ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి , ఉద్యానవన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపేటలో సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి సందడి

**జగ్గయ్యపేట, జూలై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి సోమవారం హఠాత్తుగా విచ్చేసిన ప్రముఖ సినీ కథానాయకుడు ఆర్ నారాయణమూర్తి పలు కళాశాలల్లో విద్యార్థులను కలుసుకుని సందడిచేశారు. సెప్టెంబర్ 2వ తేదీన విడుదల కానున్న యూనివర్శిటీ చిత్రాన్ని ప్రతి విద్యార్థి చూడాలని ఆయన కోరారు. నేటి విద్యా వ్యవస్థలో జరుగుతున్న దోపిడీ విధానాలు, పేపర్ లీకేజ్‌ల వంటి ప్రధాన అంశాలపై చిత్రాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. సొంత వాహనం, మంది మార్బలం లేకుండా ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తూ జగ్గయ్యపేటకు వచ్చి కళాశాలను చుట్టి వారితో మమేకమవ్వటం విద్యార్థులను, కళాశాలల అధ్యాపకులను సంభ్రమాశ్చర్యాలకు లోనుచేసింది. ఆయా కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు నారాయణమూర్తి రాకకు సంతోషం వ్యక్తంచేస్తూ సెల్ఫీలు దిగారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే ఆర్‌పిఎఫ్ ఐజిగా బాధ్యతలు చేపట్టిన అరోమసింగ్ ఠాకూర్



**గుంతకల్లు రైల్వే, జులై 17 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని, దక్షిణ మధ్య రైల్వే సెక్యూరిటీ విభాగం ఇన్స్‌పెక్టర్ జనరల్, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్‌గా అరమా సింగ్ ఠాకూర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భారతీయ రైల్వే రక్షక దళం క్యాడర్‌కు 1933లో రైల్వే సర్వీస్‌కు ఎంపికైన ఆమె తూర్పు రైల్వే జోన్ హౌరా-1 డివిజన్‌లో సహాయ సెక్యూరిటీ కమిషనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. నాటి నార్దన్ రైల్వే జోన్‌లోని జైపూర్ డిఎస్‌సిగా పనిచేస్తూ, డెప్యుటేషన్‌పై బరోడా లోని రైల్వే స్టాఫ్ కళాశాలలో న్యాయ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేశారు. రైల్వేలో నేరాలు నియంత్రణకు స్థానిక లోకల్, జిఆర్‌పి, పోలీసులతో, ఆర్‌పిఎఫ్ దళం సమన్వయంతో కలిసి పని చేయడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చు అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జాబల్పూర్, ఝాన్సీ, హౌరా డివిజన్‌లలో డిప్యూటీ డిఎస్‌సి, సీనియర్ డిఎస్‌సిగా పని చేస్తున్న సమయంలో ప్రతిభాపురస్కారాలను అందుకున్నారు. విధుల నిర్వహణలో తన ప్రతిభ సామర్థ్యాలను గుర్తింపుగా 2005, 2015లలో ఇండియన్ పోలీసు మెడల్‌లతోపాటు ఈ ఏడాది జనరల్ మేనేజర్ పతకం, పురస్కారాలను అందుకున్నారు. డిఐజిగా పదోన్నతి పొంది సదరన్ రైల్వే జోన్‌తోపాటు ఐసిఎఫ్ రైలు బోగీల ఉత్పత్తి కర్మాగారం రైల్వే ఆస్తుల రక్షణకై అదనపు విధులు, బాధ్యతలను నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇన్స్‌పెక్టర్ జనరల్ / ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ పదోన్నతి పొంది వాయువ్య రైల్వే జోన్ జైపూర్‌లో 18వ అంతర్జాతీయ రైల్వే యూనియన్ ప్రపంచ రక్షణ సమావేశాన్ని, విజయవంతంగా నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.

### ఉద్యోగుల సంఘం నాయకుడు కెఆర్ సూర్యనారాయణ

## ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు కెఆర్ సూర్యనారాయణ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది.ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని ఆరోపిస్తూ పటమట పోలీసులు సూర్యనారాయణపై కేసు నమోదు చేసారు.దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణఫ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు అనుమతి నిచ్చింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిని నిర్ణయం చెప్పాలని ఏసీబీ కోర్టును ఆదేశించింది. తాజా ఏసీబీ కోర్టు సూర్యనారాయణ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయదంతో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సూర్యనారాయణ మరో పర్యాయం ఈ విషయంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.వాణిజ్య పన్నుల శాఖలో ఆర్థిక పరమైన అంశాల్లో సహా ఉద్యోగులతో పాటు నిందితునిగా సూర్యనారాయణగా ఉన్నారు.

## సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం:నారా లోకేష్

### ప్రకాశంలో అడుగుపెట్టిన లోకేష్ యువగళం ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు



**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు** రాష్ట్రంలో విధ్వంసాలు తప్ప అభివృద్ధి శూన్యమని, ఈ సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం పొన్నలూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా పొన్నలూరు మండలంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్రకు కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యల నేతృత్వంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని స్వాగతం పలికారు. అడుగడుగునా పాదయాత్రకు యువత, మహిళలు, వృద్ధులు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగుతూ.. పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మాలపాడులో ఏర్పాటు చేసిన రచ్చబండలో ప్రసంగించారు. వైసీపీ అరాచకాలకు బుద్ధిచెప్పాలంటే 2024లో టీడీపీని గెలుపించుకోవాలని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి రైతులకు పెట్టుబడి తగ్గిస్తామని, ప్రభుత్వం ద్వారా పశుగ్రాసం, దాన మందులు సబ్సిడీ ద్వారా అందిస్తామని అన్నారు. అమూల్ డెయిరి ప్రయోజనాల కోసం మూసివేసిన ఒంగోలు డెయిరిని తిరిగి తిరిపిస్తామని చెప్పారు. గత పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదన్న కక్షతో కొండపి నియోజకవర్గం తిమ్మపాలెంలో బీసీ సోదరుడు మోరబోయిన మాల్యాద్రికి చెందిన కిరాణా షాపును జగన్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చేసిందని, 20 ఏళ్లుగా నడుపుకుంటున్న దుకాణాన్ని కూల్చివేయడంతో మాల్యాద్రి పొట్టచేతపట్టుకుని కనిగిరి ప్రాంతానికి వలస వెళ్లాడని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ ఆ వర్గాలపైనే ఉక్కుపాదం మోపుతూ అరాచకం సృష్టిస్తున్నాడని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైకాపా వికృత చేష్టలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని దుయ్యబట్టారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాయడం పోలీసులకు తగదు

### - శ్రీకాళహస్తి సిఐపై తక్షణం చర్యలు తీసుకోండి

### - జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డికి జనసేనాని పవన్‌కళ్యాణ్ వినతి



ఎస్పీ పరమేశ్వరరెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న జనసేనాని పవన్‌కళ్యాణ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 17 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,అయితే ఆ రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా పోలీసులు వ్యవహరించడం తగదని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు.తాజాగా శ్రీకాళహస్తిలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోట వినుత,ఆమె భర్త చంద్రబాబులను హౌస్ అరెస్ట్ చేయడాన్ని నిరసస్తూ జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి జనసైనికులతో కలిసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే..అక్కడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్(సిఐ) అంజూ యాదవ్ అతనిపై,జనసైనికులపై విచక్షణా రహితంగా దాడి చేసి కొట్టిన విషయం విధితమే.దీనిని ఖండిస్తూ ఆమెపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డిని కలిసి పవన్ వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై,అలాగే ప్రభుత్వ విధానాలపైన బహిరంగంగా తమ నిరసనను తెలియచేసే హక్కుందన్నారు.క్రమశిక్షణగా నిరసన తెలిపే ప్రజలకు పోలీసులు తగిన రక్షణ ఇవ్వాలి తప్ప,ఇష్టానుసారం దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసే అధికారం లేదన్నారు.సిఐ అంజూ యాదవ్ అధికార పార్టీ తొత్తులా వ్యవహరించడం బాధా కరమన్నారు.అసలు రాష్ట్రంలో పోలీసులు పని చేస్తోంది ప్రజల కోసమా?లేక పాలకపక్షం కోసమా అనేది ఇలాంటి చర్యలు చూస్తోంటే అనుమానం వేస్తోం దని వాపోయారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేస్తుంటే సిఐ అంజూ యాదవ్ చేసిన దాడి ఉపేక్షించరానిదని,ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణం ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో పోలీసులు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి తప్ప, పార్టీలకు కాదని తేల్చి చెప్పారు. పోలీసులకు జనసేన పూర్తి స్థాయిలో అన్ని వేళలా సహకరిస్తుందని అన్నారు.అదేవిధంగా పోలీసులు సైతం చట్టాలను,నిబంధనలను పాటించాలని ఎస్పీకి వివరించారు.దీనికి స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని, ఇప్పటికే ఆమెకు ఛార్జి మెమో ఇచ్చామని,ఆమె సమాధానం తరువాత శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.వినతిపత్రం ఇచ్చిన వెంటనే పవన్ ఢిల్లీ వెళ్లే సమయం అయినందున ముందుగా అనుకున్న ప్రకారం మీడియా సమావేశం నిర్వహించకుండా హడావుడిగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, చిత్తూరు జిల్లా

అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్,కార్యదర్శి కొట్టే సాయి,తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్,పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ కోట వినుత,ఆమె భర్త చంద్రబాబు,రాందాస్ చౌదరి,కళ్యాణం శివ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



విహెచ్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పొంగులేటి

# విహెచ్‌తో పొంగులేటి భేటీ

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో అందరితో కలిసి పనిచేయాలనే ఆలోచనతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమవారం హన్మంతరావు ఇంటికి పొంగులేటి వెళ్ళారు. ఆయనకు ప్రచారకమిటీ కో చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కెటిఆర్ మరిచారు అందుకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కెసిఆర్‌ను విడిచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో నా పూర్తి మద్దతు ఆయనకు ఉంటుంది. రాష్ట్రంలో మార్పులు ఖాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వవైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళతామని విహెచ్ తెలిపారు. తనకు ప్రచారకమిటీ కో చైర్మన్ పదవి ఇచ్చినందుకు అధిష్టానానికి రాష్ట్ర పిసిసి సిఎల్‌పి సహా ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఏగీత గీస్తే దానిని శరసావహిస్తానని పొంగులేటి తెలిపారు.

# నీట్ ఆలిండియా కోటా సీట్లకు 20 నుంచి రిజిస్ట్రేషన్లు

## ఒకటి, రెండు రోజుల్లో రాష్ట్ర కోటా సీట్ల కౌన్సెలింగ్ షెడ్యూల్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2023లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ(నర్సింగ్) కోర్సుల్లో 2023-24 విదానయ సంవత్సరానికి ఆలిండియా కోటా సీట్ల భర్తీకి జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ(ఎంసీసీ) విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కాలేజీల్లో 15 శాతం ఆలిండియా కోటా సీట్లు, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీలు, అన్ని ఎయిమ్స్‌లు, పుదుచ్చేరి, కారైకల్ జిప్‌మర్‌లలో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ(నర్సింగ్) సీట్లను భర్తీ చేయనున్నారు. కౌన్సెలింగ్‌ను 4 విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 27, 28 తేదిల్లో చేపట్టనున్నారు. రెండో విడత సీట్లను ఆగస్టు 16, 17 తేదిల్లో, మూడో విడత సీట్లను సెప్టెంబర్ 6, 7 తేదిల్లో చేపడతారు. మొదటి విడతలో ఈ నెల 20 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. జులై 22 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. 27, 28 తేదిల్లో సీట్ల కేటాయింపు.. 29న ఫలితాలు ప్రకటిస్తారు. జులై 30న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఇక రెండో విడతలో ఆగస్టు 9 నుంచి 14 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశమిచ్చారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. ఆగస్టు 16, 17 తేదిల్లో సీట్ల కేటాయింపు చేస్తారు. ఆగస్టు 18న ఫలితాలను ప్రకటిస్తారు. ఆగస్టు 19న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆగస్టు 20 నుంచి 28 వరకు కాలేజీల్లో చేరాలి. ఇక మూడో విడత కౌన్సెలింగ్‌ను ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం. సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు వెబ్ ఆప్షన్లకు ఆవకాశమిచ్చారు. సెప్టెంబర్ 6, 7 తేదిల్లో సీట్ల కేటాయింపు చేస్తారు. ఫలితాలను సెప్టెంబర్ 8న ప్రకటిస్తారు. సెప్టెంబర్ 9న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి.. సెప్టెంబర్ 10 నుంచి 18 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. చివరి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు రిజిస్ట్రేషన్ చేసు కోవాలి. సెప్టెంబర్ 22 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిం చారు. సెప్టెంబర్ 25న సీట్ల కేటాయింపులు చేస్తారు. సెప్టెంబర్ 26న ఫలితాలను ప్రకటిస్తారు. సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# పిల్లలు పుట్టలేదని మనస్తాపంతో భార్యభర్తలు ఆత్మహత్య

**నర్సాపూర్, జులై 17, ప్రభాతవార్త:** పిల్లలు పుట్టలేదని మనస్తాపంతో భార్యభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్‌లో సోమవారం జరిగింది. అహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మణ్(38) రాణి (34) ఏడేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారి సంసారం సజావుగా సాగినా పిల్లలు కలుగలేదు. దీంతో ఆ బెంగతో జీవితం పై విరక్తి కలిగి భార్యభర్తలు ఆదివారం రాత్రి గడ్డి మందు తాగారు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మళ్లీ అక్కడి నుంచి గచ్చిబౌలిలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి భార్య రాణి మృతి చెందగా భర్త లక్ష్మణ్ పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం మృతి చెందారు. నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.



రాందాస్ అథవాలేకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# పార్లమెంట్‌లో బిసి బిల్లు, కులగణన కొరకు ప్రధానిని ఒప్పించండి

## కేంద్రమంత్రి రాందాస్ అథవాలేకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసికులగణన, పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ఒత్తిడి తెచ్చి ప్రధానమంత్రి తోమాట్లాడాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య, కేంద్ర మంత్రి రాందాస్ అద్వాలేని కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న అథవాలేను బేగంపేట్‌లోని టూరిజంప్లాజాలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కేంద్రప్రభుత్వాలు గత 75ఏళ్లుగా బిసిలకు ఏరంగంలోనూ జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదని ..దేశసంపద సృష్టించే బిసిలు ఆసంపదను అనుభవించే హక్కుల లేకుండా పోతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందిస్తూ బిసిలకు అన్నిరంగాల్లో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని,స్వయాన ప్రధానమంత్రి బిసి అని కేంద్రమంత్రివర్గంలోనూ 27మంది ఉన్నారన్నారు. అయితే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడానికి, బిసిలబడ్జెట్ పెంచడానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు.కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే

## విద్యుత్‌పై మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్‌కు లేదు
## మూడు గంటల కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను చైతన్యపరుస్తా: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త- హన్మకొండ:** దేశంలోనే సిఎం కెసిఆర్ పాలనలో రైతును రాజుగా మలిచి తెలంగాణ భూములను సస్యశామలంచేసి రైతుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని విద్యుత్‌పై మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ నేతలకు లేదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం హన్మకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌లతో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు సరిపోను విద్యుత్ లేక అన్నదాతలు అరిగోస పడ్డారని, ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేసేవార న్నారు.



హన్మకొండలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసిఆర్ ముందు చూపుగా కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులను నిర్మించడమే కాకుండా రైతుకు 24గంటల ఉచిత విద్యుత్ అందించడం వలన రైతులు మూడు పంటలు పండిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అంతేగాకుండా రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరాకు పదివేల రూపాయలను అందిస్తూ రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమాను అందిస్తూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను తెలంగాణ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఒక విద్యుత్‌పైనే సంవత్సరానికి 12వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని రైతుబంధు కింద 72వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. దేశంలోనే రైతును రాజుగా చేసిన ఘనత సీఎం కేసిఆర్‌ది అని అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేతలు, విద్యుత్‌పై ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని రైతులకు మూడు గంటలు విద్యుత్ చాలన్న రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతంగానిక బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు పెరిగి తెలంగాణ సస్యశ్యామలం అవుతుంటే కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ తెలంగాణలో ప్రతిసారి సభలు పెట్టినప్పుడు అబద్ధపు మాటాలు చెబుతున్నారని మంత్రి ఎర్రబెల్లి రాహుల్ వాఖ్యలను తప్పుపట్టారు.

కాంగ్రెస్ కల్లెబొల్లి మాటలను ప్రజలు తిప్పికొట్టేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో రైతులందరిని ఏకంచేసి సమావేశ పరిచి చైతన్యవంతులను చేస్తామని ఇప్పటికే రైతులు గ్రామ రైతు సేవాసమితి కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో విద్యుత్‌పై పలు తీర్మానాలు చేసి పంపించారని దయాకర్‌రావు వివరించారు. తెలంగాణలోని పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మరోసారి రాభోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించడాన్ని తెలంగాణలోని కాంగ్రెస్, బిజెపిలు ఓర్వలేక తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

# సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలకు క్షమాభిక్ష పెట్టండి

## సిఎం, గవర్నర్‌కు కుటుంబసభ్యుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** సత్ప్రవర్తన కలిగిన జీవితఖైదీలకు క్షమాబిక్ష పెట్టి విడుదల చేయాలని సిఎం కెసిఆర్, గరవ్నర్ తమిళిసైను ఆయా ఖైదీల కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఖైదీల కుటుంబసభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు జైలు జీవితంలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా క్షమాబిక్షతో విడుదల చేసేవారని అందులోభాగంగానే తెలంగాణ ఏర్పడ్డాక 2016లో సుమారు వందమంది ఖైదీలను విడుదల చేసిందన్నారు. అలాగే 2020లో ఖైదీల విడుదలుక జీవో తెచ్చిందన్నారు. అందులో క్షమాబిక్షకు 390మంది ఖైదీలు అర్హులు కాగా తర్వాత జీవోలో మార్పులు చేయడం వల్ల ఏడు సంవత్సరాల శిక్షా కాలాన్ని 10సంవత్సరాలకు పొడిగించారన్నారు. అందువల్ల కేవలం 72మందినే అర్హులుగా గుర్తించి విడదల చేశారన్నారు. అతర్వాత గతేడాది అజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల కోసం ప్రభుత్వం జాబితాను రూపొం దించి ఆగస్టు 15న విడుదల చేస్తామని ప్రకటించిందని దీనికి రాష్ట్ర కేబినేట్ సైతం అమోదం తెలిపిందన్నారు. దీంతో జీవిత ఖైదు అనుభవిస్తున్న తమ కుటుంబ సభ్యులు విడుదల అవుతారేమోనని ఎంతో సంతోషపడ్డామని..జైలు గేట్ వద్దరెండు రోజులపాటు వేచిచూశామన్నారు కానీ అధికారులు విడుదల ఆప్రక్రియను వాయిదా వేశారన్నారు. తెలిసో తెలియకో క్షణికావేశంలో చేసిన తప్పుకు తమ కుటుంబసభ్యులు, కుటుంబపెద్దలు జీవిత ఖైదీలుగా అనుభవిస్తున్నారని అలా గడుపుతున్న వారిలో 60ఏళ్లు పైబడిన వృద్దులు సైతం ఉన్నారన్నారు. ప్రభుత్వపెద్దలు స్పందించి వారికి క్షమాబిక్ష పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## రాహుల్‌ను విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు
## మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు
## రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి
## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధ్వజం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌ది కాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.కెటిఆర్ జగిత్యాల పట్టణ సందర్శన సందర్భంగా రాహుల్‌గాంధీపై విమర్శలు చేయడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్‌గాంధీకి ఎడ్లు తెలియవు,వడ్లు తెలువదు అన్న కెటిఆర్ వ్యాఖ్యలపై ఎడ్లు,వడ్లు,ఎవుసం నీకు తెలుసా అని మంత్రి కెటిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. మీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాహుల్‌గాంధీకి తెలియదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ స్థాయి ఎక్కడా నువ్వు ఎక్కడ అని కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ ప్రారంభించనప్పుడు కెటిఆర్‌కు కనీసం ఉచిత విద్యుత్ అంశంపై అవగాహన అయినా ఉందా, ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఉపాధి కోసం విదేశాల్లో ఉన్నది మరిచిపోయావా అని కెటిఆర్‌కు గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు దేశ సమైక్యత కోసం కృషి చేశారన్నారు. తెలంగాణలో రైతులు విద్యుత్‌పై అధికంగా ఆధారపడుతుండడంతో రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర విభజనలో అధికంగా విద్యుత్ కేటాయించామని గుర్తు చేశారు. కల్లం కాడ వడ్లు జోకినం,దేశంలో ఎక్కడా లేనప్పుడు ఉచిత విద్యుత్ అందించామని, పరిశ్రమలకు కోత పెట్టి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేశామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ చేయకుండా నాలుగేళ్లు గడుస్తున్న మాట దాటవేసే దోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. ఇప్పుడు సాగుతున్న కేబినేట్ చంద్రబాబు మంత్రి వర్గమని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించకపోవడం మీ చేతకానితనం కాదా అని ముఖ్యమంత్రిపై జీవన్‌రెడ్డి నిప్పులు చేరిగారు.రాష్ట్రంలో ఐటిఐఆర్‌ను కొనసాగించలేకపోవడం మీ వైఫల్యం కాదా అని నిలదీశారు. రైతుకు సరిపడే నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేంధర్‌రెడ్డి,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు మరేదైనా చేద్దాం అనే ఆలోచన మదిలో మెదిలిన వెంటనే ముఖ్య మంత్రి కెసిఆర్‌కు తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. భవిష్యత్తు తరాలకు భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థిరత అభివృద్ధిని చేయడమే ఒక మార్గం. వాతావరణ సమతుల్యం ఉండాలనే 33శాతం పచ్చదనం తప్పనిసరి పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగు అవుతున్నాయి. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షపాతం తగ్గిపోతుంది. ఓజోన్ పొర క్షిణించిపోతుంది. వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వాటి ప్రభావాలను తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో ప్రతిష్మాటత్మక తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని 2015లో శ్రీకారం చుట్టింది.

తెలంగాణలో అటవీ విస్తీర్ణం 24శాతం నుంచి 33శాతం వరకు పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2015-16లో తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని అంకురార్పన చేసింది. కేవలం ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రజలను రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా మలచి ముందుకు నడుతపుతుంది. హరితహారంలో రాష్ట్రంలో మొత్తం 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. చైనా, బ్రెజిల్ తరువాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మాన ప్రయత్నంగా ఖ్యాతికెక్కింది. ఈ కార్యక్రమం చేపట్టడంలో పర్యావరణ సమతుల్య కాపాడుకోవడంతో పాటు జీవనోపాధి కల్పన, మంచి వర్షపాతం నమోదు అవుతుంది. ప్రతి గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పనిసరి తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసింది. ప్రతి గ్రామంలో నర్సరీల చేసి, మొక్కలను నాటి వాటిని రక్షించి, గ్రామంలో పచ్చదనాన్ని పెంచి, పరిశుభ్రతను కాపాడాలని ఆ చట్టంలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు హరిత రక్షణ మిటీలను ఏర్పాటు చేశారు. జియో ట్యాగింగ్ ద్వారా మొక్కలను పర్యవేక్షించడం జరుగుతుంది. పచ్చదనం పెంపొందించడంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, సంస్థగత ప్లాంటేషన్, మోమ్ స్టెడ్ ప్లాంటేషన్, ఆగ్రో ఫారెస్ట్రీ ప్లాంటేషన్ పేరుతో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. సవరించిన పంచాయతీరాజ్ చట్టం 2018, మున్సిపల్ చట్టం 2019లో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించి, పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తొమ్మిది సంవత్సరాలలో రికార్డు స్థాయిలో 273కోట్ల మొక్కలను నాటారు. 2015-16లో తెలంగాణలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2023 నాటికి 26,969 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా నివేదికలో తెలంగాలిణాకు హరితహారం కార్యక్రమం ఫలితంగా రాష్ట్రంలో 7.70శాతం పెరిగిందని పేర్కొన్నారు. గతంలో పట్టణాల, నగరాల్లో పచ్చదనం కరువై, ఉద్యానవనాలు లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. కానీ ఇప్పుడు తెలంగాణ ప్రబుత్వం ప్రతి గ్రామంలో ఒక నర్సరీతోపాటు 19,472 పల్లె ప్రకృతి వనాలు, 2275 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. రహదారులను ఇరువైపులా మొక్కలను పెద్ద సంఖ్యలో పెంచడం జరుగుతుంది.

# విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచే ప్రత్యేక కార్యక్రమం

## విద్యా మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సామాజిక- భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన విద్యా శాఖ పనితీరును సమీక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీ తరహా విధానాన్ని ఇక్కడ అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విశ్వాసం, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సు సామాజిక నైపుణ్యాలు దెబ్బతినకుండా వారిలో మనోస్థైర్యం కల్పించనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాకు ఒక పాఠశాల చొప్పున ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్టు మంత్రి తెలిపారు. విద్యార్థుల్లో ప్రతికూల పరిస్థితులను, ఇబ్బందులను తొలగించి భవిష్యత్ పట్ల ఆశావాద దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇద్దరేసి ఉపాధ్యా యులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు మంత్రి తెలిపారు.

విద్యార్థి దశలోనే వ్యాపార ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. మొదటి దశలో 8 జిల్లాల్లోని 24 మోడల్ స్కూళ్లను ఎంపిక చేసి 2500 మంది విద్యార్థులను వ్యాపార ఆవిష్కరణల పట్ల ప్రోత్సహించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇందులో మెరుగైన 1500 ఆవిష్కరణలను ప్రోత్సహించి ఒక్కో ఆవిష్కరణకు రెండు వేల రూపాయాలను అందజేసి ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు.

వీరితో ప్రత్యేక ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి, వీరిని భవిష్యత్‌లో ఉత్తమ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు కోసం

# ఢిల్లీలో బిజెపి నేతలను కలిసిన మంత్రి కెటిఆర్

## టిపిసిసి అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం కోసమే ఢిల్లీలో బిజెపి నేతలను కెటిఆర్ కలిశారని టిపిసిసి అధికార ప్రతినిధి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీలో మనిష్ సిసోడియాను అరెస్టుచేసినపుడు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం లేదంటేనే బిజెపి-బిఆర్ఎస్ రహస్య మైత్రికి దర్పం పడుతుందని ఆరోపించారు. వచ్చె ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన జోస్యం చెప్పారు. వ్యవసాయం గురించి తనకు మాత్రమే తెలిసినట్లు కెటిఆర్ మాట్లాడుతున్నారని కెసిఆర్ కుటుం బానికి రాజకీయ బిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీఅని ఆయన గుర్తుచేశారు. హరీష్‌రావును ఎమ్మెల్యేగా ఎన్నిక కాకపోయినా మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డిని టిడిపి అంటగట్టేప్రయత్నం చేస్తు న్నా రని బషీర్‌బాగ్ కాల్పులుజరిగే సమయంలో రేవంత్‌రెడ్డి టిడిపిలో లేరనిఆయన చెప్పారు.ఆరోజులలో కెసిఆర్ టిడిపిలోఉన్నారన్నారు. రైతు వేదికల చర్చలో గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని ఆయన కోరారు.తెలంగాణలో బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.

# రైతు రుణాలమాఫీపై పూటకో మాట.. రోజుకో వేషం

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రైతులకు సంబంధించిన రుణమాఫిపై దొరగారిది పూటకో మాట, రోజుకోవేషం అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. నమ్మిఓటేస్తే పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కెసిఆర్ అన్నారు. లక్ష మాఫీకి నాలుగు ఏళ్లుగా లక్ష మాటలు చెప్పించే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చలే అన్నారు. మాట తప్పం, మడమ తిప్పం, ఆరు నూరైనా నూరు ఆరైనా మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు అన్నారు. దొర గడప దాటలే, రైతులకు రుణాలు మాఫీ కాలే, కెసిఆర్ బూటకపు హామిని నమ్మి ఓటేసిన పాపానికి రైతన్న బ్యాంకుల దగ్గర దోషిల నిలబడ్డారు. దేశ చరిత్రంలో అన్న పెట్టే రైతున్నకు డిఫాల్టర్ అనే ముద్ర వేసిన పాపం ద్రోహి కెసిఆర్‌కే దక్కిందన్నారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నారు. రైతు బంధు పైసలను వడ్డీల కింద జమ చేసుకుంటున్నారన్నారు. కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయ్, అప్పులు తెచ్చిన ఐదు లక్షల కోట్లు ఎక్కడికిపోయాయన్నారు. వివలాసాలకు, కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడియ్? 35వేల ఎకరాలు అమ్మిన సొమ్మును ఎక్కడ పెట్టినట్లు అంటూ ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో అయితే బిఆర్ఎస్ అకౌంట్‌లో 12 వందల కోట్లు ఎట్లోచ్చాయన్నారు. పథకాలకు నిధుల ఊసు ఉండదు కానీ, దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కెసిఆర్ దగ్గర ఉంటుందన్నారు. మాట మీద నిలబడే దమ్ము కెసిఆర్ కుంటే తక్షణం 31 లక్షల మంది రైతులకు లక్షలోపు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.


Ref.C/158//2022, dated 17-07-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారమ్ నెం. VI (A)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, తూర్పుమెట్ట H/o నార్లవరం గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ మదింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-A1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగం 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుదురు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూల్

జిల్లా : ఏలూరు మండలం : వేలేరుపాడు గ్రామం : తూర్పు మెట్ట H/o నార్లవరం

| క్ర.సం. | రైతుపేరు | వర్గీకరణ | సర్వే నెం. | విస్తీర్ణం (య సెంట్లు) | కట్టడములు యొక్క వివరములు, మరియు ఇతరములు | కట్టడములు యొక్క వివరములు, మరియు ఇతరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | కవులూరు సీతమ్మ భర్త చిన్న జక్కి | పుంజ | 25 | 3.45 | — | — |
| | మొత్తం | | | 3.45 | | |

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# ఓటమితో జకోవిచ్ కన్నీటి పర్యంతం

**వింబుల్డన్:** వింబుల్డన్ పురుషుల సింగిల్స్‌లో ఏడుసార్లు టైటిల్ సాధించిన 36 ఏళ్ల నొవాక్ జొకోవిచ్‌పై 20 ఏళ్ల అల్కరాస్ గెలుపుసాధించి వింబుల్డన్ టైటిల్ ముద్దాడాడు. 4గంటల 42 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగిన సంగతి తెలిసిందే. జకోవిచ్‌ఓటమి ఆతనితోపాటు కోట్లాదిమంది అభిమానులను కంటతడిపెట్టించింది. తాను మ్యాచ్ ఓడినా అభిమానుల్లో ఉన్న కుమారుడు నవ్వూతూ కనిపించడం సంతోషాన్నిచ్చిందని జకోవిచ్ కన్నీరు పెట్టాడు. ఇది నారోజు కాదు అల్కరాజ్‌రోజు అని మొదటి టైటిల్ గెలిచిన అల్కరాజ్‌కు అభినందనలు, అద్భుతంగా సర్వ్‌లు, ప్లేస్‌లుచేసాడు. మ్యాచ్ ఓడిపోవడం నాకుకూడా చాలాబాధగా ఉంది. రెండుమూడు, ఫైనల్స్‌లో పరాజయం చెందాను. కానీ ఈమ్యాచ్ మరింత బాధగా ఉందన్నాడు. నా చరిత్రలో ఎన్నో అద్భుతగేమ్‌లు ఆడానని, ఈమ్యాచ్‌కూడా అందులోచేరుతుందన్నాడు. 2022లో యుఎస్ ఓపెన్ నెగ్గిన కార్లోస్ అల్కరాస్‌కు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లు గెలిచి జోరుమీదున్న జొకోవిచ్ విబుల్డన్ ఫైనల్‌లో ఓటమిపాలు కావడం జీర్ణించుకోలేకపోయాడు.చ 2018నుంచి వరుసగా నాలుగుసార్లు వింబుల్డన్‌టైటిల్ సాధించిన జకోవిచ్‌కు ఈసారి చిన్నకుర్రాడు షాక్ ఇచ్చాడు. వింబుల్డన్ టైటిల్ గెలిచిన అల్కరాస్‌కు 23 లక్షల 50 వేల పౌండ్లు లభించాయి. మన కరెన్సీలో 25.29 కోట్ల నగదు దక్కింది. రన్నరప్‌గా నిలిచిన జకోవిచ్‌కు 12.64 కోట్లు వచ్చాయి. జకోవిచ్‌పై అల్కరాస్ 1-6, 7-6, 6-1, 3-6, 6-4 తేడాతో ఓడించి టైటిల్ సాధించాడు. 20 ఏళ్లుగా పురుషుల టెన్నిస్‌లో రోజర్ ఫెదరర్, రాఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్‌ల హవానడిచింది. ఇపుడు కొత్తగా చిన్నవాడయిన అల్కరాస్ హవా ప్రారంభం అయింది.

## భారత్ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో వీడని జాప్యం



**గువాహతి:** భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరింత జాప్యం జరిగేసూచనలున్నాయి. గువాహతి హైకోర్టు ఈనెల 28వ తేదీ ఎన్నికల పిటిషన్‌పై విచారణచేస్తామని వెల్లడించడంతో ఈనెలలో జరగాల్సి న ఎన్నికలు కచ్చితంగా వాయిదాకు వెళతాయి. ఈనెల 11వ తేదీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా గువాహతి హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. అస్సాం రెజ్లింగ్ సంఘం దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించేక్రమంలో ఎన్నికల ప్రక్రియను నిలిపివేసింది. భారత సమాఖ్యలో తమకు సభ్యత్వం హక్కు ఉందని అస్సాం సంఘం వాదిస్తోంది. అయితే జాతీయ సమాఖ్య ఈ సంఘానికి వోటింగ్ హక్కులను తిరస్కరించింది. అంతేకాకుండా గుర్తింపునివ్వలేదు. అస్సాం సంఘం న్యాయవాది దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ విచారణకు ఈ కేసు వాయిదాపడిందనిఅన్నారు. జాతీయ సమాఖ్యతరపున న్యాయవాది కోర్టుకు రాలేదు. క్రీడామంత్రిత్వశాఖ ప్రతినిధి హాజరయి వారంరోజులపాటు వ్యవధిఇవ్వాలని అఫిడవిట్ దాఖలుచేస్తామని చెప్పారు. అయితే కోర్టు క్రీడాశాఖను ఈనెల 26వ తేదీలోపు దాఖలుచేయాలని ఆదేశించింది. ఐఒసి తాత్కాలిక కమిటీ ప్రతివాదిగా ఉన్నప్పటికీ కేసు విచారణలో తమ తరపు న్యాయవాది ఎవ్వరూ రాలేదు.

## ధోనీ ముందు నానోరు మూతపడిపోతుంది

### -స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ అంటే తనకు మాటలు రావని, ఆతని ముందు నిలుచుంటే మాట్లాడలేకపోయేవాడినని సీనియర్‌క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్‌అన్నాడు. వాస్తవానికి ధోనీ టీమ్‌లో ఎంతకూల్‌గా ఉంటాడో సహచర ఆటగాళ్లతోనూ అంతే సరదాగా ఉంటాడు. అందుకేజట్టులోని ఇతర ఆటగాళ్లుకూడా ఆతడిని ఆరాధిస్తూ ఉంటారు. ఇక ఛాన్స్ దొరికితే ధోనీ వారికి ఆటలో సూచనలు,మెళకువలు చెపుతాడు. మహీ కెప్టెన్సీలోనే ఎదిగిన స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ ఆతడితో తన అనుబంధాన్ని ఒక ఇంటర్వ్యూలో స్పష్టంచేసాడు. ఆన్‌ఫీల్డ్, ఆఫ్‌ఫీల్డ్‌లో తనచేష్టలతో ఆటపట్టించే చాహల్ ధోనీ ఎదురుపడితేమాత్రం సైలైంట్ అయిపోతాడట. తనే స్వయంగా చెప్పాడు. ధోనీముందు మాత్రమేనేను సైలెంట్‌గా ఉంటాను. ఆతడు నాముందుకువచ్చేసరికి నానోరు ఆటోమేటిక్‌గా మూతపడుతుంది. అనవసర విషయాలు మాట్లాడను. మహీభాయ్‌ముందు కూర్చుని అతడు అడిగిన వాటికి మాత్రమే సమాధానమిస్తానని లేకపోతే నిశ్శబ్దంగా ఉంటానని చాహల్ వివరించాడు. దక్షిణాఫ్రికా టి20 సిరీస్‌లో ధోనీ తనభుజం తట్టిమరీ ప్రోత్సహించిన అంశాన్ని ఛాహల్ గుర్తుచేసాడు. ధారాళంగా పరుగులు ఇస్తుండటంతో ధోనీ తనవద్దకు వచ్చి ఈరోజు నీదికాదు అయినా పర్లేదు అంటూ భుజం తట్టివెళ్లాడని అదే తనకు ధైర్యాన్ని పెంచిందని చెప్పాడు. చాహల్ ఇప్పటి వరకూ 72వన్డేలు ఆడి 121వికెట్లు తీసాడు.75 టి20లు ఆడి91 వికెట్లు సాధించాడు. ఐపిఎల్‌లో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు.

ఆట



## ధోనీ రికార్డు కోహ్లీ బ్రేక్!

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లుకలిపి టీమిండియా తరపున అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన రెండోప్లేయర్‌గా నిలిచాడు. టీమిండియా దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీ రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న విరాట్‌కోహ్లీ తొలి టెస్టులో అర్ధసెంచరీతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 141 పరుగుల తేడాతో గెలిచింది. దాంతో అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ 296వ విజయం అందుకున్నాడు. ఈజాబితాలో సచిన్ టెండూల్కర్ 307 విజయాలతో టాప్‌లో ఉంటే ధోనీ 2195 విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. మరో 12 విజయాలుసాధిస్తే కోహ్లీ టెండూల్కర్ రికార్డును కూడా అధిగమించే వీలుంటుంది. డొమినికావేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇపుడు ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానంలో ఉంది.

# రెండోటెస్ట్‌మ్యాచ్‌కు టీమిండియా రెడీ



**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్ పర్యటనలో రెండో జట్టుకు టీమిండియా మార్పులుచేర్పులతో సిద్ధం అవుతోంది. విండీస్ రాజధాని వేదికగాజరిగే రెండో టెస్టులో అతిథ్య వెస్టిండీస్‌పై గెలిచి తీరాలన్న పట్టుతో ఉంది. కనీస పోటీకూడా ఇవ్వలేక అభాసుపాలైన వెస్టిండీస్ రెండో టెస్టులోనైనా మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తోంది. భారత ఆటగాళ్లు రికార్డులు కొల్లగొడుతున్నారు. సెంచరీలమోత మోగిస్తున్నారు. తొలిటెస్ట్‌లో అరంగేట్ర ప్లేయర్ యశస్విజైస్వాల్‌తోపాటు రోహిత్‌శర్మ సెంచరీలతో సత్తా చాటారు. విరాట్‌కోహ్లీ తృటిలో శతకంచేజార్చుకున్నాడు. 20న జరిగే రెండో టెస్ట్‌మ్యాచ్‌లో ఎలాంటి మార్పులు లేకుండానే దిగాలనిచూస్తోంది. బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్ స్తే సీనియర్లకు రెస్ట్ ఇస్తారు. రుతురాజ్ గైక్వాడ్‌కు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే రోహిత్‌శర్మ, కోహ్లీల్లో ఒకరు బెంచ్‌కేపరిమితం అవుతారు. రోహిత్‌కెప్టెన్ అయినందున కోహ్లీకే రెస్ట్ ఇస్తారని చెపుతున్నారు. 99శాతం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటిమ ఆర్పులు ఉండనవ తెలుస్తోంది.ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా అక్షర్‌పటేల్‌ను ఆడించాలనుకుంటే జయదేవ్ ఉనద్కత్‌బెంచ్‌కుపరిమితం అవుతాడు. ఇక వెస్టిండీస్‌తో రెండోజట్టుఅంచనాగా యశస్విజైస్వాల్, రోహిత్‌శర్మ,శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, అజింక్యారహానె, రవీంద్రజడేజా, ఇషాన్‌కిషన్,రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్‌ఉనద్కత్/అక్షర్‌పటేల్, మహ్మద్ సిరాజ్‌లుంటారని అంచనా.

## ఆర్సీబీలో ఆ ఇద్దరికీ ఇక చెక్!



**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్‌చేరలేకపోయిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు శిబిరంలో ప్రక్షాళన సాగుతోంది. ఆ ఫ్రాంచైజీ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేస్తోంది. క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ మైక్ హసన్, హెడ్‌కోచ్ సంజయ్ బంగర్‌ల కాంట్రాక్టుపొడిగించే ఉద్దేశ్యంలో ఆర్సీ బీ లేదని స్పష్టం అయింది. వీరికాంట్రాక్టులు డిసెంబరులోముగుస్తాయి. కానీఫ్రాంచైజీలు సాధారణంగా ఇప్పటినుంచి సెప్టెంబమరులోగా కాంట్రాక్టులు రెన్యువల్‌చేస్తాయి. కానీ ఇద్దరి కాంట్రాక్టు పొడిగించే యోచనలో ఆర్సీబీలేదని చెపుతున్నారు. కివీస్‌కు హెడ్‌కోచ్‌గా పనిచేసిన మైక్ హెసన్ 2019లో బెంగలూరు ఫ్రాంచైజీలో చేరాడు. చసైమన్ కటిచ్‌రాజీనామా తర్వాత 2022 సీజన్‌కు ముందు ఆర్సీబీ సంజయ్‌బంగర్‌ను హెడ్‌కోచ్‌గా ప్రమోట్‌చేసింది. ఇద్దరి కాంట్రాక్టులు రివ్యూచేస్తున్నామని ఎవరినీ తప్పించడంలేదని ఆర్సీబీహెడ్ రాజేశ్‌మీనన్ చెపుతున్నారు. కానీ ఇద్దరినీ వదులుకునేందుకు ఆర్సీ బీ సిద్ధం అయిందని సమాచారం. గతసీజన్‌లో ప్లేఆఫ్స్ చేరలేకపోవడం, ఇప్పటివరకూ ఐపిఎల్ ట్రోఫీ నెగ్గలేకపోవడంతో బంగర్, హెసన్‌ను ఆర్సీబీ తప్పిస్తున్నట్లు భావిస్తున్నారు. టాప్4లో నిలిచేందుకు చివరి లీగ్‌మ్యాచ్‌వరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. మిడిలార్డర్ బలహీనంగా ఉండటం బౌలర్ల ప్రదర్శన అంతంతమాత్రంగా ఉండటంతో ఆజట్టు కీలక మ్యాచ్‌ల్లో తడబడింది. బంగర్‌స్థానంలో విదేశీ హెడ్‌కోచ్‌ను తీసుకుంటారా లేకభారత్‌నుంచే తీసుకుంటారాఅన్నది స్పష్టత రావాల్సి ఉంది. మహిళా లీగ్‌లో జట్టు ఇన్‌ఛార్జిగా కూడా హెసన్‌పనిచేసాడు. తొలిసీజన్‌లో 5జట్లు డబ్ల్యుపిఎల్‌బరిలోకి దిగితే స్మృతిమంధాన నేతృత్వంలోని బెంగళూరు నాలుగోస్థానంలోనిలిచింది.

## వైఫైని తలదన్నే లైఫై ఎంట్రీ !





**న్యూఢిల్లీ, జులై 17:** మొబైల్ వినియోగం విపరీతంగా పెరగడంతో ఇంటర్నెట్ లేనిదే రోజు గడవడం లేదు. స్పీడ్ విషయంలో వైర్డ్ నెట్‌వర్క్స్‌తో పోలిస్తే వైర్ లెస్ కొంత వెనకబడిందని చెప్పవచ్చు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్పీడ్ పెంచడానికి, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలను విస్తరించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. అతిత్వరలో అందుబాటులోకి రానున్న లైఫై టెక్నాలజీని గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు.
ప్రస్తుతం ఉన్న వైఫై స్పీడ్ చూసి మనం థ్రిల్ అవుతున్నాం. ఒకవేళ దానికి 100 రెట్లు వేగంతో ఇంటర్నెట్ వినియోగించుకోగలిగితే, ఇది త్వరలోనే సాకారం కానుంది. 802.11 వైఫై స్పీడును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఇఇఇ) అప్‌డేట్ చేస్తోంది. లైట్ ఫిడిలిటీ (లైఫ్)గా పిలుచుకుని 802.11బిబి అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. వైఫైలో సాధారణంగా వినియోగించే రేడియో ఫ్రీక్వెన్సీ బదులు లైఫైలో కాంతి ద్వారా డేటాను ప్రసారం చేస్తారు. తద్వారా దాదాపు కాంతి వేగంతో ఇంటర్నెట్ అందుకునే అవకాశం లభిస్తుంది. ఈ సాంకేతికత ద్వారా 224 జిబి స్పీడ్ సాధించవచ్చని చెబుతున్నారు. దీనికోసం మోడెమ్స్, రూటర్స్, రిసీవర్స్ వంటి ఇతర పరికరాల అవసరం కూడా ఉండదు. ఇంట్లో వీధి లైట్లలో ఉపయోగించే లెడ్ బల్బులకు లైఫై టెక్నాలజీని కనెక్ట్ చేయవచ్చు. తద్వారా అదనపు విద్యుత్ వినియోగం ఖర్చు కూడా ఉండదు. ఈ సాంకేతికతను ఉపయోగించి దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించవచ్చు. అతి త్వరలోనే ఈ టెక్నాలజీ ఇంటర్నెట్‌ను ఏలుతుందని అంచనా.

# స్టాక్ సూచీల్లో లాభాల జోరు



**ముంబై, జులై 17:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు కొత్త రికార్డులు సృష్టించాయి. కొన్ని రోజులుగా వరుస లాభాలతో దూసుకుపోతున్న సూచీలు కొత్త జీవితకాల గరిష్టాలను తాకినట్లు స్పష్టం అవుతోంది. అంచనాలకు తక్కువగా చైనా వృద్ధి గణాంకాలు వెలువడటంతో ఆసియా మార్కెట్లు ప్రతికూలంగా స్పందించినప్పటికీ మన మార్కెట్లు రాణించడం విశేషం. ముఖ్యంగా ఆర్థిక రంగ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి. హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 19.700 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.05గా ఉంది. ఉదయం 66,148 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,256 వద్ద గరిష్టం చూసిన సూచి చివరికి 529.03 పాయింట్ల లాభంతో 66,589.93 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు లాభాలతో 19,711.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో భారతీయ స్టేట్ బ్యాంకు, విప్రో, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు రాణించాయి. టాటా మోటార్స్ భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూసాయి. ఆటో మినహా మిగిలిన రంగాల్లో షేర్లు లాభాల్లోనే ముగిసాయి. ఏంజెల్‌వన్‌కు ఎన్‌ఎస్‌ఇ జరిమానా విధించింది. నిబంధనలు పాటించలేదని బ్రోకరేజి సంస్థ ఏంజెల్ వన్ లిమిటెడ్‌కు ఎన్‌ఎస్‌ఇ 1.67 కోట్ల జరిమానా విధించింది. ఆరునెలలపాటు అథరైజ్డ్ వ్యక్తులను నియ మించవద్దని సూచించింది. ఈ పరిణామంతో ఏంజెల్‌వన్ స్టాక్ ఇంట్రాడేలో ఏడుశాతం నష్టపోయింది. ప్రస్తుత వ్యాపారంపై ఈ జరిమానా ప్రభావం ఎక్కడా ఉండదని ఏంజెల్‌వన్ ప్రకటించింది.


## భారీగా తగ్గిన పెట్రోడీజిల్ విక్రయాలు!



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా ఈ నెలలో ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు గణనీయంగా క్షీణించాయని గణాంకాలు తెలిపాయి. జూన్ నెలలో మొదటి పక్షం రోజులతో పోలిస్తే ఈ నెలలో ప్రయాణాలకు డిమాండ్ తగ్గడం వల్ల ఇంధన విక్రయాలు కూడా దెబ్బతిన్నాయి. జులై 1 నుంచి 16వ తేదీల మధ్య రోజువారీ డీజిల్ అమ్మకాలు 19.7శాతం తగ్గి 29.6 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని గణాంకాలు వెల్లడించాయి. సాధారణంగా వర్షాకాలంలో వినియోగం పడిపోతుంది. వ్యవసాయ రంగం నుంచి కూడా గిరాకీ చాలా తక్కువగా ఉంటుంది. అయితే ఈ సారి ప్రైవేట్ రిఫైనరీ కంపెనీలు ప్రభుత్వ రంగ సంస్థల కంటే కొంత తక్కువకే ఇంధనాన్ని విక్రయిస్తుండడంతో డీజిల్ అమ్మకాలు ప్రభావితమయ్యాయి. ప్రభుత్వ రిటైలర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం రోజువారీ పెట్రోల్ అమ్మకాలు 10.8శాతం క్షీణించి 12.6లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని డేటా పేర్కొంది. ఇక విమానాలకు వాడే జెట్ ఇంధనం డిమాండ్ 6.1శాతం పెరిగి 3,01,800 టన్నులకు చేరుకుంది.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లాభం రూ.12,370.38 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.12,3709.38 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నికర లాభం 29.13శాతం పెరగడం విశేషం. గతేడాది రూ.9,579.11 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించగా, మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.12,594.47 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం రెండు శాతం పెరిగి రూ.23,599 కోట్లుగా నమోదుచేసింది. సమీక్షా త్రైమాసికంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆదాయం 62,021 కోట్ల రూపాయలకు పెరిగింది. గతేడాది ఆదాయం రూ.44,202 కోట్లు మాత్రమే. నిర్వహణ వ్యయాలు రూ.11,355 కోట్ల




నుంచి రూ.15,177 కోట్లకు పెరిగినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. గతేడాది 1.28 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు 1.17శాతానికి తగ్గినట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంకు మొత్తం డిపాజిట్లు 19శాతం పెరిగి 19.13 లక్షల కోట్లకు చేరినట్లు వెల్లడించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం అనంతరం వెలువడిన తొలి ఫలితాలు ఇవే కావడం విశేషం.

## అంబానీకి రూ.70వేల కోట్ల రాబడి

**ముంబై, జులై 17:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సామ్రాజ్యం తన పెట్టుబడిదారులకు భారీ పెట్టుబడి అవకాశాన్ని కల్పించింది. జులై 20న రిలయన్స్ ఇండస్ట్రీస్ రెండోసారి ఇండియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ కానుండడంతో గతవారం రోజులుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ ర్యాలీని నమోదు చేశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌కు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్మ్ రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ జులై 20న డీమెర్జ్ చేయబడి ముంబై స్టాక్‌ఎక్స్ఛేంజీలో లిస్ట్ చేయబడుతోంది. రిలయన్స్ షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులందరికీ స్పిన్-ఆఫ్ కారణంగా రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 1:1 షేర్లు పొందుతారు. అంటే రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను కలిగి ఉన్న ఇన్వెస్టర్లకు అదే సంఖ్యలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు ఇవ్వబడతాయి. దాదాపుగా ఐపిఒ తరహా పెట్టుబడి అవకాశం కావడంతో రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ల వరకు రిలయన్స్ షేర్లలోకి భారీ మొత్తాలను కుమ్మరిస్తున్నారు. అంబానీల వ్యాపారంపై నమ్మకం ఉన్న చాలా మంది ఇన్వెస్టర్లు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేందుకు అస్సలు వెనకాడడం లేదు. దీంతో ఒక్కసారిగా రిలయన్స్ షేర్లకు డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఈ కారణంగా గడచిన వారం 5రోజుల్లోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ మార్కెట్ విలువ రూ.69,990.57 కోట్లు పెరిగి మొత్తం మార్కెట్ విలువ 18.53 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది.



# వాణిజ్యం

## ఐపిఒకు 'ఫ్లెయిర్' పెన్నుల కంపెనీ !

**ముంబై, జులై 17:** ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ ఫ్లెయిర్ రైటింగ్‌ఇండస్ట్రీస్ త్వరలో ఐపిఒకు రానుంది. ఈపబ్లిక్ ఆఫర్ ద్వారా కంపెనీ రూ.745 కోట్ల మేర నిధులను సమీకరించాలని భావిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. కంపెనీ అందచేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టర్ (డిఆర్‌హెచ్‌పి) ప్రకారం, ఐపిఒ మొత్తం రూ.365 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను, ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ ఎంటిటీల నుంచి రూ.380 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం కంపెనీలో 100శాతం వాటాను ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు కలిగి ఉన్నాయి. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ తన పెన్నుల తయారీ ప్లాంట్ ఏర్పాటుతో పాటు మూలధన అవసరాలకు, ఇతర కార్యక్రమాల కోసం ఉపయోగించుకున్నట్లు తెలిపింది. ఫ్లెయిర్ బ్రాండుతో దేశీయ మార్కెట్లో ఆదారణ కంపెనీ 45 యేళ్లుగా పెన్నుల తయారీ రంగంలో మొదటి మూడు సంస్థల్లో ఒకటిగా ఉంది. కంపెనీ పేన్నులతో పాటు స్టేషనరీ ఉత్పత్తులు, కాలిక్యులేటర్ సహా ఇతర రైటిన్ పరికరాలను తయారు చేస్తుంది. అలాగే గృహోపకరణాలు, స్టీల్ బాటిళ్ల తయారీలోనూ విస్తరించింది.

## ఆఫ్‌లైన్ సేల్స్‌పై షావోమీ ఫోకస్

**న్యూఢిల్లీ, జులై 17:** భారత్ మార్కెట్లో రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచే దానిపై దృష్టిసారించనున్నట్లు చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ షావోమీ ఇండియా వెల్లడించింది. తొలి నుంచి ఆన్‌లైన్ అమ్మకాల నుంచి గణనీయమైన వృద్ధిని సాధిస్తున్న షావోమీ కంపెనీ ఇక మీదట రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచాలని భావిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా ఉన్న భారత్‌లో 44 శాతం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. అయితే ఇటీవల శాంసంగ్ నుంచి పెరిగిన పోటీని తట్టుకునేందుకు షావోమీసంస్థ ఆన్‌లైన్ అమ్మకాలకే పరిమితం కాకుండా రిటైల్ ఔట్‌లెట్ల నుంచి వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఉంది. ఆఫ్‌లైన్ మార్కెట్లో తమ అమ్మకాలు ఆన్‌లైన్‌లో కంటే చాలా తక్కువగాఉన్నాయని షావోమీ ఇండియా హెడ్ తెలిపారు. ఆఫ్‌లైన్‌మార్కెట్లో ఇతరస్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు బలమైన పట్టు కలిగి ఉన్నాయి. ఈ యేడాది తమ మొత్తం అమ్మకాల్లో ఆఫ్‌లైన్ నుంచి కేవలం 34 శాతమే జరిగాయి. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 18 వేల స్టోర్లున్నాయి. దీన్ని రానున్న రోజుల్లో గణనీయంగా విస్తరించే పనిలో ఉన్నామని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14